ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
15-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 317 పేజీలు: 10+4 వెల: 8.00

రాజ్యాంగాన్ని విమర్శించిన సావర్కర్: రాహుల్ గాంధీ 5లో

జమిలి బిల్లుకు అంత తొందర దేనికి?: అఖిలేష్

## పాఠశాల విద్యలో 4 రకాల బడులు



### మెరుగైన ఫలితాల సాధనకే విద్యాసంస్కరణలు

### ప్రతి నాలుగు గ్రామాలకు ఒక మోడల్ స్కూలు: మంత్రి లోకేష్

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాల సాధనే ధ్యేయంగా విద్యా సంస్కరణలు అమలు చేయాలని మానవ వనరుల శాఖమంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.సంస్కరణల అమలులో పొరపాట్లు జరిగితే సంబంధిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవడానికి వెనుకాడమన్నారు. ఫలితాల విషయంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు స్కూళ్లతో పోటీపడాలని సూచించారు. ఇప్పుడు అమలు చేయకపోతే రాబోయే పదేళ్లల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు.ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఉపాధ్యాయుల సహకారంతోనే అది సాధ్యమవుతుందన్నారు. జీఓ117 రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, వంద రోజుల ప్రణాళిక, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు తదితర అంశాలపై ఉపాధ్యాయ సంఘాల నాయకులతో మంత్రి ఉండవల్లి నివాసంలో నాలుగు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. సంస్కరణల అమలులో కొన్ని పొరపాట్లు జరిగితే సంబంధిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవడానికి తాము వెనకాడమని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతిఏటా తగ్గుతూ వస్తోందని, డ్రాపవుట్స్ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ముస్లిం కుటుంబాల్లో ఈ సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. మృతి చెందిన ఉపాధ్యాయుల >>2

## జమిలి వచ్చినా ఎన్నికలు 2029లోనే

### ఒక దేశం, ఒకే ఎన్నికకు పూర్తి మద్దతు

### రాష్ట్రాన్ని ఎనర్జీహబ్‌గా మారుస్తున్నాం

### విజన్ 2047 డాక్యుమెంట్‌పై విస్తృత చర్చ జరగాలి: సీఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:**జమిలి అమల్లోకి వచ్చినా, ఎన్నికలు జరిగేది 2029లోనేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించామని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మీడియాతో ముచ్చటించారు. జమిలిపై అవగాహన లేని వైఎస్సార్సీపీ పబ్బం గడుపుకోవటానికి ఏది పడితే అది మాట్లాడుతోందని ఆయన మండిపడ్డారు. వైఎస్సార్సీపీ నేతల మాటలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారన్నారు. వాళ్లు చేసే డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం అన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలతోపాటు ప్రతి చోటా దీనిపై చర్చ జరగాలని, విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలని అన్నారు.భవిష్యత్ తరాల బాగు కోసం చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు.తాను 1978 నుంచి అనేక ఎన్నికల్లో పోటీచేశాను కానీ, 93 శాతం సక్సెస్ రేటు, 57 శాతం ఓటు బదిలీని 2024 ఎన్నికల్లో మాత్రమే చూశానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ సభలో అన్నారు. పవన్ కళ్యాణ్ వంటి మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. పాలన చేపట్టాక చూస్తుంటే మా ఊహలకన్న ఎక్కువ విధ్వంసం జరిగిందని తెలిసిందన్నారు. గాడితప్పిన పరిపాలనను చక్కదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని అన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో తలసరి ఆదాయం మూడువేల డాలర్ల కంటే తక్కువగా ఉందని, 2047 నాటికి తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లుకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ ప్రాంతానికి వెళ్లినప్పుడల్లా మేమందరం రాళ్లు మాత్రమే చూశామని.. మీరు మాత్రం అందులో ఒక విజన్ చూశారని పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అంటుంటారని గుర్తుచేశారు. ఆ రోజు తాను అక్కడ ఒక సింగపూర్‌ను, దుబాయ్‌ను చూశానని.. న్యూయార్క్ వంటి నగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయకూడదనే ఆలోచన చేసి, ముందుకెళ్లాను అని చెప్పారు. 1996 నాటి ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు, 2020 నాటి పరిస్థితులు బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరి కళ్లకూ కనిపిస్తున్నాయన్న సీఎం,2047లోనూ ఇదే పునరా >>2

## తెలుగుజాతి ఖ్యాతి ఎన్టీఆర్

### రామారావు చలనచిత్ర వజ్రోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

### ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం శ్రమిస్తాం: సిఎం

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు జాతి ఉన్నంత వరకూ గుర్తుండే పేరు "ఎన్టీఆర్" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సినిమాల్లో ఎన్టీఆర్ అనేక పాత్రలు పోషించి మెప్పించారని చంద్రబాబు కొనియాడారు.ఆయనకు భారత రత్న అవార్డు కోసం కృషి చేస్తామన్నారు. రాముడు, కృష్ణుడు వంటి అనేక పాత్రలు పోషించి తెలుగువారు పూజించే స్థాయికి ఆయన ఎదిగారని చెప్పారు. ఎన్టీఆర్ రూపంలోనే దేవుళ్లను చూస్తున్నామని చంద్రబాబు అన్నారు. సుమారు 300 సినిమాల్లో నటించి ప్రజలను ఆయన అలరించాలని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విజయవాడ మురళీ రిసార్ట్స్ లో జరుగుతున్న ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా "తారక రామం'- అన్నగారి అంతరంగం అనే పుస్తకాన్ని సీఎం చంద్రబాబు కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కలిసిఆవిష్కరించారు..ఎన్టీఆర్ గుర్తింపు కలిగిన కీలక పాత్రలో నటించిన తొలి సినిమా మన దేశం 1949లో విడుదలై ఇప్పటికి 75వత్సరాలు పూర్తయింది.ఈ సందర్భంగా ఈ పుస్తకాన్ని అభిమానులు ముందుకు తీసుకుని వచ్చారు.ఎన్టీఆర్ లిటరేచర్,సావనీర్ అండ్ వెబ్‌సైట్ కమిటీ చైర్మన్ టీడీపీ సీనియర్ నేత,మాజీ ఎంఎల్‌సీ తొండెపు దశరథ్ జనార్దన్ తదితరులు ఈ పుస్తకాన్ని ప్రతిష్టాత్మకంగా కూర్పు చేసారు. అనేకాంశాలు ఈ పుస్తకాలు ఉన్నాయి.ఇంటర్ చదివే రోజుల్లో ఎస్ఆర్ఆర్ >>2

## 48గంటలు భారీ వర్ష సూచన

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా రేపటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలియచేసింది. ఆదివారం నాటికి ఇది అల్పపీడనంగా మారే సూచనలు ఉన్నట్టు ఐఎండీ అంచనా వేస్తోంది. అరేబియా సముద్రం దక్షిణ అండమాన్ మీదుగా రేపటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉంది. డిసెంబర్ 15 నాటికి >>2

## ఎస్సీ ఉపవర్గీకరణపై రాజీవ్‌రంజన్ కమిటీ

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలలోని ఉప వర్గీకరణపై విచారణ చేసేందుకు గానూ ఏపీ ప్రభుత్వం విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ ఈ నెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జిల్లాల్లో సమావేశాలు నిర్వహించనున్నట్లు కమిషన్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ జిల్లాలలో కమిషన్ పర్యటిస్తుంది. దీనిలో భాగంగా జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఉప కులాల వర్గీకరణ అంశంపై వ్యక్తులు లేదా సంస్థల నుంచి నేరుగా వినతి పత్రాలను స్వీకరిస్తుందని పేర్కొంది. నేరుగా వినతులు సమర్పించలేని వారు విజయవాడ మొగల్రాజపురంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ కార్యాలయాన్ని వ్యక్తిగతంగా లేదా తిరుగు రసీదుతో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా లేదా ఈ మెయిల్ ద్వారా జనవరి 9వ తేదీలోగా పంపాలని సూచించింది.

## సభ్యత్వ నమోదులో టిడిపి రికార్డు

**విజయవాడ, డిసెంబరు 14,ప్రభాత వార్తప్రతినిధి:** సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించిందని పార్టీ అధినేత, ఏపీ సీఎం,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సంఖ్య 73 లక్షలకు చేరుకుందని చెప్పిన ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలను ఆయన అభినందించారు. టాప్5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు ఉన్నాయన్నారు.భారీగా కొత్త సభ్యత్వాలకు తోడుగా పెద్ద సంఖ్యలో యువత, మహిళల సభ్యత్వాలు నమోదైనట్లు చంద్రబాబు తెలిపారు. క్యాడర్ సంక్షేమంతో పాటు అందరి ఎదుగుదలకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.

శనివారం ఉం డవల్లిలోని తన నివాసంలో అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన వారికే పదవులు దక్కుతాయని చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారు. పని తీరు ఆధారంగానే గుర్తింపు, పదవులు ఉం టాయని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. పార్టీలో ఊరికే ఉన్నామంటే కుదరదని, అలాంటి నేతలు ఎటువంటి పదవులు ఆశించకూడదని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వారికి దిశానిర్దేశం చేశారు. టీడీపీ పార్టీని బలోపేతం చేస్తూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తేనే రాజకీయాల్లో కొన సాగుతారని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రభుత్వ పనులు ఆపకుండానే టీడీపీ పార్టీకి ఈసారి సమయం కేటాయిస్తున్నట్లు చంద్ర బాబు చెప్పుకొచ్చారు. అలాగేపదవుల్లో ఉన్న నేతలు లేని నాయకులు సైతం నియో జకవర్గ స్థాయిలో పార్టీ కోసం కష్టపడాలని ఆయన సూచించారు. అలాంటి నాయకులనే గుర్తించి పైకి తీసుకొస్తామని ఆయన చెప్పుకొచ్చారు.



## మన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

### 75 సవరణలు తెచ్చిన కుటుంబ పార్టీ కాంగ్రెస్: లోక్‌సభ ప్రత్యేక చర్చలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశానికి కాంగ్రెస్‌చేసిన నష్టం అంతా ఇంతాకాదని, మాటల్లో చెప్పలేమని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాం గాన్ని ఆమోదించి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోడీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఇవి దేశం గర్వపడే లక్షణాలని అన్నారు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో రకాలుగాప్రయత్నించిందని విమర్శలుచేసారు. దేశాభివృద్ధిలో మహిళలపాత్ర ఎంచలేమని దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నిక య్యారన్నారు. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని, దేశం అభివృద్ధిచెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని, ఈ దేశాన్ని వికసిత్‌భారత్‌గా మా ర్చాలని, ప్రజలమధ్య ఐకమత్యం, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషి స్తున్నదని భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్పవిధానమన్నారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత స్వార్థ పరులవల్ల అనేక కష్టాలుపడ్డామని బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారన్నారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు మరికొందరు విషబీజాలు వేసారని ప్రధాని ధ్వజమెత్తారు.

## వైద్యసేవల్లో నిర్లక్ష్యంపై కొరడా

### క్రిమినల్ కేసులు సైతం పెడతాం

### సమష్టి కృషితో మాతా, శిశుమరణాల పూర్తిస్థాయి నియంత్రణ: కలెక్టర్ డా.లక్ష్మీశ

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాణంకంటే విలువైనది ఏదీ లేదని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వ్యాఖ్యానించారు.వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ మాతా, శిశు మరణాలు సంభవించకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణతో అనేక పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నాయన్నారు. సమష్టి కృషితో మాతా, శిశు మరణాల పూర్తిస్థాయి నియంత్రణపై దృష్టిపెట్టాలని, వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ జి.లక్ష్మీశ . వైద్య, ఆరోగ్యశాఖ జిల్లాస్థాయి అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో మాతా, శిశుమరణాలపై సమీక్ష నిర్వహించారు. గత అక్టోబర్‌లో నమోదైన ఒక మాతృ, రెండు శిశు మరణాలకు సంబంధించిన నివేదికలను పరిశీలించి, కారణాలను విశ్లేషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసి, అమలు చేయాలన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించుకునేలా, పోషకాహారం తీసుకునేలా, వైద్య సేవలు పొందేలా ఆశా, ఏఎన్ఎం, అంగన్వాడీ, వైద్యులు.. ఇలా ప్రతిఒక్కరూ బృందంగా పనిచేయాలన్నారు. గ్రామస్థాయి సిబ్బంది గర్భిణీల ఇళ్లను సందర్శించి రక్తహీనత సమస్య ఏర్పడకుండా పౌష్టికాహారం, మందులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ దగ్గరి నుంచి గర్భిణీల ఆరోగ్యం వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని, ముప్పు అధికంగా (హైరిస్క్) ఉన్నవారి పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అత్యంత అనుభవమున్న వైద్య నిపుణులతో కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఏ దశలోనైనా ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రుల వైద్యసేవల్లో నిర్లక్ష్యం రుజువైతే క్రిమినల్ కేసులు పెట్టేందుకూ వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్‌డీజీ), స్వర్ణాంధ్ర 2047 సాకారానికి చేసే కృషిలో భాగంగా జిల్లాలో ప్రసూతి మరణాల రేటు (ఎంఎంఆర్)ను 15కంటే తక్కువకు చేర్చేలా కృషిచేయాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంత పీహెచ్‌సీల వైద్యులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని మాతా, శిశు మరణాలను గణనీయంగా తగ్గించి, ఎన్‌టీఆర్ జిల్లాను ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. ఐ.ఇందుమతి, లైజనింగ్ అధికారి డా. ఎస్.పద్మావతి, డీపీహెచ్‌ఎన్‌వో డా. లిడియా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాతా, శిశు మరణాల పూర్తిస్థాయి నియంత్రణపై సమీక్షలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఇతర అధికారులు

## చట్టాన్ని గౌరవిస్తా..



శనివారం మీడియాతోన మాట్లాడుతున్న అల్లు అర్జున్

### అరెస్టు, జైలుపై ఏమీ మాట్లాడను..

### సంధ్య థియేటర్ ఘటనలో నా ప్రమేయం ఏదీ లేదు

### ఆ మహిళ కుటుంబాన్ని ఆదుకుంటా

### చంచల్‌గూడ జైలునుంచి విడుదలైన అనంతరం మీడియాతో అల్లు అర్జున్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** సంధ్య థియేటర్ వద్ద పుష్ప సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం అరెస్టయిన టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ శనివారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. ఉదయం 6.40గంటలకు అల్లుఅర్జున్‌ను జైలు అధికారులు విడుదల చేయగా జైలు బయట అల్లు అర్జున్ అభిమానులు, సినీ ప్రముఖులు వేచివుండగా బన్నీ మాత్రం రెండవ గేట్ నుంచి తన తండ్రి అల్లు అరవింద్ కారులో నేరుగా జూబ్లీ హిల్స్‌లోగల గీతా ఆర్ట్స్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ కొంతసేపు వుండి బెయిలు ప్రక్రియకు సంబంధించి విషయాలను న్యాయవాదులతో మాట్లాడి అనంతరం ఇంటికి వచ్చారు. తన ఇంటి వద్ద మీడియాతో మాట్లాడిన అల్లు అర్జున్ తన అరెస్టు తరువాత తనపై ప్రేమ చూపిన అభిమానులకు ధన్యవాదాలు చెబుతున్నానని తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన దురదృష్టవశాత్తూ జరిగిందేనని ఆయన మరోసారి తెలిపారు. ఇందులో తన ప్రమేయం లేదని, అయితే తాను చట్టాన్ని గౌరవిస్తానని ఆయన చెప్పారు. తన అరెస్టు, జైలుకు తరలింపు విషయంలో తాను ఏమీ మాట్లాడదనని బన్నీ తెలిపారు. ఈ విషయంలో చాలా మాట్లాడాలని వున్నా పరిధులకు లోబడి వుంటున్నానని ఆయన తెలిపారు. తాను 20యేళ్లుగా సంధ్య థియేటర్‌కు సినిమాలు చూసేందుకు వెళుతున్నానని, ఇప్పటివరకు 30 సార్లు థియేటర్‌కు వెళ్లివుంటానని ఆయన అన్నారు. ఇటువంటి దుర్ఘటన ఎన్నడూ జరగలేదని ఆయన తెలిపారు. ఈఘటనలో మరణించిన మహిళ కుటుంబాన్ని తాను వ్యక్తి గతంగా కలిసి పరామర్శిస్తానని, మాట ఇచ్చినట్లు సహాయం చేస్తానని ఆయన వెల్లడించారు. మరోవైపు అల్లు అర్జున్‌కు పరామర్శలు కొనసాగాయి. బాలకృష్ణ స్వయంగా ఫోన్‌చేసి అల్లు అర్జున్‌ను పరామర్శించారు. ప్రముఖ దర్శకులు, నిర్మాతలు దగ్గుబాటి సురేష్ బాబు, దిల్ రాజు, బివిఎస్ఎ ప్రసాద్, సంగీత దర్శకుడు తమన్ అల్లు అర్జున్ ఇంటికి వచ్చి ఆయనను కలిసి పరామర్శించారు. ఎపికి చెందిన మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాస్‌లు కూడా అల్లు అర్జున్‌ను కలిసి పరామర్శించారు. వీరితో పాటు చిరంజీవి సతీమణి బన్నికి స్వయాన మేనత్త అయిన సురేఖ కూడా అల్లు అర్జున్‌ను కలిసి పరామర్శించారు.

**చంచల్‌గూడ జైలు నుంచి విడుదల ఆలస్యం కావడం వెనుక:** ఇదిలావుండగా చంచల్‌గూడ జైలు నుంచి అల్లు అర్జున్ విడుదల కావడం ఆలస్యం అయ్యేందుకు బెయిల్ ఉత్తర్వులు జైలు అధికారులకు ఆలస్యంగా అందడం కారణంగా హోంశాఖ చెబుతోంది.

## కాదంబరి అరెస్టులో గత సిఎంఒ కుట్ర!

### అడ్వొకేట్ జనరల్ వాదన

**విజయవాడ డిసెంబరు14 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీ నటి కాదంబరీ జెత్వానీని అక్రమంగా అరెస్టు చేయడం వెనుక గత ముఖ్యమంత్రి కార్యాలయం కేంద్రంగా కుట్ర జరిగిందని అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాసరావు వాదనలు వినిపించారు. ఈ కుట్రలో పోలీసు ఉన్నతాధికారులు భాగస్వాములయ్యారని, సీఎంవో స్థాయిలో జరిగిన కుట్రకోణాన్ని వెలికితీయాలంటే పిటిషనర్లను అదుపులోకి తీసుకొని విచారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చట్ట నిబంధనలను పాటించాల్సిన పోలీసు ఉన్నతాధికారులు ఉల్లంఘనలకు పాల్పడినందున వారికి ముందస్తు బెయిలు ఇస్తే సమాజానికి తప్పుడు సంకేతాలు వెళతాయన్నారు. బెయిల్ పిటిషన్లను కొట్టేయాలని కోరారు. బాధితురాలు జెత్వానీ తరపు న్యాయవాదుల వాదనల కొనసాగింపునకు పిటిషనర్ల ప్రతివాదనల కోసం కేసు విచారణ ఈ నెల 19కి వాయిదా పడింది.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. పిటిషనర్ల విషయంలో తొందరపాటు చర్యలొద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యం తర ఉత్తర్వులను పొడిగించారు. తనపై తప్పుడు కేసు నమోదు చేసి వేధించారంటూ నటి జెత్వానీ ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఐపీఎస్‌లు కాంతిరాణా తాతా, విశాల్ గున్ని, విజయవాడ వెస్ట్‌జోన్ అప్పటి ఏసీపీ హనుమంతురావు ఇబ్రహీంపట్నం అప్పటి సీఐ/ఐఓ ఎం.సత్యనారాయణ, న్యాయవాది ఇనకొల్లు వెంకటేశ్వర్లు హైకోర్టులో పిటిషన్లు సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిం చారు. వైకాంగ్రెస్‌పార్టీ నేత కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు అందక ముందే జెత్వానీని కేసులో అక్రమంగా అరెస్టు చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు వ్యూహం రచించారని పేర్కొన్నారు.



శనివారం 'తారక రామం'- అన్నగారి అంతరంగం పుస్తకాన్ని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో కలిసి ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు,పుస్తక కూర్పరి టీడీ జనార్దన్

# తెలుగుజాతి ఖ్యాతి ఎన్టీఆర్

>> విజయవాడ కళాశాల విద్యార్థిగా ఉన్న ఎన్టీఆర్ మీసాలు ధరించి ఝాన్సీ లక్ష్మీబాయిగా నటించి మెప్పించిన విశేషంతో సహ అనేకాంశాలు సృజించారు.ఎన్టీఆర్ నిర్మించిన ప్రయోగాత్మక చిత్రాలు పిచ్చి పుల్లయ్య,తోడుదొంగలు చిత్రాలతో పాటు,ఆయన నటించిన పౌరాణిక పాత్రలు,సామాజిక చైతన్య చిత్రాలు ఈ పుస్తకంలో ప్రస్తావించారు.ఎన్టీఆర్ దానవీర శూరకర్ణ నుంచి ఆయన చివరి పౌరాణిక చిత్రం శ్రీరామపట్టాభిషేకం,చారిత్రక చిత్రం సామ్రాట్ అశోక్, మధుర కవి శ్రీనాథ కవిసార్వభౌముడు, వాణిజ్యచిత్రం మేజర్ చంద్రకాంత్ వంటి చిత్రాల గురించి విశ్లేషణాత్మక వ్యాసాలు ఇందులో సచిత్రాలతో ఉన్నాయి.ఈ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహ పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఎన్టీఆర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని సీఎం చంద్రబాబు అన్నారు. 1945మద్రాసు రైలు ఎక్కిన తర్వాత ఎన్టీఆర్ జైత్రయాత్ర ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. ఆ రోజుల్లో ఎన్టీఆర్ 10పైగా సినిమాల్లో నటించేవారని చెప్పారు. ఓ వైపు రాముడు, కృష్ణుడు వంటి దేవుళ్ల పాత్రలు చేస్తూనే మరోవైపు రావణాసురుడు, దుర్యోధనుడు వంటి పాత్రలను సైతం పోషించి మెప్పించారని కొనియాడారు. దాన వీర సూర కర్ణలో మూడు పాత్రలు చేసి అందరి మన్ననలు పొందారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. బిఏ సుబ్బారావు,ఆయనతో పనిచేసిన ప్రముఖ దర్శకులు,నిర్మాతలు,నటులు,సాంకేతిక నిపుణలు,పాత్రికేయులు,రచయితలు వెల్లడించిన అంశాలు బిఏ సుబ్బారావు, అట్లూరి పుండరీకాక్షయ్య, కృష్ణకుమారి, సి,నారాయణ రెడ్డి,పేకేటి శివరాం,తాతినేని ప్రకశశరావు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్, పీతాంబరం, రామలక్ష్మిఆరుద్ర.డీవీఎస్ రాజు,బిఎన్‌రెడ్డి, కొంపెల విశ్వం,గుడిపూడి శ్రీహరి,బిక్కి కృష్ణ,సత్తెనపల్లి రామ్మోహన్‌రావు, బాపు-రమణ, మోహన్ గోటేటి, వినాయకరావు వంటి వారు రాసిన వ్యాసాలు ఇందులో ఉన్నాయి.ఈ సభలో తెలుగు వారి ఆత్మగౌరవ పతాక,నటనకు బాష్యం చెప్పిన చరిత్ర లిఖిత అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కొనియాడారు.ఇక చంద్రబాబు వక్తలకు అనుసరణగా మాట్లాడుతూ జగద్విఖ్యాత మహానటుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించే అవకాశం తన అదృష్టమన్నారు. నందమూరి తారకరామారావు తొలి చిత్రం మనదేశం విడుదలై 75 ఏళ్లయిన సందర్భంగా ఈ వేడుక జరుపుకుంటున్నామని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మనదేశం చిత్ర నిర్మాత కృష్ణవేణి హాజరవడం విశేషమని అన్నారు. ఆమెకు ఇప్పుడు 102సంవత్సరాలని, ఆమె పట్టుదలను మెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంతో పట్టుదలతో రావడమే కాకుండా, ఎలాంటి డిస్ట్రబెన్స్ లేకుండా ప్రశాంతంగా కూర్చున్నారని వివరించారు. దగ్గుబాటి సురేష్, మాజీ ఎంపీ జయప్రద, ప్రభ, కృష్ణంరాజు అర్ధాంగి శ్యామల, ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, కేఎస్ రామారావు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో సమర్థంగా నిర్వహిస్తున్నందుకు టీడీ జనార్ధన్ ను అభినందిస్తున్నానని తెలిపారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ లేకపోతే ఈ కార్యక్రమంలేదని అన్నారు. ఇదొక అపూర్వ ఘట్టం. గతేడాది ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు జరుపుకున్నాం. సంవత్సరమంతా ఉత్సవాలు జరుపుకున్నాం. ఒక యుగపురుషుడు జన్మించినప్పుడు చరిత్ర అతడిని మర్చిపోదు. అందుకు ఎన్టీఆర్ ఒక ఉదాహరణ. ఒక దేశంలో అని కాదు... ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆయన శతజయంతి వేడుకలు జరుపుకున్నాం. మరోసారి ఆయన పేరిట సినీ వజ్రోత్సవ వేడుక ఏర్పాటు చేసుకోవడం,ఆయన గురించి మాట్లాడుకోవడం సంతోషదాయకమని అన్నారు.

**రాజకీయాల్లోనూ ఆయన హీరో:** సినిమాల్లో హీరోగా చేసినట్టే... రాజకీయాల్లోనూ నిజమైన హీరో అనిపించుకున్నారు. నేను ఆయనను కలిసిన తర్వాత నా పెళ్లి జరిగింది. ఆ తర్వాత ఆయనతో ఓసారి చర్చ జరిగింది. అప్పుడు ఆయన ఏం చెప్పారంటే 60 ఏళ్లు నేను కుటుంబం కోసం బతికాను. ప్రజలు నన్ను ఆదరించారు. తిరిగి నా శేషజీవితాన్ని ఈ ప్రజలకు అంకితం చేయాలనుకుంటున్నానని చెప్పి, రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఇప్పటికే 73 లక్షల మంది సభ్యత్వాలు తీసుకోవడం టీడీపీ శక్తికి నిదర్శనం. తెలుగుజాతి ఆత్మగౌరవం, పౌరుషం అంటే ఎన్టీఆర్ గుర్తొస్తారు. మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడు మేం కూడా ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరిక నిర్మూలనకు కృషి చేయడమే కాకుండా... ఆర్థిక అసమానతలను తగ్గించే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది" అంటూ చంద్రబాబు స్పష్టం చేశారు.

# జమిలి వచ్చినా ఎన్నికలు 2029లోనే

>> వృతం అవుతుందని అభిప్రాయపడ్డారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒకరోజు పెట్టి వదిలేసే కార్యక్రమం కాదన్న ఆయన, భవిష్యత్తు తరాల బాగు కోసం చేసే ఈ ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రేపటి తరం భవిష్యత్తు కోసమే ఈ విజన్ 2047 అని స్పష్టంచేశారు సాగునీటి సంఘాలు, సహకార, ఇతరత్రా ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని తెలిపారు. ఈసారి పెట్టె కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఎన్నో మార్పులు తీసుకొస్తామని అన్నారు. సుదీర్ఘ సమీక్షలకు తావివ్వ కుండా ప్రశ్నలు సమాధానాల రూపంలో దీనిని నిర్వహిస్తామని తెలిపారు. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చించాల్సిన అంశాలపై అజెండా పంపి వాటిపై సమాధానాలు కోరతామన్నారు. తద్వారా సమయాన్ని సద్వినియోగం జరుగుతుందంతో పాటు మంత్రులు అధికారుల మధ్య ఇంట్రాక్షన్ పెరుగుతుందని అన్నారు. ఆనాడు చేసిన విజన్, పునాది కారణంగా హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే రాష్ట్రంగా తయారైందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. 1997లో 14 టాస్క్‌ఫోర్సులు వేశాం. గంటల తరబడి కూర్చున్నాం. దేశంలో తొలిసారి ఓ విజన్ డాక్యుమెంట్‌ను తయారుచేశాం. విజన్2020ను 1999, జనవరి 26న ఆవిష్కరించాం. దాని ఫలితాలను ఈ రోజు చూస్తున్నా అని ముఖ్యమంత్రి అన్నారు. ఇదివరకెన్నా స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకార మవుతుందని, అందుకు మీరందరూ ప్రత్యక్ష సాక్షులు కావాలని కోరుకుంటున్నానని చెప్పారు. విజన్ డాక్యుమెంట్ ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలంటూ మేము ఒక పిలుపునిస్తే ఏకంగా 17 లక్షల మంది ఆన్‌లైన్లో తమ అభిప్రాయాలు తెలియజేశారని వివరించారు. 4.50లక్షల మంది పాఠశాల విద్యార్థులు, 38 వేల మంది కళాశాల విద్యార్థులు విజన్‌పై నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలు వెల్లడించారని, పారిశ్రామికవేత్తలు, నీతి ఆయోగ్, ఇంకా పలు సంస్థల సభ్యులతో దీనిపై సమీక్ష చేసి, అందరి కలిసి ఈ విజన్ డాక్యుమెంట్‌ను తయారుచేశామని వివరించారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగం, టెక్ ఇలా దేనికి సంబంధించిన ఉత్పత్తి అయినా ప్రపంచ మార్కెట్లో పోటీపడేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లామని ముఖ్యమంత్రి అన్నారు. స్వర్ణాంధ్ర మన జీవితంలో భాగం కావాలని, స్వర్ణాంధ్ర రాష్ట్రంతో పాటు స్వర్ణ కుటుంబం ఆలోచనలూ ముఖ్యమని పేర్కొన్నారు. ఆలోచనలు కలుషితమైతే వాతావరణం కూడా కలుషితమవుతుందని పేర్కొన్నారు. డేటా భవిష్యత్తులో గొప్ప సంపద అని పేర్కొన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని సంపదను పెరిగేలా చేసే మన ఉత్పాదకత పెరుగుతుందని, సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. వీటన్నింటినీ సాకారం చేసేందుకు విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు తీసుకొచ్చామని వివరించారు. జాబ్ ఫస్ట్ విధానంతో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ, ఎంఎస్ఎంఈ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ పాలసీ, సెమీ కండక్టర్ పాలసీ, ప్రైవేటు పార్కు పాలసీ, క్లీన్ ఎనర్జీ పాలసీ, డ్రోన్ పాలసీ, డేటా సెంటర్ పాలసీ, స్పోర్ట్స్ పాలసీ, టూరిజం పాలసీలను తీసుకొచ్చామని వివరించారు. త్వరలో పర్యాటకానికి కొత్త ఊపు వస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కనీసం 20 నుంచి 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రావాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నట్టు చెప్పారు. 5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో విజన్ డాక్యుమెంట్ తయారు చేశామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో అధికార వికేంద్రీకరణ, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనే ఉద్దేశంతో 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు పెడుతున్నామని తెలిపారు. వీటివల్ల 5 లక్షల మందికి ఉపాధి వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ వల్ల రాష్ట్రం ఎనర్జీ హబ్‌గా తయారవుతుందని, ఇందులో 10 లక్షల కోట్లు పెట్టుబడులు రావాలని, 7 లక్షల 50 వేల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు వివరించారు. అమరావతి నిర్మాణంలో భాగస్వాములవుతూ ప్రభుత్వాన్ని నమ్మి 33 వేల ఎకరాలు భూమిని రైతులు ఇచ్చిన ఘనత అమరావతి రైతులదని పేర్కొన్నారు. రైతులు గత ఐదేళ్ల బాధపడ్డారని, వారిపై కేసులను విత్‌డ్రా చేయడమే కాకుండా పాలనలను పునరుద్ధరించి ఆ రైతులను అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఎక్కడైనా పరిశ్రమలు వస్తే రైతులను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. అగ్రి టెక్ విధానాలతో రైతులకు న్యాయం చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సంకల్పించామని, అన్ని వాహనాలు ఈవీ వాహనాలుగా తయారు చేయాలని చూస్తున్నట్టు తెలిపారు. కరెంటు ఛార్జీల్లో ఆప్టిమైజేషన్ తీసుకురావాలని చూస్తున్నామని,గతేడాది 5 రూపాయల 19 పైసలుగా ఉన్న ప్రొక్యూర్‌మెంట్ సగటు వ్యయాన్ని ఈ ఏడాదికి నాలుగు రూపాయల 80 పైసలకు తగ్గించామని, ఇంకా తగ్గించేందుకు కృషిచేస్తున్నట్టు తెలిపారు. నందమూరి తారకరామారావు ఒకసారి గుర్తుచేసుకుంటూ పాల్గొన్న అవసరం ప్రతిఒక్కరికైనా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్థిక సంస్కరణలు అమలుచేసి దేశ ఆర్థిక స్థితిని మార్చిన వ్యక్తి తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప వారసత్వం మన దగ్గర ఉందన్నారు. ఇండియన్స్ ఇప్పటికే గ్లోబల్ లీడర్స్ అయ్యారని, గ్లోబల్ సిటిజన్స్ అయ్యే పరిస్థితికి వచ్చారని చెప్పారు. వివిధ దేశాల ప్రభుత్వాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కార్పొరేట్ రాజ్యంలో కూడా మనవాళ్లే ముందున్నారని అన్నారు. 18 ఏళ్ల దొమ్మరాజు గుకేష్ అతి చిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్ కావడం తెలుగుజాతి సత్తాకు ప్రతీకన్నారు.

**అద్వానీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా :** ఆసుపత్రిలో చేరిన అద్వానీ త్వరగా కోలుకోవాలని సీఎం ఆకాంక్షించారు. అద్వానీతో తనకు దశాబ్దాల ఆస్పత్రిలో చేరిన అద్వానీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. అద్వానీ నాకు దశాబ్దాలుగా అనుబంధం ఉంది.



శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దిన ప్రత్యేక కార్యక్రమాల ముందస్తు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న మంత్రి పార్థసారథి, ఐ అండ్‌పీఆర్ డైరెక్టర్ హిమాన్షు

# నేడు విజయవాడలో పొట్టి శ్రీరాములు సంస్మరణ

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఈనెల 15వ తేదీ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ఆత్మార్పణ దినంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి శనివారం తుమ్మలపల్లివారి శ్రీక్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి తోపాటు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రజలు తదితరులు హాజరవుతారు. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుందని.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు, అధికారులు, సిబ్బందికి సూచించారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా.. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

# 48గంటలు భారీ వర్ష సూచన

>> ఇది అల్పపీడనంగా మారి 48 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీని ప్రభావంతో సోమవారం ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. మంగళవారం కోస్తా, రాయలసీమలో విస్తారంగా మోస్తరు వర్షాలు, చాలా చోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ, మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ చెప్పారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వల్ల ఆకాశం మేఘావృతం అవుతుండటంతో బాపట్ల జిల్లా తీర ప్రాంత రైతుల్లో గుబులు మొదలయింది. ఇటీవల కురిసిన వర్షాలకు నగరం, రేపల్లె, చెరుకుపల్లి, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో కోతకు వచ్చిన వరి పంట నేల వాలింది. కొద్ది రోజుల తరువాత మరోసారి వాయుగుండం ప్రభావం ఉందని హెచ్చరికలు వస్తుండటంతో రైతులు యంత్రాలతో పంట కోయించి ధాన్యాన్ని రహదారుల పైనే ఆరబెడుతూ పట్టాలు కప్పుకుంటున్నారు. కోత కోయించిన మరి కొందరు రైతులు వడ్లు ఆరకముందే వేగంగా కుప్పలు వేసేస్తున్నారు. రైతులు అందరూ ఒకే సారి కుప్పలు వేయించేందుకు ముందుకు వస్తుండటంతో కూలీల కొరత పెరిగింది. మరో వైపు పడిపోయిన వరి ని కోసేందుకు అధికంగా డబ్బు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. ఇంత చేసి ధాన్యం అమ్ముదామంటే గిట్టు బాటు ధర లేదని, గత ఏడాది కంటే ధర భారీగా తగ్గిందని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నారు. రెండో పంట వేసే పరిస్థితులు లేవని వాపోతున్నారు.

# అల్లు అర్జున్‌ను ఫోన్ లో పరామర్శించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ఫోన్ లో పరామర్శించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అరెస్టై బెయిల్‌పై జైలు నుంచి విడు దలైన ఆయన్ను ఫోన్‌లో సీఎం పరామర్శించారు. నిన్న అల్లు అరవింద్‌కు కూడా ఫోన్ చేసిన చంద్ర బాబు ధైర్యంగా ఉండాలని సూచించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 476091
2nd Prize Rs.7000/- 46085
3rd Prize Rs.3500/-
10773 19690 28285 36775 50412
52271 63780 69524 84413 89528
4th Prize Rs.200/-
1311 1323 2046 2197 3608
4021 5090 6328 7140 9796
5th Prize Rs.100/-
1898 1962 2296 3071 3105
4459 5140 6251 6272 8386
6th Prize Rs.50/-
0031 2177 3369 4654 6316 8526
0073 2362 3380 4677 6393 8546
0080 2391 3432 4815 6419 8727
0135 2415 3486 4856 6587 8736
0221 2462 3533 4916 6669 8839
0406 2477 3534 5235 6704 8953
0544 2518 3673 5263 6759 8956
0625 2603 3697 5333 6871 8984
1066 2618 3743 5337 6873 9082
1354 2838 3899 5394 7497 9408
1396 2911 3915 5558 7974 9435
1494 2992 4012 5767 8026 9750
1531 3134 4256 5896 8297 9813
1679 3174 4289 5921 8412 9895
1772 3189 4337 5981 8433 9901
1887 3191 4533 6011 8442
1980 3214 4597 6026 8465

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 038730
2nd Prize Rs.7000/- 58571
3rd Prize Rs.3500/-
01738 02190 11435 29414 29482
34732 39283 46462 62736 91374
4th Prize Rs.200/-
0957 3137 3345 5396 5581
6090 6911 8760 8780 9693
5th Prize Rs.100/-
0177 1398 2979 4432 4808
5498 6020 6813 7387 7571
6th Prize Rs.50/-
0110 2015 3903 5696 7218 8843
0385 2391 4170 5887 7224 8944
0400 2759 4207 6088 7279 8980
0423 2762 4473 6106 7425 9027
0535 2782 4728 6171 7690 9083
0594 2938 4836 6212 7700 9274
1044 2956 4860 6278 7705 9282
1183 3347 4894 6759 7902 9290
1364 3382 4960 6789 7966 9372
1377 3395 4999 7005 8170 9453
1669 3429 5088 7048 8319 9490
1716 3619 5165 7051 8399 9590
1742 3702 5438 7101 8541 9711
1769 3740 5495 7158 8553 9729
1905 3771 5551 7182 8633 9805
1929 3824 5562 7184 8686
1969 3840 5610 7215 8697

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 344767
2nd Prize Rs.7000/- 82997
3rd Prize Rs.3500/-
20018 30361 38058 58240 67445
74900 79433 79618 79905 90664
4th Prize Rs.200/-
2699 3578 3841 4268 4747
7522 8269 8590 8596 9197
5th Prize Rs.100/-
1316 3053 3902 5450 5648
5949 6383 6646 8862 9167
6th Prize Rs.50/-
0280 1923 3374 4996 6318 8680
0376 2041 3431 5163 6457 8814
0614 2212 3458 5165 6538 8905
0632 2339 3556 5185 6630 8936
0777 2353 3701 5426 6664 9053
0801 2363 3713 5480 6861 9064
0812 2554 3804 5570 6904 9157
0854 2621 3897 5650 6939 9372
0961 2700 3951 5716 7040 9502
1060 2717 4028 5808 7381 9532
1163 2794 4138 5811 7514 9579
1234 2830 4152 5816 7774 9580
1235 2870 4163 5822 7901 9680
1432 2991 4391 5905 7953 9686
1450 3105 4576 5946 8094 9890
1508 3138 4992 5986 8258
1748 3263 4995 6189 8588

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 682180
2nd Prize Rs.7000/- 17056
3rd Prize Rs.3500/-
17488 37445 37656 57228 57473
62619 64426 71310 87818 90440
4th Prize Rs.200/-
1471 3462 4187 5029 5635
5977 7091 8396 9044 9657
5th Prize Rs.100/-
0321 1257 1527 1561 1651
6829 8273 8804 9180 9366
6th Prize Rs.50/-
0005 1861 3645 5123 7209 8576
0033 1952 3677 5153 7231 8581
0291 2081 3776 5215 7262 8602
0422 2115 3827 5376 7298 8796
0430 2278 3836 5752 7337 8908
0817 2325 3929 5895 7428 8989
0957 2329 3941 5904 7490 9093
1122 2609 4062 5931 7638 9099
1261 2615 4110 6239 7748 9139
1369 2685 4190 6283 7806 9253
1417 2751 4298 6437 7893 9257
1467 3072 4572 6480 8192 9335
1730 3111 4619 6678 8259 9528
1749 3116 4859 6685 8264 9743
1756 3229 4932 6777 8307 9866
1819 3272 4973 7190 8445
1848 3310 5061 7201 8534

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 722622
2nd Prize Rs.7000/- 76265
3rd Prize Rs.3500/-
08636 09120 21452 49244 57539
58221 61194 62874 82859 97045
4th Prize Rs.200/-
0627 4065 4792 5427 5960
7022 7611 8539 8743 9618
5th Prize Rs.100/-
0584 5072 5858 6735 7432
7549 8287 8365 9041 9809
6th Prize Rs.50/-
0042 1845 4252 5485 7138 8862
0178 2022 4293 5507 7423 8876
0359 2047 4309 5588 7445 8879
0558 2250 4472 5667 7489 9158
0617 2352 4477 5748 7493 9197
0697 2460 4490 6058 7739 9213
0715 2559 4570 6104 7898 9284
0718 2765 4672 6134 8016 9365
0783 2802 4765 6153 8045 9721
0861 2871 4785 6368 8244 9753
0878 2924 4821 6374 8490 9755
1235 3196 4929 6755 8528 9813
1315 3458 4941 6850 8532 9896
1320 3845 4950 6944 8537 9933
1400 3891 5140 7002 8691 9984
1634 4031 5227 7011 8744
1658 4134 5263 7085 8783

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 332225
2nd Prize Rs.7000/- 53384
3rd Prize Rs.3500/-
14377 16995 17975 23105 29285
48020 73501 86544 97010 98520
4th Prize Rs.200/-
0371 0842 1968 2507 2815
3211 4376 4894 5363 6017
5th Prize Rs.100/-
0126 3754 3784 4788 6907
7272 7396 8590 9054 9328
6th Prize Rs.50/-
0474 2378 3725 5205 7196 8366
0937 2390 3843 5239 7199 8420
1050 2528 4167 5351 7214 8440
1115 2630 4317 5427 7313 8533
1141 2638 4387 5518 7315 8558
1259 2647 4393 5524 7357 8708
1273 2708 4397 5544 7403 8944
1503 2922 4406 5659 7407 9108
1669 2923 4560 5880 7506 9164
1678 3177 4585 5977 7596 9438
1846 3260 4637 6156 7860 9490
2006 3334 4657 6205 7871 9823
2019 3377 4799 6308 7976 9865
2052 3487 4849 6316 8193 9950
2053 3494 5026 6489 8214 9972
2062 3667 5043 6817 8290
2252 3696 5151 7112 8303

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 255240
2nd Prize Rs.7000/- 59601
3rd Prize Rs.3500/-
20875 40257 53694 53992 73051
77794 78711 87372 95698 97359
4th Prize Rs.200/-
0146 0619 1859 2549 4492
4608 5128 6646 6839 8385
5th Prize Rs.100/-
0405 0734 0735 1826 1958
2884 6598 8456 8864 9851
6th Prize Rs.50/-
0120 2398 3949 5658 6979 8395
0310 2554 3953 5792 7024 8497
0326 2559 3981 5882 7041 8756
0484 2664 4083 5883 7183 8890
1114 2934 4119 5939 7198 9003
1183 2972 4180 5955 7515 9157
1285 3005 4188 6047 7605 9179
1365 3022 4646 6082 7720 9294
1511 3094 4770 6189 7752 9354
1751 3260 4771 6209 7897 9477
1758 3265 4772 6390 7977 9500
1925 3309 4782 6404 7993 9519
1957 3353 4851 6434 8114 9607
2039 3373 5082 6562 8260 9631
2289 3623 5308 6573 8318 9680
2300 3685 5333 6826 8383
2362 3816 5399 6894 8384

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 458465
2nd Prize Rs.7000/- 04723
3rd Prize Rs.3500/-
11061 18389 19449 26701 31468
67086 71174 77642 85427 99111
4th Prize Rs.200/-
1009 1385 1539 3800 4532
5245 6201 6288 6517 9969
5th Prize Rs.100/-
0114 0205 0938 1319 3868
6055 6090 6422 7549 8052
6th Prize Rs.50/-
0097 1948 4017 5634 7102 8964
0171 2020 4023 5761 7149 9016
0333 2081 4437 5779 7380 9030
0416 2130 4501 5879 7415 9031
0574 2255 4514 6022 7688 9201
0685 2322 4750 6078 7748 9247
0783 2598 4777 6130 7784 9263
0928 2794 4800 6148 7875 9291
0952 2804 5023 6199 8096 9305
0976 2810 5105 6254 8318 9454
0996 3356 5183 6336 8328 9583
1233 3514 5230 6352 8431 9590
1390 3685 5443 6500 8496 9611
1441 3688 5529 6521 8500 9648
1683 3765 5536 6583 8831 9787
1776 3904 5583 6664 8839
1832 3992 5595 6960 8956

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 889847
2nd Prize Rs.7000/- 98066
3rd Prize Rs.3500/-
00620 10854 15688 16582 30982
58227 79180 79244 83440 94948
4th Prize Rs.200/-
3687 3871 4206 5010 5852
6808 7021 8152 9313 9618
5th Prize Rs.100/-
2815 5214 6805 7129 7153
7182 7535 7651 8260 9284
6th Prize Rs.50/-
0234 1835 3608 5142 6943 8938
0287 1848 3727 5222 7131 8943
0345 1961 3771 5384 7205 8987
0362 2022 3814 5400 7453 9113
0533 2394 3930 5415 7498 9137
0586 2508 4070 5527 7515 9148
0598 2614 4071 5669 7664 9256
0901 2698 4107 5787 7875 9260
0945 2812 4403 6105 7959 9385
1309 3025 4491 6135 8222 9485
1310 3066 4589 6184 8311 9500
1315 3195 4609 6185 8408 9657
1416 3362 4660 6302 8489 9698
1424 3406 4725 6467 8773 9884
1462 3526 4804 6539 8809 9963
1719 3547 4831 6664 8822
1766 3567 5123 6736 8849

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 615796
2nd Prize Rs.7000/- 61807
3rd Prize Rs.3500/-
10776 20187 21345 21600 58020
58244 63927 70694 78999 88321
4th Prize Rs.200/-
0161 0343 0464 1196 2050
2674 2915 3073 4697 8884
5th Prize Rs.100/-
0450 1585 1938 2274 3404
5654 5987 6932 7362 8104
6th Prize Rs.50/-
0024 1636 3816 5364 7254 8494
0075 1749 4094 5394 7277 8669
0241 1831 4209 5627 7297 8681
0280 1867 4252 5893 7405 8796
0445 1901 4284 5950 7433 9098
0469 2031 4342 5999 7686 9198
0662 2454 4383 6248 7754 9237
0666 2511 4677 6333 7769 9300
0751 2557 4715 6467 7827 9403
0829 2925 4934 6494 7828 9443
0852 2939 4968 6576 7864 9581
0874 2961 5023 6605 7896 9743
1025 3339 5043 6840 7897 9885
1032 3358 5215 6846 8117 9913
1178 3388 5217 7010 8366 9946
1267 3473 5272 7052 8368
1388 3504 5357 7244 8479

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 532807
2nd Prize Rs.7000/- 87289
3rd Prize Rs.3500/-
19578 21325 21744 32610 43280
54396 65284 76489 87920 98834
4th Prize Rs.200/-
0328 0803 1508 3208 4437
5931 9169 9461 9818 9927
5th Prize Rs.100/-
1339 3354 3760 4211 4648
5608 6163 6274 6620 7624
6th Prize Rs.50/-
0032 1547 3301 4486 6165 7935
0227 1630 3326 4893 6816 7951
0329 1821 3332 5025 6935 8109
0645 1882 3337 5104 6961 8135
0699 2217 3411 5230 6975 8315
0703 2292 3414 5326 7154 8461
0783 2403 3469 5348 7193 8520
0835 2405 3589 5524 7382 9043
0865 2414 3910 5537 7400 9048
0866 2430 4055 5625 7463 9053
1060 2496 4073 5636 7512 9149
1107 2499 4074 5709 7625 9314
1284 2597 4118 5825 7638 9384
1354 2719 4207 5910 7766 9649
1371 2775 4344 5993 7802 9828
1455 2895 4383 6051 7905
1472 3247 4461 6134 7928

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 831110
2nd Prize Rs.7000/- 64830
3rd Prize Rs.3500/-
18220 18851 29717 31571 42665
53487 64465 75434 86941 97456
4th Prize Rs.200/-
1188 1750 3841 3961 4649
6180 6707 7674 7680 8580
5th Prize Rs.100/-
0049 2002 3541 3564 4231
6450 7815 8249 9366 9657
6th Prize Rs.50/-
0013 1606 4220 5537 7587 9059
0014 1695 4299 5799 7735 9114
0082 2259 4318 5885 7832 9185
0303 2369 4331 5930 7878 9210
0424 2452 4345 5941 7914 9219
0431 2714 4369 5962 7943 9303
0574 2877 4437 6002 7975 9416
0591 2978 4504 6101 7999 9492
0669 3348 4651 6203 8055 9532
0670 3354 4662 6231 8492 9602
0848 3379 4680 6331 8579 9619
0885 3634 4706 6488 8697 9631
1102 3699 4774 7092 8890 9660
1160 3778 5047 7356 8934 9709
1295 3816 5118 7362 8961 9836
1301 4075 5223 7413 8984
1557 4103 5373 7553 9058

# పాఠశాల విద్యలో 4 రకాల బడులు

>> కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు. 300 పాఠశాలల్లో జీరో అడ్మిషన్లు నమోదయ్యాయని ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయుల సహకారం అవసరమని స్పష్టం చేశారు. ప్రభుత్వవిద్యలో ఎక్కడ లోపాలున్నాయో తెలుసుకొని సరిదిద్దుతామన్నారు. చిన్న పిల్లలు నాలుగైదు కిలోమీటర్ల నుంచి బడులకు రావడం కష్టమవుతున్నందునే జీఓ 117ను రద్దుచేసి, ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించామని చెప్పారు. ఉపాధ్యాయులపై అనవసరమైన యాప్‌ల భారం తగ్గించామన్నారు. ఇంకా అమలులో ఉన్న నాన్ అకడమికమ్ యాప్ ల బాధ్యతను తొలగించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ప్రతి నాలుగు గ్రామాలకు ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు.కూటమి ప్రభుత్వంలో ఒక్క ప్రభుత్వ స్కూలు కూడా మూతపడకూడదు. ఒక్క టీచర్ సైతం తగ్గకూడదని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ఫలితాల సాధన, హాజరుశాతం పెంపుదలకు ఉపాధ్యాయులు కృషిచేయాలని స్పష్టం చేశారు. ప్రవేశాలు పెంచేందుకు గ్రామాల పరిధిలోని బడిఈడు పిల్లల సమాచారంతో రిజిస్టర్ నిర్వహిస్తే బాగుంటుందని, గతంలో ప్రధానోపాధ్యాయులు చేసేవారని గుర్తుచేశారు. ఉపాధ్యాయుల బదిలీల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని, ఏప్రిల్, మే నెలల్లో బదిలీలు, పదోన్నతులు నిర్వహిస్తామని డైరెక్టర్ విజయ రామరాజు వెల్లడించారు. తరగతికి ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి నాలుగైదు గ్రామాలకు ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేసేలా కసరత్తు చేస్తున్నామని చెప్పారు. మెరుగైన ఫలితాల కోసం వందరోజుల పాఠ్యప్రణాళికను పకడ్బందీగా అమలుచేయాలని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్యలో విధ్వంసం సృష్టించిన ఉత్తర్వులు-117 ను రద్దు చేసి, కొత్త విధానాన్ని తీసుకొచ్చేందుకు పాఠశాల విద్యాశాఖ ముసాయిదాను సిద్ధం చేసింది. ప్రస్తుతం ఉన్న ఆరు రకాల బడుల స్థానంలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి నాలుగు రకాల పాఠశాలల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నారు. ప్రాథమిక పాఠశాలలే మూడు రకాలుగా ఉండనున్నాయి. ప్రాథమికోన్నత , హైస్కూల్ ప్లస్ విధానాలను రద్దుచేసే అవకాశం ఉంది. ప్రస్తుతం హైస్కూల్ ప్లస్ పేరుతో 3-12 తరగతులు నిర్వహిస్తున్నారు. మండలానికి రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలంటూ గత ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకొచ్చింది. వీటిల్లో విద్యార్థుల ప్రవేశాలు తక్కువగా ఉండగా ప్రయోగశాలలు లేవు . రెగ్యులర్ అధ్యాపకులను నియమించలేదు. గత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 117 కారణంగా ప్రాథమిక పాఠశాలల నుంచి 3,4,5 తరగతులను ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు మార్చేశారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 3448 ప్రాథమికోన్న , ఉన్నత పాఠశాలల్లోని 3,4,5 తరగతులకు చెందిన 2,43,540 మంది విద్యార్థులను తరలించారు. దీంతో 12,247 ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్ పాఠశాలలు ఏకోపాధ్యాయ బడులుగా మారిపోయాయి. దీంతో చాలామంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటుకు వెళ్లిపోయారు. ఉన్నత, ప్రాథమికోన్నత బడులకు వెళ్లిపోయిన 3,4,5 తరగతులను తిరిగి వెనక్కి తీసుకురానున్నారు. పూర్వ ప్రాథమిక విద్య-1,2 , ఒకటి, రెండు తరగతులను కలిపి ఫౌండేషన్ స్కూల్‌గా పిలుస్తారు. వీటిలో 30 మంది విద్యార్థులకు ఒక సెకండరీ గ్రేడ్ టీచర్ చొప్పున కేటాయిస్తామని అధికారులు ప్రతిపాదించారు. కానీ ఉపాధ్యాయ సంఘాలు మాత్రం ప్రస్తుతం ఉన్న 20మందికి ఒక టీచర్ విధానాన్ని కొనసాగించాలని కోరాయి. పూర్వ ప్రాథమిక విద్య-1,2 ఒకటి నుంచి ఐదు తరగతులున్నవి బేసిక్ ప్రాథమిక పాఠశాలలు, విద్యార్థులు బడికి వెళ్లే మార్గంలో నదులు, వాగులు, వంకలు, జాతీయ రహదారులను దాటి వెళ్లాల్సి వచ్చినప్పుడు సామాజిక కేటగిరి కాలనీల్లో వీటిని నిర్వహిస్తారు. పాఠశాల యాజమాన్య కమిటీలు, గ్రామస్థుల అనుమతి మేరకు నిర్ణయం తీసుకుంటారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండే పూర్వ ప్రాథమిక విద్య-1,2 ఒకటి నుంచి ఐదు తరగతులను కలిపి మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా ఏర్పాటు చేస్తారు. వీటిలో ప్రతి తరగతికీ ఒక్కో టీచర్ చొప్పున గరిష్ఠంగా ఐదుగురిని ఇస్తారు. పిల్లల సంఖ్య 120 మించితే ప్రధానోపాధ్యాయుడి పోస్టు కేటాయిస్తారు. 6-10 తరగతులతో ఉన్న పాఠశాలలు ఉంటాయి. అంగన్‌వాడీలు పూర్వ ప్రాథమిక విద్య-1, 2 తో శాటిలైట్ ఫౌండేషన్ బడులుగా కొనసాగుతాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 1-8 తరగతులు ఉండే ప్రాథమికోన్నత బడుల విధానాన్ని రద్దు చేయాలని ప్రతిపాదించారు. 6,7,8 తరగతుల్లోని విద్యార్థులను సమీపంలోని ఉన్నత పాఠశాలలకు తరలిస్తారు. ఒకవేళ ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్నత పాఠశాల లేకపోయినా, విద్యార్థులు వెళ్లేందుకు సహజ, కృత్రిమ అవరోధాలు ఏమైనా ఉంటే స్థానికంగానే ప్రాథమికోన్నత పాఠశాల నిర్వహిస్తారు. 6,7,8 తరగతుల్లో 30 మంది కంటే తక్కువ విద్యార్థులు ఉంటే వాటిని ప్రాథమిక బడులుగా మారుస్తారు. ఇక్కడ ఉండే 6,7,8 తరగతుల విద్యార్థులను సమీపంలోని ఉన్నత పాఠశాలలకు తరలిస్తారు. ఒకవేళ 31 నుంచి 59 మంది విద్యార్థులు ఉన్నప్పుడు దాని గ్రేడ్ తగ్గించడమా? పెంచడమా? అనే దాన్ని స్థానిక పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు. హైస్కూల్ ప్లస్‌లోని ఇంటర్మీడియట్‌ను ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యాశాఖకు అప్పగిస్తారు. దీంతో హైస్కూల్ ప్లస్ విధానం ఉండదు.

**పదోన్నతులు కల్పించాలన్న ఉపాధ్యాయ సంఘాలు:** సెకండరీ గ్రేడ్ టీచర్లు 20ఏళ్లు పని చేసినా స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయుల పదోన్నతితోనే ఆగిపోతున్నారని, లెక్చరర్లు, డిప్యూటీ ఈవో స్థాయి వరకు పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు విన్నవించారు. నాలుగైదు గ్రామాలను కలిపి ఏర్పాటు చేసే మోడల్ స్కూలుకు రవాణా సౌకర్యం కల్పించాలని, ప్రాథమిక బడుల్లో తెలుగు మాధ్యమం అమలు చేయాలని పీఈటీలను నియమించాలని, అంతర జిల్లా బదిలీలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, అశోక్‌బాబు, వేపాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి మ.2.32
మృగశిర రా.2.19
వర్జ్యం : ఉ.9.08-10.37
దు.సా.4.11-4.55
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.00-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. విందు, వినోదాలు.

**వృషభం :** ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. సోదరుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:** ఆదాయవ్యయాలలో సమతుల్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

**కర్కాటకం :** మీ అంచనాలు ఫలిస్తాయి. కృషి వ్యర్థము కాదు అన్న సంగతి కొన్ని సంఘటనలు వలన ఋజువు అవుతుంది.

**సింహం:** ప్రతిష్ఠకు పోకుండా చర్చలతో సమస్యలను పరిష్కరించుకుంటారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** ప్రత్యర్థుల రాజకీయ పలుకుబడి మీ విషయంలో పనిచేయదు. చర్చలు ఫలిస్తాయి.

**తుల :** మానసిక ప్రశాంతతకు గాను యోగా వంటి వాటిపైన దృష్టిని సారిస్తారు.

**వృశ్చికం:** గతంలో ఒదులుకున్న అవకాశాలను తిరిగి దక్కించుకునే యోచనలు చేస్తారు.

**ధనుస్సు:** వివిధ రకముల వృత్తుల వారు వ్యాపారులకు వ్యక్తిగత నైపుణ్యములను నిరూపించుకొంటారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలు ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** కుటుంబ సమస్యలు కొంత వరకు తీరుతాయి. బంధువుల నుండి మాట సహాయం పొందుతారు.

**మీనం :** సంఘసేవా కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సీమలో రైలు మార్గం పనులు!

### - రైళ్ల నిర్వహణకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 14,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు–గుంతకల్లు ప్రధాన రైలు మార్గం,గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంతకల్లు–నంద్యాల సెక్షన్,బుగ్గానిపల్లె–క్రిష్ణమ్మ కోన–పాణ్యం స్టేషన్ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న రెండో రైలు మార్గం పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను రద్దుచేయడంతో పాటు మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు శనివారం వెల్లడించాయి. ఈ నెల 16 నుంచి 26వరకు గుంటూరు–డోన్ మధ్య తిరిగే నెంబర్ 17228పాసింజర్ రైలును ఈ నెల 17నుంచి 27వరకు డోన్–గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17227పాసింజర్ రైలు సర్వీసులను రద్దు చేశారు. వీటితో పాటు పూరి–యశ్వంతపూర్–పూరి,హౌరా–యశ్వంతపూర్–హౌరా,భువనేశ్వర్–యశ్వంతపూర్–భువనేశ్వర్ రైలు సర్వీసులను ఆయా నిర్ణీత తేదీల్లో నంద్యాల–ఎర్రగుంట్ల–గుత్తి ఫోర్ట్–అనంతపురంల మీదుగా మళ్లించామన్నారు.

# దువ్వాడకు 41ఎ నోటీసులు జారీ



**శ్రీకాకుళం, డిసెంబర్ 14 ప్రభాతవార్త** వైకాపా నాయకుడు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు టెక్కలి పోలీసులు 41ఏ నోటీసులను శనివారం మధ్యాహ్నం జారీ చేశారు. స్వయంగా దువ్వాడ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఈ నోటీసులను ఆయనకు అందజేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై దువ్వాడ శ్రీనివాస్ 11/22 సంవత్సరంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఈ వ్యాఖ్యలపై దువ్వాడపై చర్యలు తీసుకోవాలని టెక్కలికి చెందిన జనసేన నాయకుడు కణితి కిరణ్‌కుమార్ 11/24 తేదీన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పలు సెక్షన్లపై కేసు నమోదు చేయగా నేడు దువ్వాడకు 41ఏ నోటీసులను జారీ చేశారు. ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేస్తారనే సర్వత్రా నెలకొంది.

# కసి, పట్టుదలే ఎవరినైనా విజయం వైపు నడిపిస్తుంది!

### - మంత్రి పయ్యావుల కేశవ్

#### - 5వేల మందికిపైగా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన

#### మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



ఉద్యోగాలు పొందిన వారితో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, డిసెంబర్ 14 ప్రభాతవార్త** కసి, పట్టుదలే ఎవరినైనా విజయంవైపు నడిపిస్తుందని తొలి ప్రయత్నంలోనే ఏదీ సొంతం కాదని అనుకున్న లక్ష్యానికి చేరుకోవడానికి అవిశ్రాంత కృషి చేస్తూనే ఉండాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని 5వేల మందికిపైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు ఆయన తన తనయులు పయ్యావుల విక్రమ్ సింహా, పయ్యావుల విజయ్ సింహాలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ నిరుద్యోగులనుద్దేశించి తెలివి అనేది ఎక్కడో లేదని మనలోనే ఉంటుందని దాన్ని ఉపయోగించుకోవాలన్నారు. జీవితంలో ఎదగాలంటే ఎక్కడో ఒక దగ్గర మొదలు పెట్టాలన్నారు. జీతాలు తక్కువగా ఉండాలని అలోచించవద్దని ఎప్పుడూ కంఫర్ట్ జోన్‌లో ఉండాలని ఆలోచిస్తే అక్కడే నిలిచిపోతారని 2, 3 సంవత్సరాలు అన్నింటికీ ఓర్చుకొని పనిచేసి అనుభవం తెచ్చుకుంటే కంపెనీలే మీవెంట పడతాయన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగులు రావాలన్నదే తన ఉద్దేశమన్న మంత్రి పయ్యావుల కేశవ్ మరోమారు నిర్వహించే జాబ్ మేళాలో మరిన్ని పెద్ద కంపెనీలను తీసుకొస్తామన్నారు. ఇప్పుడు ఉద్యోగాలు రానివారు ఎవరూ బాధపడవద్దని అవసరమైతే ప్రభుత్వ ఖర్చుతో మీకు అవసరమైన నైపుణ్య ఇప్పించి ఉద్యోగస్తులను చేసే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉరవకొండలో జాబ్ మేళా పెట్టాలని అనుకున్నప్పటి నుండి తనయులు విక్రమ్‌సింహా, విజయ్‌సింహా పగలు రాత్రనక కష్టపడ్డారన్నారు. జాబ్ మేళాలో 60కుపైగా కంపెనీలు పాల్గొనగా 1,260 మంది ఉద్యోగాలు పొందగా వారికి మంత్రి స్వయంగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాల కోసం వచ్చిన వేలాది మందికి భోజన వసతి కల్పించారు. జాబ్ మేళాలో ఎలాంటి అలాంఛనీయ ఘటనలు జరుగకుండా గుంతకల్లు డీఎస్పీ ఎ.శ్రీనివాస్ పర్యవేక్షణలో రూరల్, యుపీఎస్ సీఐలు సయ్యద్ చిన్నగౌస్, బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎసిబి శ్రీనివాసులు, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ళ పాపాల కారణంగా పడిపోయిన, చెడిపోయిన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్రానికి కొత్త కంపెనీలను తీసుకురావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రులం కంపెనీల చుట్టూ తిరుగుతున్నామన్నారు. కొత్త కంపెనీలు రాష్ట్రానికి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడమే కాకుండా ట్యాక్సుల ద్వారా ఆదాయం పెరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు డబ్బులు సమకూరుతాయన్నారు. గత ప్రభుత్వ విధానాలు, వేధింపులతో అనేక కంపెనీలు రాష్ట్రాన్ని వీడి పారిపోయాయన్న మంత్రి నేడు వారిలోవున్న భయాన్ని తొలగించి మేమున్నాం అన్న అభయమిస్తూ రాష్ట్రానికి తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వ వేధింపులు, బెదిరింపులతో కంపెనీలు భయపడిపోయాయని ఉరవకొండ ప్రాంతంలో వెయ్యి ఉద్యోగాలు రావాల్సిన చోట సగం ఉద్యోగాలు కూడా రావడంలేదన్నారు. ఇటుక ఇటుక పేర్చుకుంటూ పోయి నిర్మించిన వ్యవస్థను గత ప్రభుత్వంలో కొందరు నాయకులు బుల్డోజర్ తెచ్చి కూల్చివేశారని పయ్యావుల కేశవ్ విమర్శించారు. ఉరవకొండలో రాబోయే రోజుల్లో మహిళల కోసం ప్రత్యేక జాబ్‌మేళా నిర్వహిస్తామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి అన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాకు పురుషులకంటే మహిళలే అధికంగా వచ్చారని ఉద్యోగం వస్తుందన్న నమ్మకం వారిలో వచ్చిందన్నారు.

# సివిల్ డిఫెన్స్ సామాజిక బాధ్యత :డిఆర్ఎం విజయకుమార్

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 14,ప్రభాతవార్త** సమాజంలో ప్రకృతి వైపరీత్యాలు,పౌర విపత్తులు సంభవించిన సమయంలో పౌరుల ప్రాణాలను రక్షించడం సామాజిక బాధ్యత అని డిఆర్ఎం ఎం విజయకుమార్ అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంగణంలో దక్షిణ మధ్య రైల్వే,సదరన్ రైల్వే జోన్‌లకు చెందిన 130మంది వాలింటర్లు స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సివిల్ డిఫెన్స్ సంస్థకు చెందిన వాలింటర్లు వారం రోజుల నుండి నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకలు ముగిసాయి. ఈ సందర్భంగా వ్యవస్థలో నిత్యం సంభవించే వివిధ రకాల దుర్ఘటనలు,రైలు ప్రమాదాలు,అగ్ని ప్రమాదాలు,బాంబు విస్ఫోటాలు, అపార్ట్‌మెంట్లలో సంభవించే ప్రమాదాలు, వరదలు, గ్యాస్ లీకేజీ వలన జరిగే ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సివిల్ డిఫెన్స్ వాలింటర్లు ప్రదర్శించిన ప్రదర్శనలు,కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సివిల్ డిఫెన్స్ జోనల్ కంట్రోలర్ ఉదయనాథ్ కోట్ల,అదనపు డిఆర్ఎం సుధాకర్,స్థానిక ఎమర్జెన్సీ అధికారి సుదర్శన్‌రెడ్డి, సీనియర్ సివిల్ డిఫెన్స్ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌బాబు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం విజయకుమార్ రూ.20వేల నగదు అవార్డును,ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభినయానికి ప్రత్యేక షీల్డులను ప్రధానం చేశారు. ఈ సమావేశంలో రైల్వే ఉన్నతాధికారులు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,క్యాప్టిల్ అరోరా, పివి రామిరెడ్డి,మనోజ్, మంగాచార్యులు, ముఖేష్‌కుమార్ నగార్,వీరయ్య,డాక్టర్ మధు కుమార్, స్టేషన్ మేనేజర్లు,ఎంఎల్ మీనా, రవిశంకర్ అధిక సంఖ్యలో వివిధ విభాగాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




సివిల్ డిఫెన్స్ వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఆర్ఎం విజయకుమార్

# తిరుమల సమాచారం

## సుబుధేంద్రతీర్థస్వామికి పెద్దమర్యాద



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రాలయం రాఘవేంద్ర మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థ స్వామి శనివారం ఉదయం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి, శిష్యులకు టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పారుపత్తేదార్‌హిమత్‌గిరి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 28న డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు ఈనెల 28వతేదీ శనివారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం జరగనుంది.

దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను 28న ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా టిటిడి ఇఒ శ్యామలరావుతో నేరుగా మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## మార్చినెల ఆర్జితసేవా టిక్కెట్లు 21న ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా,వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న మార్చి నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన వర్చువల్ విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 21వతేదీ శనివారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవాటిక్కెట్లు విడుదల చేస్తున్నారు. ఈ సేవా టిక్కెట్లలో ఆన్‌లైన్ లక్కీడిప్ నమోదుకు అదేరోజు మధ్యాహ్నం 2గంటలకు మొదలవుతుంది. ఇక వర్చువల్ ఆర్జితసేవాటిక్కెట్లు కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం,

ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకారసేవా టిక్కెట్ల కోటా 23న సాయంత్రం 4గంటలకు విడుదల చేస్తారు. భక్తులు టిటిడి వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసు కోవాలి. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకోవచ్చు. ప్రత్యేక పర్వదినాల్లో ఆర్జితసేవలు రద్దుచేయబడు తుంది. శ్రీవాణి, శ్రీవారిసేవ, అంగప్రదక్షణ, వృద్ధులు, దివ్యాంగులు ప్రత్యేక ప్రవేశదర్శనాలు టిక్కెట్లు కూడా విడుదల చేస్తారు.

# సీడ్ యాక్సెస్ రహదారిని నేషనల్ హైవేలతో అనుసంధానం : మంత్రి నారాయణ



పశ్చిమ బైపాస్ నిర్మాణ పనుల్ని పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ట్రంక్ రోడ్లను 16వ నంబర్ జాతీయ రహదారితో మూడు చోట్ల అనుసంధానించేలా నిర్మాణాలు చేస్తున్నట్టు పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. రాజధాని నిర్మాణంతో పాటు రోడ్ల అనుసంధానంపై మంత్రి నారాయణ మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో ఈ 11, ఈ 13 రోడ్లు నిర్మించే ప్రాంతాలు, పశ్చిమ బైపాస్ నిర్మాణ పనుల్ని మంత్రి నారాయణ పరిశీలించారు. వెంకట పాలెం వద్ద కృష్ణా నదిపై నిర్మాణంలో ఉన్న విజయవాడ వెస్ట్ బైపాస్ పనులను మంత్రి పరిశీలించారు. రాజధాని పరిధిలోని రహదారులను అనుసంధానించేందుకు ఇప్పటికే లీ కన్సెల్టెన్సీకి అధ్యయనం చేయాల్సిందిగా సూచించామని మంత్రి వివరించారు. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో తూర్పు నుంచి పశ్చిమానికి 16 రోడ్లు, ఉత్తరం నుంచి దక్షిణానికి 18 ప్రధాన రహదారులు వస్తున్నాయని మంత్రి వివరించారు. సీడ్ కేపిటల్ నుంచి ని11, ని13, ని15 ట్రంక్ రోడ్లను జాతీయ రహదారికి కలిపేలా డిజైన్లు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ రహదారుల నిర్మాణానికి ఎక్కువగా ఉన్న అటవీ భూములనే తీసుకుంటున్నామని ఈ రోడ్ల నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న వారు సహకరించాల్సిందిగా మంత్రి అభ్యర్థించారు. స్థానికులకు ఎక్కువ నష్టం లేకుండా చూస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ... రాజధానిలో నిర్మాణాల కోసం ఇప్పటికే రూ. 21 వేల కోట్ల మేర పనులు చేపట్టేందుకు అనుమతి మంజూరైందని చెప్పారు. ఈ నెల 16 తేదీన మరో రూ.20 వేల కోట్ల మేర పనులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలియజేసే అవకాశం ఉందన్నారు. రాజధాని పరిధిలో రహదారుల నిర్మాణం వేగంగా పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి సంబంధించి లీ కన్సల్టెన్సీకి డీపీఆర్ రూపకల్పనకు ఇచ్చామని చెప్పారు. ఎయిమ్స్‌కి అనుకుని ఉన్న కొండ పక్కనే ఈ 13 రహదారి, డీజీపీ కార్యాలయం పక్క నుంచి ఈ 11 రహదారి వెళ్లేలా డిజైన్ చేస్తున్నామని వివరించారు. అతి తక్కువ భూ సేకరణ తో ఈ రహదారుల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. మొత్తంగా అమరావతి నుంచి 3 ట్రాంక్ రోడ్‌లు జాతీయ రహదారితో అనుసంధానం అవుతాయని మంత్రి నారాయణ తెలిపారు. రాబోయే 30 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని రాజధాని నిర్మాణం చేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి నిర్మాణానికి ఉన్న ఇబ్బందులను ఒక్కొక్కటిగా తొలగించు కుంటూ వస్తున్నామన్నారు.

# ధనుర్మాసం శ్రీకాళహస్తీశ్వరుని దర్శన వేళల్లో మార్పు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలను మార్పు చేసినట్లు ఇఒ డి.బాపిరెడ్డి శనివారం తెలిపారు. సోమవారం మధ్యాహ్నం నుంచి ధనుర్మాసం ప్రారంభం అవుతుందన్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 16 నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. ఈ ఏడాది జనవరి 13న భోగి పండగ రోజు స్వామి వారి జన్మనక్షత్రం ఆరుద్ర వస్తుందన్నారు. ఆ రోజు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, నటరాజస్వామికి ప్రత్యేకాభిషేకాలు, గ్రామోత్సవం ఉంటుదని వివరించారు. నెల రోజుల పాటు దర్శన వేళలకు సంబంధించి వివరిస్తూ వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవాయిద్యాలు,, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రథమ కాలభికేం,(సేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికేం,(సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం (ఏకాంతం), 10.30గంటలకు ఉచ్చికాల కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# ఉద్యోగులకు 2025 సంవత్సరానికి సంబంధించి సాధారణ, ఐచ్ఛిక సెలవులను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2025 సంవత్సరానికి సంబంధించి సాధారణ, ఐచ్ఛిక సెలవులను ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. వచ్చే ఏడాది 2025కు సాధారణ, ఆప్షనల్ సెలవులను ప్రకటించింది. ఇందులో మొత్తం 23 సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొంది. ఇక 21 ఐచ్ఛిక సెలవులు ఉన్నట్లు తెలిపింది.ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక వచ్చిన సాధారణ సెలవుల్లోనూ రిపబ్లిక్ డే, ఉగాది, శ్రీరామనవమి, మొహర్రం, ఇతర పండగలు ఆదివారాలు కలిపి ఉన్నాయి. అయితే జనవరి, ఏప్రిల్, ఆగస్టు మాసాల్లో మాత్రం నాలుగేసి రోజులు హాలీ డేస్ వచ్చాయి. ఏపీలో సాధారణ సెలవులు ఈ విధంగా ఉన్నాయి.**

2025న– జనవరి 13 (సోమవారం) – భోగి
జనవరి 14 (మంగళవారం) – సంక్రాంతి
జనవరి 15 (బుధవారం) – కనుమ
జనవరి 26 (ఆదివారం) – రిపబ్లిక్ డే
ఫిబ్రవరి 26 (బుధవారం) – మహా శివరాత్రి
మార్చి 14 (శుక్రవారం) – హోలీ
మార్చి 3 (ఆదివారం) – ఉగాది
మార్చి 31 (సోమవారం) – రంజాన్
ఏప్రిల్ 5 (శనివారం) – బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఏప్రిల్ 6 (ఆదివారం) – శ్రీరామ నవమి
ఏప్రిల్ 14 (సోమవారం) – బి.ఆర్. అంబేద్కర్ జయంతి
ఏప్రిల్ 18 (శుక్రవారం) గుడ్ ఫ్రైడే
జూన్ 7 (శనివారం) – ఈదుల్ అజా (బక్రీద్)
జూలై 6 (ఆదివారం) – మొహరం
ఆగస్ట్ 8 (శుక్రవారం) – వరలక్ష్మీవ్రతం
ఆగస్ట్ 15 (శుక్రవారం) – స్వాతంత్ర్య దినోత్సవం
ఆగస్ట్ 16 (శనివారం) – శ్రీ కృష్ణాష్టమి
ఆగస్ట్ 27 (బుధవారం) – వినాయక చవితి
సెప్టెంబర్ 5 (శుక్రవారం) – ఈద్ మిలాదున్ నబీ
సెప్టెంబర్ 30 (మంగళవారం) – దుర్గాష్టమి
అక్టోబర్ 2 (గురువారం) – మహాత్మా గాంధీ జయంతి/విజయ దశమి
అక్టోబర్ 20 (సోమవారం) – దీపావళి
డిసెంబర్ 25 (గురువారం) – క్రిస్మస్

**ఇక 2025లో ఐచ్ఛిక సెలవులు**

జనవరి 1 (బుధవారం) – న్యూ ఇయర్
జనవరి 123 (సోమవారం) – హజ్రత్ అలీ పుట్టినరోజు
జనవరి 27 (సోమవారం) షాబ్‌ఇమెరాజ్
ఫిబ్రవరి 14 (శుక్రవారం) – షబే ఎ బరాత్
మార్చి 22 (గురువారం) షాహదత్ బీగ్రి అలీ
మార్చి 28 (శుక్రవారం) – జుమాతుల్ వాడ / షాబ్‌ఇఖాదర్
ఏప్రిల్ 10 (గురువారం) మహావీర్ జయంతి
ఏప్రిల్ 30 (బుధవారం) – బసవ జయంతి
మే 12 (సోమవారం) – బుద్ధ పూర్ణిమ
జూన్ 15 (ఆదివారం) – ఈద్‌ఎగదీర్
జూన్ 27 (శుక్రవారం) – రథ యాత్ర
జూలై 5 (శనివారం) మొహర్రం
ఆగస్ట్ 15 (శుక్రవారం) – శ్రావణ పూర్ణిమ
సెప్టెంబర్ 21 (ఆదివారం) – మహాలయ అమావాస్య
సెప్టెంబర్ 9 (గురువారం) – యాజ్ దహుమ్ షరీఫ్ నవంబర్ 11 – కార్తీక పూర్ణమ
నవంబర్ 11 – గురునానక్ జయంతి
డిసెంబర్ 24 (బుధవారం) – కిస్మస్ ఈవ్
డిసెంబర్ 26 (శుక్రవారం) – బాక్సింగ్ డే
అక్టోబర్ 19 (ఆదివారం) నరక చతుర్థి ఐచ్ఛిక సెలవులుగా ప్రభుత్వం ప్రకటించింది.

# వణికిస్తున్న చలి .. భయపెడుతున్న వానలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 14 ప్రభాతవార్త** తూర్పు మండలాలను గత నెల రోజులుగా చలి వణికిస్తుంది. వానలు భయపెడుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా లేనివిధంగా ఈ ఏడాది డిసెంబర్ మాసంలో తుఫాన్లు చోటు చేసుకున్నాయి. డిసెంబర్‌మాసంలో మరో తుఫాను భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. భారీ వర్షాలతో చెరువులు నిండాయి. దాంతో గ్రామాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. ఉదయం మంచుదుప్పట్లో శ్రీకాళహస్తి అన్నట్లు మారింది. వాహన చోదకులు ఉదయం 9గంటల వరకు కూడా లైట్ల సహాయంతోనే వాహనాలు నడుస్తున్నాయి. ఇక వర్షాలు భయభ్రాంతుల్ని చేస్తున్నాయి.

ఈ ఏడాది సాధారణ సగటు వర్షపాతం కన్నా అత్యధికంగా నమోదైంది.రెండు రోజులుగా కురిసిన వర్షాలతో శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. రైతులు భయం గుప్పిట్లో నలుగుతున్నారు. వేసిన పంటలకు వర్షాలు దెబ్బతీస్తున్నాయి. డిసెంబర్ మాసంలో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. పొగమంచులో శ్రీకాళహస్తి కప్ప బడింది. ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనబడలేదు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన పిడిఎఫ్ నేత బొర్రా గోపీమూర్తి

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పీడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన శనివారం తన పదవికి బొర్రా గోపీమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. వెలగపూడిలోని రాష్ట్ర అసెంబ్లీ భవన ప్రాంగణంలో శనివారం జరిగిన కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం బొర్రా గోపీమూర్తికి మండలి ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపి, శాసన మండలికి సంబంధించిన నియమ, నిబంధనలు, కార్యకలాపాల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ బొర్రా గోపీమూర్తికి మండలి తరపున ఛైర్మన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆపై శాసన మండలికి సంబంధించిన నియమ, నిబంధనలు, కార్యకలాపాల పత్రాలను ఎమ్మెల్సీకి ఛైర్మన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) ఎమ్మెల్సీలు కె.ఎస్. లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఉపాధ్యాయులు, నూతన ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులు, అసెంబ్లీ సిబ్బంది హాజరయ్యారు. పీడీఎఫ్ పక్షాన శాసన మండలిలో ఉపాధ్యాయ.ప్రజల సమస్యలతో పాటు ప్రశ్నిస్తామన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో ప్రభుత్వంపై వత్తిడి చేస్తామన్నారు, ఈనెల 5న జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా గోపీమూర్తి బరిలో నిలిచి విజయం సాధించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి గతంలో షేక్ షాబ్జి ఎమ్మెల్సీ ఉపాధ్యాయ కోటాలో ఉన్నారు. ఎమ్మెల్సీగా 2021 మార్చి 17న గెలిచిన షేక్ సాబ్జీ.. గతేడాది డిసెంబర్ 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఈ ఉపఎన్నిక అనివార్య మైంది. డిసెంబర్ 5న ఎన్నికల జరుగగా..డిసెంబర్ 9న కౌంటింగ్ జరిగింది. కాకినాడ, తూర్పుగోదావరి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలతో కూడిన ఈ నియోజకవర్గంలో మొత్తం 16,737 మంది ఓటర్లు ఉండగా.. 15,494 ఓట్లు పోలయ్యాయి. గోపీ మూర్తి 9,165 ఓట్లు సాధించగా.. ఎస్టీయూకు చెందిన స్వతంత్ర అభ్యర్థి గంధం నారాయణరావుకు 5,259 ఓట్లు దక్కాయి. దీంతో గోపీ మూర్తి 3906 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అలాగే స్వతంత్రులుగా బరిలోకి దిగిన మరో ముగ్గురు అభ్యర్థుల్లో పులుగు దీపికకు 102 ఓట్లు, నామన వెంకటలక్ష్మికి 81, డాక్టర్ కవల నాగేశ్వరరావుకు 73 ఓట్లు దక్కాయి. 814 ఓట్లు చెల్లుబాటు కాలేదు. అయితే కాకినాడ జేఎన్‌టీయూలో కౌంటింగ్ ప్రారంభవగా.. తొలి ప్రాధాన్యత ఓటులోనే ఫలితం తేలిపోయింది. పోలైన 15490 ఓట్లలో మూర్తికి 8,929 తొలి ప్రాధాన్యతా ఓట్లు లభించాయి.



# వైకుంఠ ఏకాదశిన 'మాజీ'లకు ద్వారదర్శనం 'నో'!

### - టిక్కెట్, టోకెన్లు ఉంటేనే ఆ పదిరోజులు దర్శనాలు

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి(జనవరి 10)రోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉండవని టిటిడి సంచలన ప్రకటన చేసింది. అయితే వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామని తెలిపింది. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శనాలు ఉండవని, ఆ పదిరోజులకు సంబంధించి వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించబడుతుందని వెల్లడించారు. జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు. అన్ని ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దుచేసింది. ఆ పదిరోజులు దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు. అయితే వైకుంఠ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. ఇందుకు సంబంధించి టిటిడి అధికారులు పూర్తి కసరత్తు మొదలుపెట్టారు. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా జనవరి 10వతేదీ, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా 11వతేదీ నిర్ణయించారు. శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వారం రానున్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. రానున్న ఏడాదిలో కూడా పదిరోజులుపాటు వైకుంఠద్వారం తెరచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కార్యాచరణ రూపొందించుకుని ప్రస్తుతం ఏర్పాట్లు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఆర్థిక స్థోమత లేని పేదలు ఎందరో తమ కన్న బిడ్డల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యనే ఆధారమని భావించి సంక్షేమ హాస్టళ్లు,గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తారు. ప్రభుత్వమైతే, పేద విద్యార్థులకు మంచివిద్య అందించడానికి అండగా ఉంటూ ఉచితవిద్య, వసతి భోజనం అందిస్తూ వారివిద్యా వికాసానికి తోడ్పాటును, బాల బాలికలకు కార్పొరేట్ స్థాయివిద్యనూ అందిస్తున్నామని చెబుతున్నారు. కానీ ఆ మాటలు ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. హాస్టల్లో విద్యార్థులకు అన్నంలో పురుగులు రావడం, ఆహారం కల్తీ జరగడం, ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల అస్వస్థత, హాస్టల్లోకి విష,వన్యప్రాణులు రాక భయాందోళనలు,చివరకు రాజకీయాలతోనేడు సంక్షేమ గురుకులాలు,హాస్టళ్లు కొట్టుమిట్టాడుతున్నాయి. హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించకపోతే హాస్టల్ అంటే ఢడేల్ అనే పరిస్థితి ఉంది. హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ సమస్యలు రావడానికిప్రధాన కారణం ప్రభుత్వాలు మెస్‌చార్జీలు పెంచకపోవడం, ఒకవేళ నాలుగైదేళ్లకు పెంచినా అరకొరగా పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచకపోవడం, మరోపక్క అవినీతికి పాల్పడడం వంటి చోటు చేసుకుంటున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు మాత్రంకొండెక్కాయి.మెనూ ప్రకారం భోజనం ఉంటుంది.కానీ వండే వంటలకు సంబంధించి కొన్నినాసిరకం వస్తువుల వినియోగిస్తున్నారు. కూరగాయలు కుళ్లిపోయి రావడం జరుగుతోంది. మౌలిక సదుపాయాల కల్పన విషయంలో కూడా అధికారులు, పాలకులు నిర్లక్ష్యంచేయడంవల్ల విద్యార్థులుఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. గదుల్లో ఫ్యాన్లు, సరిపడ లైట్లుకూడా లేవు. పురుగులు, అపరి శుభ్రంగా మారిన టాయిలెట్లతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి వాటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. మంచిసలహాలు,సూచనలుఇవ్వాల్సినప్రతిపక్షాలు గురుకులాలు, హాస్టళ్లను

# సంక్షేమ గురుకులాలను పట్టించుకునేదెవరు?

సిహెచ్ వి వి రఘుబాబు

తెలంగాణలో సంక్షేమ గురుకుల పాఠశాలలు, హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయి. మౌలిక సదుపాయాలు లేక, ఆలనా పాలన లేక హాస్టళ్లు అస్తవ్యస్తంగా మారి విద్యార్థుల పాలిట శాపాలుగా పరిణమిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలు దాదాపు 1000కి పైగా ఉండగా ఇందులో ఐదు సొసైటీల విద్యార్థులు మూడు లక్షల పైననే ఉన్నారు. గత కొన్నేళ్లుగా పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం, 500లకు పైగా మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, సంక్షేమ హాస్టళ్ల అధ్వాన్న పరిస్థితికి అద్దం పడుతుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, సమీకృత సంక్షేమ హాస్టళ్లు 2000 పైన ఉన్నాయి. ఇందులో పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు 497, ప్రీమెట్రిక్ హాస్టళ్లు 1523 ఉన్నాయి. అన్నిహాస్టళ్లలో కలిపి 3 లక్షల 50 వేలకు పైబడి విద్యార్థులు ఉంటున్నారు.వాస్తవానికి వేసవిసెలవుల్లో దాదాపు నెలన్నర పాటు వసతి గృహాలన్నీ మూసి ఉన్నా తిరిగి తెరిచే నాటికి వాటిని చక్కదిద్దాల్సిన సంక్షేమశాఖలు ఏమాత్రం పట్టించుకోకపోవడం సమస్యగా మారింది. ప్రధానంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, సాధారణ గురుకులాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించింది. అపరిశుభ్ర వాతావరణం, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు లేకపోవడం,వాతావరణ మార్పులు, నాసిరకం, అపరిశుభ్ర ఆహారంతో ఫుట్ పాయిజనింగ్, జ్వరాలు, వ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చే మెస్ చార్జీలతో కనీస ప్రమాణాల మేరకు పౌష్టికాహారం పెట్టే పరిస్థితి లేకుండాపోతోంది.చాలామంది విద్యార్థుల్లో రక్తహీనత సమస్య తలెత్తుతోంది. అనారోగ్యానికి గురయ్యే విద్యార్థుల చికిత్సకు వెల్‌నెస్ గదులు ఏర్పాటు కాలేదు. పలు గురుకులాల్లో ప్రాథమిక వైద్యం కూడా అందడం లేదు. ఎస్సీ, ఎస్టీ గురుకుల విద్యార్థులకు అనారోగ్య సమస్యలొస్తే వెంటనే సహాయం, సూచనలు చేసేందుకు ఏర్పాటైన పనేషియా హెల్త్ కమాండ్ సెంటర్ ఏడాది కాలంగా పనిచేయడం లేదు. కొత్త కేంద్రం ఏర్పాటు కూడా నత్తనడకగా సాగుతోంది. యేటా ఒక్కో గురుకులంలో దాదాపు 6వేలమంది వరకూ జ్వరాల బారిన పడుతున్నారు. మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా వందలాది సంఖ్యలోహాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఒకే భవనంలో రెండు మూడు హాస్టళ్లు ఉన్న పరిస్థితి. కొన్ని పక్కా హాస్టల్స్ శిథిలావస్థకు చేరుకోవడం, పెచ్చులూడిపోవడం, చుట్టూ ప్రహరీ లేకపోవడంతో సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులు బాధలు భరించలేక సమస్యల పరిష్కారం కోసం నేడు రోడ్డు ఎక్కి తీవ్ర ఆగ్రహ నిరసనలు తెలియజేస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వాలు సంక్షేమ హాస్టళ్లు,



గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి, నిధులు కేటాయించి, ఎప్పటికప్పుడు మెస్‌చార్జీలు పెంచి, సొంత భవనాలు నిర్మించి ఉంటే ఉంటే విద్యార్థులకు ఇన్ని ఇబ్బందులు ఉండకపోవు. ప్రధానంగా పేద పిల్లలకు వసతికల్పించే సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, అనూహ్యంగా ప్రాణాలు కోల్పోవడం కలకలం సృష్టిస్తుంది. గత ప్రభుత్వపాలనలో42మంది గురుకుల విద్యార్థులుపాముకాట్లు, ఇతర వాటితో మరణించినా, ప్రస్తుత ప్రభుత్వ హాయంలో 36మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం, 500లకు పైగా మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం సంక్షేమ హాస్టళ్ల అధ్వాన్న పరిస్థితికి అద్దంపడుతుంది. అందులో ఇద్దరు విద్యార్థులు జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలోమృతి చెందారు. సూర్యాపేట బీసీ గురుకులంలో జులై 16న ఐదో తరగతి బాలికకు జ్వరం వచ్చింది. పరిస్థితి విషమించడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆ బాలిక చనిపోయింది. ములుగు ఎస్సీ గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థిని అగస్టు 9న భవనం పైనుంచి దూకి ఆత్మ హత్యా యత్నానికి పాల్పడింది. జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ గురుకుల కళాశాలలో 15రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు తీవ్ర అస్వస్థతతో చనిపోగా, మరోనలుగురు అస్వస్థతకు గురైయారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో 12మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీటిని గుర్తించిన గురుకుల సిబ్బంది హుటాహుటిన వారిని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. భువనగిరి జిల్లా గురుకుల పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్న ప్రశాంత్ (13)అనే విద్యార్థి మరణించడం సంచలనంఅయింది. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో అక్టోబరు 31వ తేదీ దీపావళి రోజున ఫుడ్ పాయిజన్ జరిగింది. మొదట 30 మంది విద్యార్థినులు తదుపరి మరో రెండు రోజుల్లో ఇంకో 30 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతలకు గురయ్యారు. ఇద్దరు విద్యార్థుల మృతికి కారణమైన పెద్దాపూర్ గురుకులంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం ఉన్నప్పటికి కనీస సౌకర్యాలు లేక పిల్లలు పట్టించుకునే వారు కానరాక దుర్భర పరిస్థితిల్లో పిల్లలు చదువుకునే దుస్థితినెలకొంది. 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గురుకులం అపరిశుభ్రమైన వాతావరణంలో బెడ్స్ లేక నేలపై బుక్కులు, నిత్యావసర వస్తువుల మధ్యన కాలం వెల్లదీసే పరిస్థితులు నెలకొన్నాయి. కరెంట్ ఉన్నా ప్యాన్‌లుండవు. డైనింగ్ హాల్ ఉన్నా మెను ప్రకారం భోజనం పెట్టరు. గ్రౌండ్ ఉన్నా ఆడుకునేలా పరిసరాలు అనుకూలంగా లేని పరిస్థితులు ఉన్నాయి.ఇదే పరిస్థితులు రాష్ట్రంలోని వందలాది గురుకులాలు,హాస్టళ్లలో ఇదే దుస్థితి నెలకొంది. రాష్ట్రంలోని పలు గురుకులాల్లో అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేకపోవడం, పారిశుధ్య లోపాలు తదిర కారణాలతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మరోపక్క రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ గురుకులాలకు అక్టోబరులో తాళాలు పడ్డాయి. అద్దె చెల్లించలేదని గురుకులాలకు భవనాల యజమానులు తాళలు వేశారు. తొమ్మిది నెలలుగా సంక్షేమ శాఖల అధికారులు అద్దె చెల్లించనందుకు గాను నిరసనగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలు, వసతి గృహాల విధులకు అంతరాయం కలిగించారు. దీంతో దసరా సెలవుల తర్వాత స్కూళ్లకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు బయట పడిగాపులు కాయల్సి వచ్చింది. భూపాలపల్లి, హుజూర్‌నగర్, భువనగిరి, వరంగల్, తాండూరు, బెల్లంపల్లి, తుంగతుర్తి తదితర ప్రాంతాల్లోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలు, వసతి గృహాలకు తాళాలు వేసి అద్దె చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇక రాష్ట్రంలోని గురుకుల సొసైటీలన్నింటికీ ఇటీవల ప్రభుత్వం ఖరారు చేసిన పని వేళలు జైలు మాన్యువల్ కన్నా దారుణంగా ఉన్నాయి. జైల్లో ఖైదీలకు వర్తింపజేసేట్టు విద్యార్థులకు టైం టేబుల్ అమలు చేయటం వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయం 5 గంటలకే నిద్రలేపి రాత్రి 9 గంటల వరకు విశ్రాంతి లేకుండా, వ్యక్తిగత సమయం ఇవ్వకుండా చేయటంతో విద్యార్థులు అలసిపోతున్నారు. దాంతో తరగతి గదుల్లో క్లాసులు జరుగుతుండగానే నిద్ర వచ్చేస్తున్నది. అటు పాఠాలు కూడా బుర్రకు ఎక్కడం లేదు. ప్రభుత్వం మార్చిన పనివేళలతో విద్యార్థులు విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు సమస్యలతో సతమతమవుతుంటే మొన్నటివరకు ప్రభుత్వాన్ని నడిపి ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ ఆద్యాయన కమిటీ వేసింది.పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఇటీవల ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కమిటీ వేశారు. నాలుగైదు రోజుల్లో 20 నుంచి 30 సంక్షేమ హాస్టళ్లు గురుకుల పాఠశాలను కమిటీ సందర్శించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని బిఆర్ఎస్ ప్రకటించింది. ఇదే సమయంలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్షమే ఇందుకు కార ణమని కౌంటర్ ఎటాక్ ఇస్తోంది. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌కు ప్రతిపక్షమే వ్యూహాత్మకంగా ప్లాన్ చేసిందని ఆరోపణలు చేస్తోంది. ఈ సంఘటనల్లో ప్రవీణ్‌కుమార్ పాత్రపై విమర్శలు ఎక్కువపెడుతోంది. ఇలా అధికార, ప్రతిపక్షాలు గురుకులాలు, హాస్టళ్లలోని అసలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేయకుండా ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ రాజకీయాలకు పాల్పడటం సరికాదు. ●

# కొత్త దారి చూపు

పశ్చిమ బెంగాల్

ఎ.వి.వి ప్రసాద్

ఏ ముహూర్తాన ' ఇండియా కూటమి' ప్రారంభమైనదో కానీ, మొదటి నుంచి బుడిబుడి అడుగులతోనే నడుస్తోంది. ఆ అడుగులు ఇప్పుడు మరింతగా తడబడుతున్నట్లుగా కనిపిస్తోంది. కూటమిలో తాజాగా సంభవిస్తున్న పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే దానిలోని పార్టీలన్నీచెరో పక్కకు లాగుతున్నట్లే అనిపిస్తుంది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించినంతగా సీట్లు సాధించకపోవడంతో ఇక ఆ పార్టీకి లేచే సత్తాలేదనే అభిప్రాయానికి కూటమిలోని పార్టీలన్నీ వచ్చినట్లుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ నుంచి పగ్గాలు తప్పిస్తే అవి ఎవరి చేతికివ్వాలనే మీమాంస అందరిలో అధికమవుతోంది. కొందరు ఇప్పటికే వేలును మమతా బెనర్జీవైపు చూపడం ఆరంభించారు. 'నాయకత్వం' అనేసరికి ఆమెలోనూ ఆశలు చిగురిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు 'ఒకవేళ ఇండియా కూటమి అధికారంలోకి వచ్చినా మేము ప్రభుత్వంలో చేరకుండా బయటి నుంచే మద్దతు ఇస్తా'మన్న మమత ఓ నలుగురు సీనియర్ నేతలు తనకు మద్దతు పలికేసరికి ప్లేటుమార్చి 'కూటమి నాయకత్వం స్వీకరించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు' అంటూ ప్రకటించారు.పశ్చిమ బెంగాల్‌లోటిఎంసి ప్రభుత్వం దృఢంగా ఉన్నట్లే తమిళనాడులోని డిఎంకె కూడా అంతే దృఢత్వంతో ఉంది. నిజానికి కాంగ్రెస్ కూడా కొన్నిచోట్ల మంచి ఫలితాలే సాధించింది. ప్రియాంక గాంధీ ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చి వయనాడ్ నుండి ఘనవిజయం సాధించడంతో ఆ పార్టీ మరింత జోష్‌తో కనిపిస్తోంది. ఈ పరిస్థితిలో కూటమి నాయకత్వం నుంచి కాంగ్రెస్‌ను తప్పించి మరోపార్టీకి అప్పగించాలని కొందరు నేతలుభావించడంతో వ్యూహరచన సక్రమంగానే ఉన్నదా? అనే అనుమానం కూడా వినిపిస్తోంది. కూటమిలోని మరో ప్రధాన పార్టీ అయిన ఆప్ మొదటి నుంచి అంటీముట్టకుండా కొనసాగుతోంది. మరో రెండు నెలల్లో జరగనున్న ఢిల్లీ ఎన్నికల్లో తాను ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రకటించడమేగాక,ఇప్పటికే రెండు జాబితాలను కూడా విడుదల చేసింది. ఒంటరిగా పోటీచేయాలనే అభిప్రాయం కూటమిలోని మరికొన్ని పార్టీలకు కూడా ఉంది.

నెలన్నర క్రితం జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ అతి తక్కువ ఫలితాలు సాధించడం ఇప్పుడా పార్టీకి జీవన్మరణ సమస్యగా మారింది. అక్కడి 'అఘాడి' కూటమిలోని ఉద్ధవ్ శివసేనకు 20సీట్లురాగా, కాంగ్రెస్‌కు 16మాత్రమేవచ్చాయి. అదే సమయంలో షిండే శివసేనకు 57 సీట్లు లభించాయి. ఈ అంకెలప్రకారం చూస్తే కాంగ్రెస్ పరిస్థితి ఎంత బలహీనంగా మారింతో అర్థమవుతుంది. కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటుకు వెళ్లకపోతే తమకు మరిన్ని సీట్లు లభించేవని ఉద్ధవ్ శివసేన ప్రకటించిందంటే ప్రాంతీయంగా కూడా కాంగ్రెస్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటున్నదో అర్థమవుతుంది. మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదా కూడా ఈ రెండు పార్టీలు సాధించలేకపోయాయి. మొత్తం 288 అసెంబ్లీ సీట్లలో 10 శాతం అంటే 29 సీట్లు వస్తేనే ప్రతిపక్ష హోదా దక్కుతుంది. కానీ కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేనకు వేర్వేరుగా అన్ని సీట్లు రాకపోవడంతో ప్రతిపక్ష నాయకత్వం ఆ రెండుపార్టీలకు కూడా లభించని పరిస్థితి ఏర్పడింది. అందుకే కాంగ్రెస్‌తో చేయి కలపడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదనే అభిప్రాయానికి శివసేన వచ్చినట్లుగాకనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్రలో కాంగ్రెస్ సారథ్యంలోని మహావికాస్ అఘాడీ (ఎంవిఎస్)నుంచి వైదొలగుతున్నట్లు సమాజ్‌వాది పార్టీప్రకటిచింది. గతవారం సంభవించిన ఈపరిణామంతో ఇండియా కూటమి గొంతులో పచ్చివెలక్కాయ పడినట్లయింది. అదానీ వ్యవహారంపై పార్లమెంటులో చర్చకు ఇండియా కూటమి చేస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో సమాజ్‌వాది, తృణమూల్ కాంగ్రెస్ పాల్గొనడం లేదు. మరికొన్ని అంశాల్లో కూడా భాగస్వాముల మధ్య ఏకాభిప్రాయం కనిపించడం లేదు. 2023 జూన్‌లో 17 పార్టీలతో ఇండియా కూటమి ఏర్పాటైంది. బిజెపిని వ్యతిరేకించడమే ఏకసూత్ర ప్రణాళికతో ఈ పక్షాలన్నీ కలిసినా, మళ్లీ ఏపార్టీ విధానం ఆ పార్టీకి ఉంది. వాటిలో కొన్ని పార్టీలు సందర్భానుగుణంగా వ్యవహరిస్తూ అవసరమైతే ప్రభుత్వానికిపరోక్ష మద్దతుఇచ్చిన సందర్భాలుకూడా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో కూటమిలోని అన్ని పార్టీలను ఒకే తరహాలో కూడగట్టుకొని వెళ్లడం కాంగ్రెస్‌కు కూడా కష్టంగానే ఉంది.కాంగ్రెస్‌అధ్యక్షతతోపాటు కూటమికి చైర్‌పర్సన్‌గా ఉన్న మల్లికార్జున్ ఖర్గే ఇటీవల ఈతలనొప్పితో సతమతమవుతూ కూటమి నాయకత్వం తీసుకోవలసిందిగా రాహుల్ గాంధీని కోరినట్లు తెలుస్తోంది. కానీ రాహుల్ అందుకు ముందుకు వస్తే, ఆయన కంటె తామే అధికులమనే అభిప్రాయంతో మమత వంటి నేతలు కనిపిస్తున్నారు.అందుకే కూటమినాయకత్వం స్వీకరించడానికి తాను సిద్ధమేనంటూ గతవారం మమత ఒక ప్రకటన చేసి సంచలనం సృష్టించారు. కూటమి ఏర్పాటులో తొలుత ప్రధాన పాత్ర వహించిన జెడి(యు) అధినేత, బీహార్ సిఎం నితీశ్‌కుమార్ తర్వాత బిజెపిలో చేరిపోవడంతో కాంగ్రెస్ తర్వాత కూటమిలోని పెద్ద పార్టీలుగా టిఎంసి, డిఎంకెలు నిలిచాయి. జాతీయ స్థాయి నాయకురాలిగా చెలామణి కావాలనే కాంక్ష అమితంగానే ఉన్న మమత ఇదే అవకాశంగా ముందుకు రావడంతో కాంగ్రెస్ పరిస్థితి డోలాయమానంగా తయారైంది. ఉద్ధవ్ శివసేన, శరద్‌పవార్, సమాజ్‌వాది పార్టీలు బహిరంగంగానే మమతకు మద్దతు ప్రకటించడంతో ఇక నాయకత్వ మార్పు తప్పదనే అంతాభావిస్తున్నారు. తాజాగా లాలూ యాదవ్ నాయకత్వంలో ఆర్‌జెడి కూడా మమతకే జై కొడుతోంది. నిజానికి లాలూ రాహుల గాంధీకి, కాంగ్రెస్‌కు చాలా సన్నిహితుడైనా ఇప్పుడిలా ఆయన కూడా ప్లేటు మార్చడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ పరిస్థితిలో అన్ని పార్టీలు ఒక్కొ క్కటిగా దూరమవడాన్ని కాంగ్రెస్ సీరియస్‌గా తీసుకొనకపోతే చివరికి పూర్తి ఒంటరిగా మిగలవలసి వస్తుంది. ●



మమతా బెనర్జీ


దక్షిణకొరియా

ఆసియా ఖండంలోని రెండు కీలక ద్వీపకల్పదేశాలు ఎప్పుడూ ఉప్పు నిప్పుగా కొనసాగుతుంటాయన్నది తెలిసిందే.ఆ రెండుదేశాలు ఒకప్పుడు అంటే 1945కి ముందు ఒకే దేశంగా ఉన్నప్పటికీ ఆ తర్వాత రెండుగా చీలిపోయాయి. ఒకదేశానికి నియంత అధ్యక్షుడుగా కొనసాగుతుంటే మరో దేశానికి నిత్యం పదవీ గండం, అభిశంసన తీర్మానాలతో కొనసాగే అధ్యక్షులు ఉన్నారు. అవే ఉత్తరకొరియా, దక్షిణకొరియా దేశాలు.తూర్పు ఆసియా దేశాలుగా పేరున్న ఈ రెండు దేశాల్లో దక్షిణకొరియా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. అదేమిటంటే ఆ దేశ అధ్యక్షుడు యూన్‌సక్ ఇయోల్‌పై రెండుసార్లు పదవీచ్యుతి అభిశంసన తీర్మానాలు. హఠాత్తుగా మార్షల్‌లాను విధించిన మూన్‌సుక్ 24 గంటలు గడవకముందే ఉపసంహరించుకున్నారు.అధికారంలోని పీపుల్స్‌పవర్ పార్టీకి పార్లమెంటులో మెజార్టీ లేకపోవడం, దిగువసభలో డెమొక్రటిక్‌పార్టీకే ఆధిక్యత ఎక్కువ ఉండటంతో పాలనపై పట్టుసాగించాలనుకున్న యూన్‌సుక్‌కు వీలుకాలేదు. చివరకు దేశప్రజలకు క్షమాపణలు చెప్పి మార్షల్‌లాను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది. సైనిక పాలన విధించడానికి ప్రధానంగా యూన్‌సుక్ ఇయోల్ దేశంలోని ప్రతిపక్షాలు ఉత్తరకొరియా కిమ్‌జాంగ్ ఉన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తు న్నాయని, దేశభద్రతకు ముప్పువాటిల్లనున్నదన్న వాదనతో సైనిక చట్టాలను అమలుకు తెచ్చారు. దేశ పార్లమెంటులో వీగిపోవడంతో వెనక్కుతగ్గాల్సి వచ్చింది. అసలు దక్షిణకొరియాలో పాలకులు అందరూ ఏదో విధంగా పదవీగండం తెచ్చుకున్నవారే. క్రూరత్వం కొంత, కుంభకోణాలు మరికొన్ని అధ్యక్షులను పదవీచ్యుతికి గురిచేసాయి. 2013 నుంచి అధ్యక్షస్థానంలో ఉన్న పార్క్ గ్యూన్ హై పదవీచ్యుతికి గురయ్యారు. రాజ్యాంగఅత్యున్నత కోర్టు ఆమెను పదవినుంచి దిగిపోవాలని, పదవికి అనర్హురాలని, జైలు శిక్ష విధించింది. మాజీ నియంత పార్క్‌చంగ్‌హీ కుమార్తె అయినగున్‌హై శాంసంగ్‌తోపాటు మరికొన్ని కార్పొరేట్ సంస్థల నుంచి మిలియన్ల డాలర్ల ముడుపులు స్వీకరించారన్నది ప్రధాన అభియోగం. రహస్యపత్రాలను బహిర్గతం చేయడం, ఏకపక్షంగా వ్యవహరించడం వ్యతిరేకించినవారిని డిస్మి స్ చేయడం,

# అధ్యక్షులకు పదవీగండం ఆనవాయితీ!

గన్ని మోహన్

కొన్ని కీలకపాలసీలను బ్లాక్‌లిస్ట్‌లోపెట్టడం వంటి చర్యలతో ఆమె జైలుశిక్షకుతలొగ్గాల్సి వచ్చింది. 20ఏళ్ల జైలు,భారీ జరిమానాలు కూడా కోర్టు విధించింది. ఆ తర్వాత అధ్యక్షుడుగా వచ్చిన మూన్‌జాయ్ ఇన్‌ఆమెకు క్షమాభిక్ష ప్రసాదించడంతో జైలుజీవితం నుంచి విముక్తిపొందారు.ప్రస్తుత అధ్యక్షుడు మూన్‌సుక్ ఇయోల్ సియోల్ ఆనాడు ప్రాసిక్యూటర్‌గా వ్యవహరించారు.పార్క్‌గ్యూన్‌హై విడుదలలో కీలక పాత్ర పోషించారు. అంతకు ముందు లీమ్యూంగ్ బాక్ 2018లో 15ఏళ్ల జైలు శిక్షకు గురయ్యారు. కేవలం అవినీతి ఆరోపణల పైనే ఆయన జైలుకు పోయారు. శాంసంగ్ నుంచి భారీ ముడుపులు స్వీకరించినందుకే ఆయనకు జైలుశిక్షపడింది. అప్పటి ఛైర్మన్ లీకున్‌హీ కూడా పన్నుల ఎగవేతకు సంబంధించి జైలుశిక్ష అనుభవించారు. ఇక మాజీ అధ్యక్షుడు మ్యూంగ్‌బాక్‌ను ప్రస్తుత అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్ 2022లో క్షమాభిక్ష ప్రసాదించారు.రోహ్‌మ్యూహ్యూన్ 2008లో తనకుతానుగానే ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన భార్యకు ఒకకార్పొరేట్ పాదరక్షలకంపెనీ యజమాని మిలియన్ డాలర్ల లంచం ఇచ్చారన్న అభియోగం ఆయనపై రుజువైంది. ఆయన మేనకోడళ్లలో ఒకరి భర్తకు ఐదు మిలియన్ డాలర్లు ముడుపులు ఇచ్చారన్నది ప్రధాన ఆరోపణ.ఇక 1987లోఅయితే మిలిటరీ స్ట్రాంగ్‌మాన్‌గా ప్రసిద్ధి పొందిన చెన్‌దూహ్వాన్ తనంత తానుగానే పదవి నుంచి దిగిపోయారు.భారీఎత్తున నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తడం, ఆయన నియంతృత్వంపై వ్యతిరేక ఉద్యమం పతాకస్థాయికి రావడంతో పదవి నుంచి వైదొలిగారు.తన అనుయాయుడు రోహ్‌తే వూకు పదవిని అప్పగించారు. 1979లో మిలిటరీ తిరుగుబాటుతో అధికారంలోకి వచ్చి పాలించిన వీరిద్దరికీ కూడా జైలుశిక్ష తప్పలేదు. 1996లోవీరిద్దరికీ అవినీతి,ఆశ్రితపక్షపాతం అభియోగాలపై జైలుశిక్ష విధించారు. వీరిలో రోహ్‌తే వూకు 22.5 ఏళ్లజైలు శిక్షపడింది.ఆ తర్వాత 17ఏళ్లకు తగ్గించారు.ఇకమిలిటరీ నియంతచన్‌కు మరణశిక్ష పడితే తర్వాత జీవితఖైదుగా మార్చారు. విచిత్రం ఏమిటంటే వీరిద్దరికీ కూడా 1998లో క్షమాభిక్ష ప్రసాదించారు.కేవలం రెండేళ్లు మాత్రమే జైలుశిక్ష పూర్తిచేసిన వీరికి అప్పటి ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించింది.ఇక 1979లో నియంతగా ఉన్న పార్క్ చంగ్‌హీని అదే ఏడాది అక్టోబరులో ఆయన సొంత గూఢచారి చీఫ్ హత్యచేసారు.ఒక ప్రైవేటు విందు కార్యక్రమంలో పాల్గొన్న పార్క్‌చంగ్‌ను వ్యూహాత్మకంగా స్పైచీఫ్ మట్టు బెట్టాడు. అప్పటి ఆర్మీ జనరల్స్ చన్‌దూహ్వాన్, రోహ్‌తేవూ ఇదేసాకుగా తీసుకుని డిసెంబరులో తిరుగుబాటుచేసి 1979లోఅధికారంలోకి వచ్చారు.దక్షిణకొరియా చరిత్రలోనియంత పార్క్ చంగ్ హీకి సుదీర్ఘ చరిత్రేఉంది.1961లో కూడా అప్పటి అధ్యక్షుడు యూన్‌పోసన్‌ను ఆనాడు ఆర్మీఅధికారిగా ఉన్న పార్క్‌చంగ్‌హీ తిరుగుబాటుతో కూల్చివేసారు. ఆ తర్వాత 1963లో జరిగిన ఎన్నికల్లో గెలిచి అధికారం కైవసంచేసుకున్నాడు. ఇక దక్షిణకొరియా మొట్టమొదటి అధ్యక్షుడి పరిస్థితి అయితే మరీవిచిత్రం. 1948లో సైంగ్‌మాన్‌రీ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 1960లో ఉవ్వెత్తున ఎగిసిపడిన విద్యార్థి ఉద్యమంతో ఆయన పదవినుంచి దిగిపోవాల్సి వచ్చింది. పదవినుంచి దిగిపోయి తన ప్రాణాలను కాపాడుకునేందుకు సైంగహమాన్‌రీ హవాయీ దీవులకు వెళ్లిపోయాడు. అక్కడ నివసిస్తూనే 1965లో చనిపోయాడు. ఇపుడు యూన్‌సుక్ ఇయోల్ కూడా రెండోసారి పదవీచ్యుతి అభిశంసన తీర్మానం ఎదుర్కొంటున్నారు. అదే జరిగితే ఆయన కూడా గద్దెదిగిపోవాల్సిందే. ప్రతిపక్షం పట్టులో ఉంటే ఎంత వ్యూహాలుపన్నినా అవన్నీ కూడా తేలిపోతాయనడానికి యూన్‌సుక్ ఇయోల్‌ను ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. ●



యూన్‌సుక్ ఇయోల్

# మహిళల సాధికారతే రాష్ట్రాభివృద్ధికి బాట

బంద్రు శోభారాణి

స్త్రీలు అన్ని రంగాల్లో సాధికారత సాధిస్తేనే సమాజం అభివృద్ధి సాధిస్తుంది. దాని వలన మెరుగైన జీవనోపాధి, కుటుంబ శ్రేయస్సు సాకారమవుతాయి. దీనికోసం మహిళలకు వృత్తి ఉపాధుల్లో పెద్దఎత్తున శిక్షణనిచ్చి ప్రోత్సహించాలి.ఆర్థిక కార్యకలాపాల్లో వారు పాలుపంచుకొనేలా మరిన్ని కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలి. ఇంటికే పరిమితమైన మహిళలను బయటకుతెచ్చి వ్యాపారరంగంలో అవకాశాలు కల్పించటం ద్వారా దేశ ఆర్థికపురోగతికి సాధ్యమవుతుంది. దానిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకోవటానికి విస్తృత కార్యక్రమాలను అందుబాటులోకి తెచ్చింది. ఈసంవత్సర కాలంలో మహిళాభివృద్ధి కోసం లెక్కలేనన్ని కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలులోకి తెచ్చారు. మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తిపేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని సుమారు 64లక్షల మంది స్వయం సహాయక బృందాల సభ్యులకు మరిన్నిబాధ్యతలు అప్పగించి వారికి ఆర్థికంగా చేయూతను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో దాదాపు 1050మీ సేవా కేంద్రాలు, ఆధార్ కేంద్రాల అవసరం ఉన్నదని అధికారులు గుర్తించారు. వీటిని మహిళా సంఘాలకు ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మహిళల శక్తి సామర్థ్యాలను వెలికితీసి వ్యాపారాలు స్థాపింపచేసి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేటట్లు చేయడం కోసమే మహిళా శక్తి ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. వచ్చే ఐదేళ్లలో మహిళా సంఘాల సభ్యుల సంఖ్యను 64లక్షల నుంచి కోటి వరకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వ సహకారంతో బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా లక్షకోట్లరుణాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో ఏటా 5వేల గ్రామ సంఘాలకు రూ.కోటి చొప్పున రూ. 5వేల కోట్ల లోన్లు ఇవ్వనున్నారు. వీటితోపాటు బ్యాంకుల నుంచి వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నారు. అలాగే మహిళా సంస్థలు తయారు చేస్తున్న వస్తువులను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, బిగ్‌బాస్కెట్ లాంటి ఈ కామర్స్ సైట్లలో అందుబాటులో ఉంచుతారు. ట్రేడ్‌ఎగ్జిబిషన్‌లలో సైతం పాల్గొనేలా ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్రంలో 151మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటుచేయాలనిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మొదటగా మహిళాశక్తి క్యాంటీన్‌ను సచివాలయంలో ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్లలో మహిళలు తయారుచేసిన అనేక వంటలను విక్రయిస్తున్నారు. ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేవారికి ఆహారపదార్థాల తయారీ, శుచీ శుభ్రతపై గ్రామీణాభివృద్ధిపై అధికారులు శిక్షణను ఇప్పించారు. కేరళలో కుదుంబశ్రీ, నిదమ్ హైదరాబాద్ సంస్థలకు తీసుకువెళ్లి అత్యాధునిక పద్ధతుల్లో ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, ప్యాకింగ్ వంటి అంశాలపై శిక్షణను ఇప్పించారు. మహిళ సంఘాలతో పిండివంటలు తయారు చేయించారు. యంత్రాలతో మిఠాయిలు, కారప్పూస తయారీపై అవగాహన కల్పించారు. ఈ క్యాంటీన్లు రాష్ట్ర సచివాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, ఆసుపత్రులు, జిల్లాకోర్టులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, పారిశ్రామిక వాడలు,ఆర్టీసీ బస్టాండ్లలో ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకైన రూ.25లక్షల పెట్టుబడిలో 10శాతం పెట్టుబడిమాత్రమే లబ్ధిదారులు సమకూర్చుకోవాలి. మిగిలిన 90శాతంలో 70 శాతం బ్యాంకు రుణం,20శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వనున్నాయి. తెలంగాణలో మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ (ఈవెంట్ మేనేజ్‌మెంట్) బాధ్యతలను మహిళ స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా సంఘాల వారికిప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, సభలు, సమావేశాల నిర్వహణ బాధ్యతలను అప్పగించాలని నిర్ణయించింది.వీరికి స్టేజ్ అలంకరణ, ఆతిథ్యం, స్క్రీన్‌లు, సౌండ్ బాక్సులు, వీడియోగ్రఫీ,ఫోటోగ్రఫీ, కేటరింగ్ తదితర అంశాలలో నిపుణులు శిక్షణనిస్తారు. అనంతరం అవసరమైన సామాగ్రి సమకూర్చుకునేందుకు రూ.15 లక్షల వరకు సాయం అందిస్తారు. ఇవేగాక, రాష్ట్రంలోని



4.32లక్షల సంఘాల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ని తయారు చేశారు. శాశ్వత ప్రాతిపదికన మహిళ సంఘాలకు నిరంతరం ఆదాయం సమకూరేలా పథకాలను రూపొందించారు. ఈ ఏడాది స్కూల్ యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను ఈ మహిళ సంఘాలకే అప్పగించారు. వీరు మొత్తం 63,44,985 జతల స్కూల్ యూనిఫామ్‌లు స్టిచ్చింగ్ చేసే బాధ్యతను ప్రభుత్వం వారికిఅప్పగించింది.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కుసుమ్ అనే పథకం కింద మహిళ సంఘాల ఆధ్వర్యంలో సోలార్ యూనిట్లను కూడా నడపనున్నారు. ఎకరం, రెండు ఎకరాల స్థలంలో కోటి, రెండు కోట్ల ఖర్చుతో సోలార్ యూనిట్లు స్థాపించనున్నారు. ఇక్కడ తయారయ్యే విద్యుత్‌ను పవర్‌గ్రిడ్‌కు అమ్ముతారు. తద్వారా వచ్చే ఆదాయంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నది ఈ పథకం ఉద్దేశం. నల్గొండ జిల్లాలోని దేవరకొండ, నాగార్జునసాగర్, నల్గొండలో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ప్లాన్‌చేస్తున్నారు. అదేవిధంగా మహిళ సంఘాల్లోని మహిళల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాలను, బ్యాంకు లింకేజ్ కిందపొందిన రుణాలపై 10లక్షల ప్రమాద బీమాను స్త్రీ నిధి ద్వారా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే ఫైనాన్షియల్ ఇయర్‌లో రూ.2520 కోట్లు లోన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందిరా జీవిత బీమాపథకం ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 63.86 లక్షల మంది మహిళా సభ్యులకు జీవిత బీమా సౌకర్యం కల్పించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులెవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి ఇందిరా జీవిత బీమాపథకం ద్వారా రూ.10లక్షలు అందించడం జరుగుతుంది.ఇందిరా మహిళాశక్తి పథకంలోభాగంగా, రుణబీమా పథకాన్ని 2024మార్చినెలలో ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. ఈ పథకంక్రింద సభ్యురాలు మరణించినపుడు ఆమె పేరున ఉన్న రుణాన్ని గరిష్టంగా రెండులక్షల రూపాయల వరకు మాఫీ చేయడం జరుగుతుంది. ఇందుకోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)కు 3.20 ఎకరాల భూమిలో ఏర్పాటు చేసిన 106 దుకాణాలతో కూడిన క్రెనెట్ బజారు కాంప్లెక్స్‌ను అప్పగించడం జరిగింది. స్వయం సహాయక మహిళలకు మహిళా శక్తి పథకం కింద పాడి పశువులు, దేశవాళి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు, పాడి ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు, సంచార చేపల విక్రయ కేంద్రాలను మంజూరు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాకు రూ.450కోట్లతో 500మంది మహిళాసమాఖ్యల సభ్యురాళ్లకు పాడి పశువుల యూనిట్లు ఇస్తారు.రూ.90వేల రుణసాయంతో ఒక్కోసభ్యురాలికి ఒకటి లేదా రెండు పాడి పశువులను కొనుగోలుచేసి ఇస్తారు.ఒక్కో జిల్లాలో రూ.3కోట్లతో 2వేలమందికి నాటుకోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు చేస్తారు. ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున రుణసాయం చేస్తారు. ప్రతిజిల్లాలో మండలానికి ఒకటి చొప్పున కోళ్లఫారాలు మంజూరుచేస్తారు. యూనిట్‌కు రూ.2.91లక్షల రుణంఇస్తారు. ఒక్కో మండల యూనిట్‌కు సంచార చేపల విక్రయకేంద్రాల కోసం రూ.10లక్షలచొప్పున మండలానికి ఒకటి ఇస్తారు. దీనికి కేంద్రప్రభుత్వ ప్రధాన మంత్రి మత్స్యసంపత్ యోజన కింద 60శాతం సబ్సిడీ లభిస్తుంది. గ్రూప్ సభ్యులను మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు డెయిరీసహకారరంగంలో మహిళలనుప్రోత్సహించేందుకు మధిర నియోజకవర్గంలో ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది. ఈ దశల్లో 40 వేల మంది స్వయం సహయక సభ్యులకు ఈ ప్రాజెక్టు కింద శిక్షణ ఇవ్వనున్నారు. మహాలక్ష్మి పథకం లో భాగంగా ఆర్టీసీలఉచిత ప్రయాణంతో రూ.3,747కోట్లమొత్తాన్నిమహిళలు ఆదాచేసుకున్నారు. 44,10,816 కుటుంబాలకు రూ. 500కే గ్యాస్ సిలిండర్‌ను మహిళల పేరుమీద అందజేస్తున్నారు. రుణబీమా పథకం ద్వారా నవంబర్ నాటికి 1730 దరఖాస్తులకు రూ.10.38కోట్లు చెల్లించడం జరిగింది. ప్రమాద బీమాద్వారా 156 దరఖాస్తులకు 15.55 కోట్లు చెల్లించడం జరిగింది. రూ.20కోట్ల వ్యయంతో 22 జిల్లాల్లో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.జనాభాలో సగభాగం ఉన్న మహిళల శ్రమశక్తిని వాడుకుంటే అదిసమాజాభివృద్ధికి, కుటుంబ ఆర్థిక పరిపుష్టికి దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టింది. ●

# రాజ్యాంగాన్ని విమర్శించిన సావర్కర్

### లోక్‌సభలో రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** రాజ్యాంగంలో భారతీయత లోపించిందని హిందూత్వ సిద్ధాంతకర్త వీడి సావర్కర్ గతంలో చేసిన వ్యాఖ్యలను శనివారం రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రస్తావించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక చర్చలో మాట్లాడుతూ అధికార ఎన్డీయే ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాజ్యాంగం మనుస్మృతి మధ్య వైరుధ్యాన్ని వివరించారు. మనుస్మృతి సిద్ధాంతాలను అనుసరించి రాజ్యాంగం ఉండాలని సావర్కర్ విశ్వసించారని, రాజ్యాంగాన్ని తెరచినపుడు అంబేద్కర్, మహాత్మాగాంధీ, జవహర్ లాల్‌నెహ్రూ ఆలోచనలు వారి మాటలు అందులో కనిపిస్తాయన్నారు. రాజ్యాంగంపై జరిగిన చర్చలో కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడుతూ చారిత్రకలోపాలను దాచిపెట్టి అప్పట



కాంగ్రెస్ రాజ్యాంగ అంశాలను ఎంపిక చేసిందని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పట్ల కాంగ్రెస్ వ్యవహరించిన తీరును విమర్శిస్తూ శనివారం చర్చను ప్రారంభించారు. దీనిపై రాహుల్ తీవ్రంగా మండిపడ్డారు.

రాజ్యాంగం ఆధునిక భారతావనికి సంబంధించిన ఒక తాళపత్ర గ్రంథం లాంటిదని, కానీ ప్రాచీన భారత విలువలు అందులో ఉన్నాయి. సావర్కర్ రాజ్యాంగాన్ని విమర్శిస్తే మీరు రాజ్యాంగ రక్షణ గురించి మాట్లాడుతున్నారు. మీ ఆత్మబంధువును అవహేళన చేసినట్లు అనిపించడంలేదా అని రాహుల్ చురకలు వేసారు. గడచిన పదేళ్ల లో ఎన్డీయే ప్రభుత్వ చర్యలవల్ల వేలాదిమంది ఉద్యోగార్థులకు తీవ్రనష్టం వాటిల్లిందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేసారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ సుమారు 70పరీక్ష పేపర్లు లీకయ్యాయి. దీనితో ప్రతిభావంతులైన వేలాదిమంది ఉద్యోగాలు సాధించలేకపోయారు. దీనికిబాధ్యులెవరు? హత్రస్ సామూహిక అత్యాచార బాధితురాలి ఇంటికివెళ్లి పరామర్శించానని నేరానికి పాల్పడినవారు నిర్భయంగా వీధుల్లో తిరుగుతున్నారని బాధితులు మాత్రం ఇంటినుంచి బయటికి రాలేని పరిస్థితి ఉందని రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పిస్తోందని, బిజెపి మాత్రం దాడిచేస్తూనే ఉందని రాహుల్ ఆరోపించారు. భారత్‌లో ప్రస్తుతం యుద్ధం జరుగుతోందని చెపుతూ ద్రోణాచార్యుడికి ఏకలవ్యుడు తనబొటన వేలిని గురుదక్షిణగా ఇచ్చిన కథను రాహుల్ ప్రస్తావించారు. అదానికి ధారావి ప్రాజెక్టును అప్పగించినపుడే అక్కడి చిన్న మధ్యతరహా వ్యాపారుల బొటనవేళ్లను ప్రధానిమోడీ కోసేసినట్లయింది. తాజాగా గిట్టుబాటు ధర అడిగిన రైతులపై భాష్పవాయువు ప్రయోగించారు. ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా అని రాహుల్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా కులగణన చేపడతామని పునరుద్ఘాటించారు.



# 'డే లైట్ సేవింగ్ టైమ్'ను రద్దు చేస్తా: డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, డిసెంబరు 14:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ మరి కొన్ని రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో బాధ్యతలు చేపట్టాక చేయనున్న విషయాలను ముందుగానే వెల్లడిస్తున్నారు. తాజాగా డే లైట్ సేవింగ్ టైమ్ (డిఎస్‌టి)ను రద్దు చేస్తానని ప్రకటించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ పెట్టారు. 'రిపబ్లికన్ పార్టీ డే లైట్ సేవింగ్ టైమ్‌ను రద్దు చేయనుంది. ఈ పద్ధతిని అనుసరించడం ఎంతో అసౌకర్యంగా ఉంది. దీని వల్ల అమెరికన్లపై చాలా భారం పెడుతుంది' అని రాసుకొచ్చారు. ఈ డిఎస్‌టి రద్దుక 2021లో 'న్యూ స్టాండర్డ్ టైమ్' అనే బిల్లును సెనేటర్ మార్కో రూబియో తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన ట్రంప్ కార్యవర్గంలో స్టేట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ డిఎస్‌టి ద్వారా ఆర్థిక భారం ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే, అప్పట్లో ఆయన తీసుకొచ్చిన బిల్లుకు ఆమోదం రాకపోవడంతో అధ్యక్షుడు జో బైడెన్ ముందుకు రాలేదు. తాజాగా తాను దీన్ని రదునద చేస్తానని ట్రంప్ ప్రకటించడం గమనార్హం. మొదటి ప్రపంచ యుద్ధకాలం నుంచి ఈ డే లైట్ సేవింగ్ టైమ్‌ను (డిఎస్‌టి) అమెరికన్లు పాటిస్తున్నారు. దీని ప్రకారం వసంతకాలంలో ఒక గంట ముందుకు, శరద్రుతువులో ఒక గంట వెనక్కి గడియారంలో సమయాలను అమెరికన్ ప్రజలు మార్చుకుంటున్నారు. అయితే, ఇది 'ఇది కాలం చెల్లిన పద్ధతి'గా పలువురు అభిప్రాయపడుతున్నారు.



## క్షీణిస్తున్న శాంతిభద్రతలపై అమిత్‌షాకు కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలో నేరాలు నానాటికీ పెరుగుతున్నాయని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో నెలకొన్న పరిస్థితిని గురించి కేంద్ర మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. శాంతి భద్రతల సమస్యను వివరించేందుకు తనకు సమయం ఇవ్వాలని కోరారు. భారత్‌లోని మెట్రో నగరాలతో పోలిస్తే అత్యధికంగా మహిళలపై నేరాలు జరుగుతున్నది ఢిల్లీలోనే. ఆ విషయంలో తొలి స్థానంలో ఉంది. హత్యలు, దోపిడీలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. నేర గణాంకాలను పరిశీలిస్తే నేర రాజధానిగా మన దేశం, ఢిల్లీ మారేలా ఉన్నాయి. పాఠశాలలు, విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు తరచూ వస్తున్నాయి. డ్రగ్స్ సంబంధిత నేరాలు 300 శాతానికి పైగా పెరిగాయి అని కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు. బాంబు బెదిరింపుల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత భయపడుతున్నారో ఊహించారా? నిత్యం వారంతా భయంభయంగా బతుకుతున్నారు. పట్టపగలే హత్యలు, కాల్పులు, కిడ్నాప్‌లు జరుగుతున్నాయి. రాజధానిలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. ఈ వైఫల్యాల కారణంగా ఢిల్లీకి రేప్ క్యాపిటల్, క్రైం క్యాపిటల్ అనే కొత్త పేర్లు వస్తున్నాయి. రాజధానిలో నెలకొన్న పరిస్థితి గురించి మరింత స్పష్టంగా వివరించేందుకు సమయం ఇవ్వాలని కోరుతున్నాను అని లేఖలో పేర్కొన్నారు. కాగా ఇటీవల ఈశాన్య ఢిల్లీలోని షహదారాలో మార్నింగ్‌వాక్‌కు వెళ్లిన సునీల్ జైన్ అనే వ్యాపారిని బైక్‌పై వచ్చిన దుండగులు తుపాకీతో కాల్చిచంపారు. మరో ఘటనలో దక్షిణ ఢిల్లీలోని గోవింద్‌పురిలో మరుగుదొడ్డి పరిశుభ్రతపై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకవ్యక్తి కత్తిపోట్లకు గురైప్రాణాలు కోల్పోయాడు. కుమారుడు తల్లిని దారుణంగా హత్య చేసిన సంగతితెలిసిందే. ఈ ఘటనపై మరోసారి స్పందించిన కేజ్రీవాల్ కేంద్రమంత్రికి లేఖ రాశారు.

# రైతుల ఢిల్లీ చలో మార్చ్ మళ్లీ ఉద్రిక్తం

### 16న పంజాబ్ బయట ట్రాక్టర్ల ర్యాలీ
### 18న రైల్‌రోకోకు పిలుపునిచ్చిన రైతునేతలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పంజాబ్ హరియానా సరిహద్దుప్రాంతం శంభు వద్ద మరోసారి ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. శనివారం మధ్యాహ్నం ఢిల్లీచలో మార్చ్ ప్రారంభించిన రైతులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు జలఫిరంగులనుప్రయోగించారు. కనీస మద్దతుధర సహా 11 డిమాండ్ల సాధనకోసం 101 మంది అన్నదాతలు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. డిసెంబరు 6 నుంచి ఢిల్లీవైపుగా వెళ్లేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. కానీ ఈరోజుతో కలిపి మూడోసారి వారి ప్రయత్నాన్ని పోలీసులు భగ్నంచేసారు. కాగా తాజా మార్చ్‌ని దృష్టిలో ఉంచుకుని హర్యానా ప్రభుత్వం ముందస్తు చర్యలుచేపట్టింది. మొబైల్ ఇంటర్నెట్‌సేవలు నిలిపివేసింది. ఇవాళ ఉదయం ఆరు గంటలనుంచి 17వ తేదీ అర్థరాత్రివరకూ సేవలను నిలిపివేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేసింది. ఒకవైపు రైతులనుఅ డ్డుకోవడంలేదని ప్రభుత్వం చెపుతోంది. మరోపక్క వారిపై జలఫిరంగులు, భాష్పవాయుగోళాలను ప్రయోగిస్తోందని, పాకిస్థాన్ సరిహద్దు అన్నట్లుగా వ్యవహరిస్తోందని న్యాకులు ఢిల్లీకివెళ్లి నిరసన తెలపాలనుకుంటే అనుమతి తీసుకుంటారా అని అన్నారు. రైతులు తమ పంటలకు కనీస మద్దతుధర కావాలనిమాత్రమే అడుగుతున్నారని వారికి మేం ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని స్టార్ రెజ్లర్ కాంగ్రెస్‌నేత బజరంగ్‌పూనియా శంభుసరిహద్దు ఉద్రిక్తతపై స్పందించారు. లాఠీఛార్జి టియర్‌గ్యాస్ ప్రయోగాల్లో 17 మంది రైతులు గాయపడ్డారు. పలువురిపరిస్థితి తీవ్రంగా ఉందని తేలింది. పోలీసుల తీరుపై రైతు నాయకుడు సర్వాన్‌సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈనెల 16న పంజాబ్ బయట ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తామని, ఈనెల 18న రైల్‌రోకోకు పిలుపునిచ్చామని తెలిపారు. రైల్‌రోకోలో పంజాబీ రైతులంతా పాల్గొని జయప్రదంచేయాలని సర్వాన్‌సింగ్ కోరారు. ప్రతిపక్షాలు తమ పాత్రను సక్రమంగా నిర్వహించాలనిసూచించారు. రైతులకు మద్దతుగా కేవలం ప్రకటనలతో సరిపెట్టుకోవద్దని హితవు పలికారు. రైతు సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలనికోరారు. ఇతర అంశాలపై పార్లమెంటును స్తంభింపచేసినట్లే రైతు సమస్యలపై కూడా పార్లమెంట్‌ను స్తంభింపచేయాలని డిమాండ్‌చేసారు. లోక్‌సభలో రైతు సమస్యలపై తన గళం వినిపిస్తానని చెప్పిన రాహుల్ గాంధీ ఇంకా తన హామీని నిలబెట్టుకోలేదని సర్వాన్ సింగ్ వ్యాఖ్యానించారు.



## దక్షిణ కొరియా అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానానికి ఆమోదం

### యూన్ సుక్ యోల్ అధికారాల్లో కోత

**సియోల్, డిసెంబరు 14:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌పై నేషనల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానానికి మరోసారి ఓటింగ్ నిర్వహించారు. తాజాగా జరిగిన ఓటింగ్‌లో అధ్యక్షుడికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 204-85 ఓట్ల తేడాతో జాతీయ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. తాజా పరిణామాలతో ఆయన అధికారాలకు కోత పడే అవకాశం ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. దక్షిణ కొరియా నేషనల్ అసెంబ్లీలో 300 మంది సభ్యులు ఉన్నారు. యూన్ సుక్ యోల్‌కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం 204-85 ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. ఈ తీర్మానానికి సంబంధించిన పత్రాలను రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానానికి పంపుతారు. వాటిని పరిశీలించేందుకు కోర్టుకు 180 రోజుల గడువు ఉంటుంది. ఆలోగా అధ్యక్షుడిగా అతడిని కొనసాగించాలా? లేదా తొలగించాలా అన్న అంశంపై న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఆయ నను పదవి నుంచి తొలగిస్తే 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలి.

అప్పటివరకు ప్రధానమంత్రి అధ్యక్ష బాధ్యతలను నిర్వహిస్తారు. కాగా దక్షిన కొరియాలో ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఇటీవల 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించిన విషయం తెలిసిందే. ఆయన నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత రావడంతో యూన్ సుక్ తన ప్రకటనను వెనక్కు తీసుకున్నారు. అయినప్పటికీ ఆయన చర్యను ప్రతిపక్షాల తీవ్రంగా తప్పుపట్టాయి. అధ్యక్షుడు పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.

ఈ నేపథ్యంలోనే ఇటీవల 'మార్షల్ లా' ప్రకటనను వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. తర్వాత మార్షల్ లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. అధ్యక్షుడిపై విపక్ష నేత అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. అధికార పీపుల్ పవర్ పార్టీ (పిపిపి) బాయ్‌కాట్ చేయడంతో ఆయనకు పదవీగండం తప్పిందని ఊపిరి పీల్చుకునేలోపు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తాజా ఓటింగ్‌లో తీర్మానాన్ని సభ ఆమో దించింది. దీంతో ఆయన మళ్లీ చిక్కుల్లో పడ్డారు.

# జమిలి ఎన్నికల బిల్లుకు అంత తొందర దేనికి?

### ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్

**న్యూఢిల్లీ,డిసెంబరు 14:** సమాజ్‌వాదీ పార్టీ అధినేత ఎంపి అఖిలేష్‌యాదవ్ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుతం కొనసాగుతున్న శీతాకాల సమావేశాల్లో వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును ఆమోదించాలని కేంద్రం భావిస్తోందన్నారు. అత్యవసరంగా జమిలి ఎన్నికల బిల్లును ఆమోదించాల్సి న అవసరం ఏముందని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోడీకి అంత తొందర ఉంటే వెంటనే ప్రభుత్వాన్ని రద్దుచేసి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈనెల 16న లోక్‌సభ ముందుకు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు రానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కేంద్రన్యాయశృాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లుకింద జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలోప్రవేశపెట్టనున్నారు. అయితే ఈప్రతిపాదనపై ప్రతిపక్షనేతలు



తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి దిగ్విజయ్‌సింగ్‌మాట్లాడుతూ సాధ్యాసాధ్యాలను చర్చించారు. జమిలి ఎన్నికలు జరిగిన ఆరునెలల అనంతరం ఏదైనా రాష్ట్రంలో వివిధపరిస్థితుల వల్ల మెజార్టీని కోల్పోతే రాబోయే నాలుగేళ్లపాటు రాష్ట్రాన్ని ఎవరు పరిపాలిస్తారని ప్రశ్నించారు. ఈవిధానం ఆచరణకు అసాధ్యమన్నారు. బిల్లు ఫెడరలిజం, ప్రజాస్వామ్య సూత్రాలకు విఘాతం కలిగిస్తోందని, కావున జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించాలని కాంగ్రెస్ ఎంపి జైరామ్‌రమేష్ డిమాండ్‌చేసారు. ఈ ఏడాది ప్రారంభంలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌కు తమ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే పంపిన వివరణాత్మక లేఖను ఉటంకిస్తూ ఈ ఆలోచనను కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నదని పునరుద్ఘాటించారు. దేశంలో జమిలి ఎన్నికలకు రెండు బిల్లులను ముందు రోజు కేంద్రకేబినెట్ ఆమోదించింది. అజెండాలో ఈ బిల్లులు లేకపోయినా ప్రధానిమోడీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల సూచనతో ఇవి ఆమోదం పొందాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 16న లోక్‌సభముందుకు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు రానున్నట్లు ప్రకటించారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లుకింద జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.

## పార్లమెంట్‌లో అవసరమైన అంశాలపై చర్చ వారికి ఇష్టం లేదు

### బిజెపిపై కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ విసుర్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పార్లమెంట్‌లో అసలైన అంశాలు లేవనెత్తడం ఎన్డీఏ సర్కారు ఇష్టం లేదని కాంగ్రెస్‌పార్టీ జాతీయ కార్యదర్శి, ప్రియాంకగాంధీ వాద్రా విమర్శించారు. శుక్రవారం లోక్‌సభలో చేసిన తొలి ప్రసంగంలోనే ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె.. శనివారం మరోసారి కేంద్ర సర్కారు వైఖరిని తప్పుపట్టారు. నిజాలు మాట్లాడితే కేంద్రానికి నచ్చడం లేదని అన్నారు. శుక్రవారం లోక్‌సభలో తాను చేసిన ప్రసంగం నుంచి అదానీ అనే పదాన్ని తొలగించారని ప్రియాంకా గాంధీ ఆరోపించారు. ఆ పదాన్ని ఎందుకు తొలగించాల్సి వచ్చిందని ఆమె ప్రశ్నించారు. వాళ్లు పార్లమెంటులో ఎవరి పేరైనా ఎత్తవచ్చు, కానీ తాము మాత్రం ఆదానీ పేరు ఎత్కకూడదా..? అని మండిపడ్డారు. బిజెపి నేతలు తరచూ నెహ్రూ, ఇందిర, రాజీవ్ పేర్లు ప్రస్తావించడంపై ఆమె ఈ విధంగా స్పందించారు.



## నా రాజీనామా వార్తలు కేవలం పుకార్లే..

### మహారాష్ట్ర పిసిసి చీఫ్ నానా పాటోల్

**ముంబయి, డిసెంబరు 14:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు నానాపాటోల్ రాజీనామాచేశారంటూ వచ్చిన వార్తలను ఆయన కొట్టివేసారు. తాను ఎలాంటి రాజీనామా చేయలేదని క్లారిటీ ఇచ్చారు. వాస్తవానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా తన పదవీకాలం మూడేళ్లు మాత్రమేనని కానీ తాను నాలుగేళ్లగా అధ్యక్షపదవిలో కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. అయినా తాను పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవికి పోటీచేయడం, చేయకపోవడం అనేది తమ పార్టీ అంతర్గత వ్యవహారమని పాటోల్ వ్యాఖ్యలుచేసారు. ప్రతి ఒక్కరికీ పార్టీకోసం పనిచేసే అవకాశం రావాలని ఆయన అన్నారు. మా పార్టీ గెలిచిన క్రెడిట్ తాను ఎన్నడూ తన ఖాతాలో వేసుకోలేదని, అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కూడా ప్రతి ఒక్కరూ బాధ్యులేనని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రతిపక్ష మహావికాస్ ఆగాడి కూటమి విజయం సాధిస్తుందని అందరూ భావించారు. కానీ అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ మళ్లీ బిజెపి మహాయుతి కూటమికే మరాఠా ప్రజలు పట్టం కట్టారు. దేవేంద్ర ఫడ్నవిస్ సీఎంగాను అజిత్‌పవార్, ఏక్‌నాథ్‌షిండేలు డిప్యూటి సిఎంలుగాను ప్రమాణాలు చేసిన సంగతి తెలిసిందే.

## జార్జియా అధ్యక్షుడుగా మాజీ సాకర్ ఆటగాడు కెవలాష్విలి

**తిబ్లిసీ,(జార్జియా), డిసెంబరు 14:** ఐరోపా యూనియన్‌లో జార్జియాను విలీనంచేయాలనే తీవ్ర నిరసనల మధ్య జార్జియా అధ్యక్షుడుగా మాజీ సాకర్ ఆటగాడు మైకేల్ కవెలాష్విలి(53) ఎన్నికయ్యారు. 1990 ప్రాంతంలో ఇంగ్లీష్ సాకర్ టీమ్ మాంచెస్టర్ సిటీకి ప్రాతినిధ్యం వహించిన కవెలాష్విలి తాజాగా అధ్యక్షుడుగా ఎన్నికయి సంచలనం సృష్టించారు. రష్యాచేతిలో పావుగా మారే అధికార పార్టీ ఈయూలో జార్జియాను కలపడానికి నిరాకరిస్తున్నదనే తీవ్ర నిరసనల అనంతరం ఆదేశంలో చోటుచేసుకున్న కీలకపరిణామం సాకర్ ఆటగాడు అధ్యక్షుడుగా ఎన్నికవడమే. అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా కవెలాష్విలి ఒక్కరే అధ్యక్షుడుగా నామినేషన్ వేసారు. మొత్తం 300 ఎంపిలు స్థానిక ప్రభుత్వాలప్రతినిధులు మంది సభ్యులకుగాను 225 మంది సభ్యులు పార్లమెంటుకు హాజరయ్యారు. ఈమేర 224 మంది కెవలాష్విలి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడానికి అనుకూలంగా ఓటేయడం విశేషం. దాంతో కెవలాష్విలి ఏకగ్రీవడం ఎన్నికయినట్లుప్రకటించారు. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఎన్నికలు నిర్వహించిందని అరోపిస్తూ ఈ ఏడాది అక్టోబరునుంచి నాలుగు ప్రధానప్రతిపక్ష పార్టీలుసైతం పార్లమెంట్‌ను బహి



ష్కరించడం కూడా కెవలాష్విలి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి కీలకంగా దోహదం చేసింది. పశ్చిమదేశాల ఆధిపత్యంపై తీవ్రస్థాయిలో మండిపడే కెవెలాష్విలికి రానున్న కాలం మరింత గడ్డుకాలమే. ఒకవైపు రష్యా అనుకూల శక్తులు, మరొకవైపు యూరోపియన్ యూనియన్ అనుకూల నిరసనకారుల మధ్య ఉద్రిక్తపరిస్థితులను కవెలాష్విలి ఎలా నియంత్రిస్తారన్నది అంతు బట్టకుండా ఉంది. ప్రస్తుత అధ్యక్షురాలు సలోమ్ జొరాబిచివలి మాత్రం ఎన్నికయిన ఫలితాలను తిరస్కరించారు. పార్లమెంటు చట్టబద్ధతను గుర్తించేందుకు నిరాకరించారు. దేశాన్ని ఐరోపానుంచి రష్యావైపు తీసుకెళ్లేందుకు జరిగిన తిరుగుబాటుగా వర్ణించారు. దేశభవిష్యత్తుపై పాలకపక్షంయుద్ధంచేస్తోందని ఆరోపించారు. తాను ఇక్కడే ఉంటానని మళ్లీవ స్తానని యూరోపియన్ యూనియన్ నిరసన కారులకు మద్దతిస్తూ ఆమె చెప్పారు. ఐరోపా కూటమిలో జార్జియాచేరిక ప్రతిపాదనలను నాలుగేళ్లపాటు వాయిదా వేస్తున్నట్లు ప్రస్తుత అధ్యక్షురాలు ప్రకటించడం దేశంలో ఆగ్రహావేశాలను పెంచింది. ఐరోపా కూటమి సిఫారసులను వెంటనే నెరవే ర్చాలన్న షరతుతో ఈయూ 2023 డిసెం బరులో జార్జియాకు అభ్యర్థిహోదా ఇచ్చింది. అయితే విదేశీ ప్రభావచట్టాన్ని ఆమోదించిన తర్వాత విలీనాన్ని నిలిపివేసింది. ఆర్థికమద్దతు కూడా ఈయూ తగ్గించింది. ఈక్రమంలోనే జార్జియాలో గత అక్టోబరులో ఎన్నికలు జరి గాయి. అధికార జార్జియన్ డ్రీమ్ పార్టీనే ఎన్ని కల్లో విజయం సాధించింది. అయితే జార్జియాను తనతోనే ఉంచాలన్న రష్యా ప్రభావంతో ఓటింగ్‌లో రిగ్గింగ్ జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ ఎన్నికలపై యూరో పియన్ యూనియన్ కూడా అధికార పార్టీపైనే విమర్శలు చేసింది. జార్జియాపై ఆంక్షలు విధించాలని, ప్రభుత్వంతో అధికారిక సంబంధాలు పరిమితం చేయాలని, సభ్యులు పిలుపునిచ్చారు.

## ఢిల్లీస్కూళ్లకు బాంబు బెదిరింపులు

### కాల్స్ చేసింది 12 యేళ్ల విద్యార్థిగా గుర్తించిన పోలీసులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలో వరుస బాంబు బెదిరింపులు తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. పశ్చిమ విహార్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, కేంబ్రిడ్జ్ పాఠశాలతో సహా పలు విద్యాసంస్థలకు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ కాల్స్ చేసింది 12 ఏళ్ల విద్యార్థిగా పోలీసులు గుర్తించారు. ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపు వస్తున్నాయని మీడియాలో కథనాలు చూసి తాను మెయిల్ చేసినట్లు బాలుడు వెల్లడించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వ్యక్తులను పోలీసులు పట్టుకోవడం లేదన్న ఆవేదనతో తాను ఆ పని చేశానని పేర్కొన్నట్లు సమాచారం. దీంతో అధికారులు బాలుడితో సహా అతడి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. మరో శనివారం సైతం ఆర్కేపురంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌తో సహా పలు విద్యాసంస్థలకు ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బంది, బాంబు నిర్వీర్యదళంతో అక్కడకు చేరుకుని తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తు



న్నారు. కాగా ఢిల్లీలో ఇలా పాఠశాలలకు బెదిరింపు రావడం వారంలో ఇది మూడోసారి కావడం గమనార్హం. డిసెంబర్ 9న కూడా 40కిపైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. పాఠశాల ఆవరణలో పేలుడు పదార్థాలను అమర్చామని, వాటిని పేల్చకుండా ఉండాలంటే 30 వేల డాలర్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరించారు. అయితే అది నకిలీదని ఆ తర్వాత ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ యేడాది ఆరంభంనుంచి ఢిల్లీ, ఇతర ప్రాంతాల్లో పాఠశాలలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అక్టోబర్‌లో రోహిణి ప్రాంతంలోని ఓ సిఆర్పీఎఫ్ స్కూల్ బయట బాంబు పేలుడు చోటుచేసుకోవడం తీవ్రకలకలం రేపింది.

# ఇస్రోలో సరికొత్త సాంకేతిక పరికరాలు

### వర్క్‌షాప్‌లో మాట్లాడిన చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 14 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలు, వాటి ఫలితాలు భవిష్యత్‌లో ఇస్రో చేసే సరికొత్త సాంకేతిక వ్యవస్థల గురించి బెంగళూరులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ఇస్రోతో పాటు ఇన్‌స్పేస్ అధికారులు పాల్గొన్నారు. అంతరిక్ష పరిశోధనలు, వాటి ఫలితాలు, సాంకేతిక వ్యవస్థలు తదితర వాటిని ఉపయోగించే విధానంపై ఈ సెమినార్‌లో చర్చించారు. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్, ఇన్‌స్పేస్ ఛైర్మన్ డాక్టర్ పవన్ గోయింక, వివిధ ఆటోమొబైల్



పరిశ్రమల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆటోమొబైల్ పరిశ్రమల్లో ఇస్రో ఉపయోగించే కెమెరాలు, సెన్సార్లు వంటివి ఉపయోగించే విధానాన్ని చర్చించారు. భారత పరిశ్రమలను మరింత బలోపేతం చేసే దిశగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పలువురు పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల కారణంగా ఇప్పటికే వైద్యరంగంలోనూ విస్తృతంగా సేవలు అందిస్తున్నామని, అదేవిధంగా పారిశ్రామిక, వివిధ రంగాలకు అంతరిక్ష పరిశోధనల ఉపయోగించుకోగలమన్నారు. ముఖ్యంగా అంతరిక్ష విజయాలు, భవిష్యత్ టెక్నాలజీని అభివృద్ధి చేసేందుకు పరస్పర సహకారాల అవసరాల గురించి మాట్లాడారు.


## అద్వానీకి అస్వస్థత

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** బిజెపి అగ్రనాయ కుడు మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వానీ అస్వస్థతకు గురయ్యారు. చికిత్స నిమిత్తం ఆయనను ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్పిం చారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా



ఉందని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. రెండు రోజులక్రితమే ఆరోగ్యం క్షీణించడంతో ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించినట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. 97యేళ్ల వయసులో ఉన్న ఆయన వృద్ధాప్య సమస్యలతో బాధపడుతు న్నారు. ఈ ఏడాది ఆగస్టులో కూడా అపోలోలో చికిత్స తీసుకున్నారు. 1927 నవంబరు 8న అవిభక్త భారత్ లోని కరాచిలో జన్మించిన అద్వానీ సుదీర్ఘకాలం బిజెపిలో పనిచేసి వివిధ హోదాల్లో సేవలం దించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నతో సత్కరించింది.

## గోవా నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి వారిపై క్యాసినో డైరెక్టర్, అనుచరులు దాడి





**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశంలో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులపై జరుగుతున్న వరుస దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ఓ కేసు నేపథ్యంలో క్యాసినో నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి అధికారులపై దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గోవాలోని ఆఫ్‌షోర్ క్రూయిస్ ప్రైడ్ క్యాసినో నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి అసిస్టెంట్ డైరెక్టర్ పోలూరి చెన్నకేశవరావు, ఇద్దరు సిబ్బందిపై క్యాసినో డైరెక్టర్, అతడి అనుచరులు దాడికి పాల్పడినట్లుగా గోవా పోలీసులు వెల్లడించారు. మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి తాము స్వాధీనం చేసుకున్న ఆధారాలను సైతం ధ్వంసం చేశారని అధికారులు ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదుచేస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని నిందితులు బెదిరించారన్నారు. గత నెలలో ఢిల్లీలోని బిజ్వాసన్ ప్రాంతంలో ఓ సైబర్ మోసం కేసును ఇడి అధికారులు దర్యాప్తు చేస్తున్నసమయంలో పలువురు దుండగులు వారిపై దాడులకుపాల్పడ్డారు.

జనవరిలోనూ పశ్చిమబెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో కేసు దర్యాప్తుకు వెళ్లిన అధికారులపై అక్కడి వారు దాడి చేయడంతో ముగ్గురు అధికారులు గాయ పడ్డారు.

దీంతో కేంద్ర దర్యాప్తు సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఈనెల 16వ తేదీన ముఖ్యమంత్రి పోలవరం పర్యటన

- సిఎం పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు

- ఎస్పీ కెపిస్ కిషోర్ తో కలిసి పోలవరంలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**పోలవరం..ఏలూరు .ప్రభాతవార్త :** ఈనెల 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పోలవరంలో శనివారం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ సమావేశపు హాలులో అధికారులతో పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ ఉదయం సుమారు 10. 45 ని.లకు రాష్ట్ర ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో పోలవరం ప్రాజెక్ట్ సైట్ కి చేరుకుంటారని, అనంతరం డయాఫ్రమ్ వాల్, తదితర ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలిస్తారన్నారు. అనంతరం అధికారులతో కలిసి పోలవరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై సమీక్షించి, పనుల వేగవంతం చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేస్తారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమయ్యేలా ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ముందుగా హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం డయాఫ్రమ్ వాల్, తదితర నిర్మాణ ప్రాంతాలలో ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలకు సంబందించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పనుల ప్రగతిపై ప్రాజెక్ట్ ఇంజినీర్లు కలెక్టర్ కు వివరించారు. ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని ప్రదేశలలో పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేశామన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్టు సిఈ నరసింహమూర్తి, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి. రమణ, పోలవరం డిఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, ఏ .ఆర్. డిఎస్పీ చంద్రశేఖర్, పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన శోభను సంతరించుకుంటున్న ఏలూరు రైల్వే స్టేషన్

- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషితో అమృత్ భారత్ పథకం కింద రూ.21 కోట్లు మంజూరు చేసిన కేంద్రం.
- శరవేగంగా జరుగుతున్న ఆధునికీకరణ పనులు.
- అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఎంపీపై ప్రశంసల వర్షం కురిపిస్తున్న ఏలూరు పార్లమెంట్ ప్రజలు.









**ఏలూరు టౌన్,డిసెంబరు 14, ప్రభాత వార్త :** సుదీర్ఘకాలంగా అభివృద్ధికి నోచని ఏలూరు రైల్వే స్టేషన్ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషితో నూతన శోభను సంతరించుకుంటుంది. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మొదటిసారి ఎంపీగా విజయం సాధించిన మహేష్ కుమార్ అభివృద్ధిపై దృష్టి సారించారు. ఏలూరు జిల్లా ప్రజల విజ్ఞప్తి మేరకు సమస్యల వలయంలో చిక్కుకున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడానికి సంకల్పించారు. కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలను కలిసి రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. రైల్వే శాఖ కేంద్రమంత్రి, రైల్వే శాఖ అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఎంపీ మహేష్ కుమార్ విన్నపాలకు సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఏలూరు రైల్వేస్టేషన్లో ఆధునికీకరణ పనులు చేపట్టేందుకు అమృత్ భారత్ పథకం కింద రూ.21 కోట్లు మంజూరు చేసింది.

**చురుగ్గా సాగుతున్న అభివృద్ధి పనులు**

అమృత్ భారత్ పథకం కింద కేంద్ర మంజూరు చేసిన నిధులతో ఏలూరు రైల్వే స్టేషన్లో అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చురుగ్గా సాగుతున్నాయి. రైల్వేలో సుదీర్ఘకాలంగా సౌకర్యాలు కొరత పెను సవాల్ గా మారిన నేపథ్యంలో ఏలూరు రైల్వే స్టేషన్ ను ఆధునిక రైల్వే స్టేషన్ గా తీర్చిదిద్దాలనే ఎంపీ మహేష్ కుమార్ తలంపు కార్యరూపం దాల్చుతోంది. రైల్వే రవాణా వ్యవస్థ ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించే అవకాశం ఉన్నందున ఏలూరు రైల్వే స్టేషన్ ఆధునీకీకరణకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన కృషి ప్రస్తుతం వేగవంతంగా జరుగుతున్న అభివృద్ధి పనులతో ఫలించినట్లయింది. దేశ రవాణా రంగానికి వెన్నెముకగా ఉన్న రైల్వే ద్వారా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఎంపీ మహేష్ కుమార్ చేసిన అవిరళ కృషి ఫలితంగా ఏలూరు రైల్వే స్టేషన్ మోడల్ రైల్వే స్టేషన్ గా రూపుదిద్దుకుంటుంది. ఈ రైల్వేస్టేషన్లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు సమకూరుతున్నాయి. ప్రస్తుతం రైల్వేస్టేషన్లో ఆధునికీకరణ పనులు 70% మేర పూర్తయినట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే రైల్వే స్టేషన్లో ఫ్లాట్ ఫారం ఎత్తు పెంచి అభివృద్ధి చేసే పనులు పూర్తయ్యాయి. ప్రయాణికుల నిరీక్షణ భవనం, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం తుది దశకు చేరుకుంది. ఫ్లాట్ ఫారంపై ప్రయాణికులు నిరీక్షించే ప్రాంతాల్లో నీడను కల్పించడానికి వీలుగా రైల్వే స్టేషన్ కు ఇరువైపులా రేకుల షెడ్ల నిర్మాణం పూర్తయింది. రైల్వే స్టేషన్ చివరన ఉన్న ఫ్లాట్ ఫారం అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రయాణికులకు శుద్ధ జలాలు అందించడం కోసం ఫ్లాట్ ఫారాలపై ప్రత్యేకంగా పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్ ఎదుట అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించనున్నారు. మార్చి నెలాఖరు నాటికి ఆధునికీకరణ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో రైల్వే అధికారులు పర్యవేక్షిస్తున్నారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మహేష్ కుమార్ లాంటి ఎంపీని గతంలో చూడలేదంటున్న పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎంపీగా అడుగుపెట్టిన వెంటనే ఏలూరు రైల్వే స్టేషన్ రూపు రేఖలు మార్చుతున్న ఎంపీ మహేష్ కుమార్ పై ఏలూరు జిల్లా ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏలూరు పార్లమెంటులో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో ఏలూరు 85వ స్థానంలో ఉంది. 'ఏ' కేటగిరి రైల్వే స్టేషన్ లలో ఒకటిగా ఉన్న ఏలూరు రైల్వే స్టేషన్ నిత్యం పదివేల మంది ప్రయాణికులకు సేవలందిస్తుంది. ఎంపీ మహేష్ కుమార్ కృషి ఫలితంగా భవిష్యత్తులో ఏలూరు రైల్వే స్టేషన్ మరింత అభివృద్ధికి నోచుకుంటుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## -తణుకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సీఐ ఎస్ మణికంఠ రెడ్డి

**తణుకు (ప్రభాత వార్త):** సమాజాన్ని గంజాయి రహితంగా తీర్చిదిద్దడానికి ప్రజలందరూ సహకరించాలని తణుకు ఎక్సైజ్ సీఐ ఎస్ మణికంఠ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం తణుకు పట్టణంలో గంజాయికి వ్యతిరేకంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు గంజాయి చేసే హాని పట్ల హాజరైన ప్రజలకు అవగాహన కల్పించామని సీఐ తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు గంజాయి సేవించడం వలన కలిగే అనర్థాలు వివరిస్తూ వాటి వలన ప్రజల ఆరోగ్యమునకు మరియు సమాజమునకు కలిగే నష్టాలు కూడా వివరించారు. గంజాయి డ్రగ్స్ వ్యసనం ఏ విధంగా అలవడుతుంది, వాటి నుండి బయట పడాలంటే ఏమి చేయాలి, ఏ రకముల చికిత్సలు ఉన్నాయి మరియు గంజాయి నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మరియు తీసుకొచ్చిన చట్టాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కలిగించడంతోపాటు వారి యొక్క సందేహాలను నివృత్తి చేయడం కూడా జరిగిందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారితో గంజాయి మరియు డ్రగ్స్ రహిత తణుకు దిశగా ప్రజల నుండి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తణుకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్- ఇన్స్పెక్టర్ ఆర్.మధుబాబు, హెడ్ కానిస్టేబుల్స్ కె .శ్రీనివాస్, ఎన్.అప్పలస్వామి , శ్రీమన్నారాయణ ,కానిస్టేబుల్ కె.నాగరాజు పాల్గొన్నారు.



# ఛాంబర్స్ విద్యార్థులకు జాతీయస్థాయి సింపోజియంలో ప్రోత్సాహక బహుమతి

**ప్రభాతవార్త పాలకొల్లు:** స్థానిక బిఆర్ఆర్ అండ్ జీకే ఆర్ చాంబర్స్ డిగ్రీ మరియు పీజీ కళాశాల లో బీఎస్సీ బయోటెక్నాలజీ విద్యార్థులకు 13, 14 వ తారీకులలో భీమవరం పద్మశ్రీ డాక్టర్ బి వి రాజు డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయస్థాయి సింపోజియంలో ప్రోత్సాహక బహుమతి లభించినదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు గారు తెలిపినారు. దేశం నలుమూలల నుండి ఈ సింపోజియం కు విద్యార్థులు పాల్గొన్నారనీ, చాంబర్స్ విద్యార్థులు కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఉపయోగపడే దయాలసిస్ యంత్ర నమూనాను ప్రదర్శించినారని, అతి తక్కువ ఖర్చులో ఈ నమూనాని తయారుచేసి సందర్శకులను ఆకర్షించుటయే కాకుండా ఆలోచింపచేసినదని, విద్యార్థుల సృజనాత్మకతను పలువురు అభినందించినారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ శ్రీ కె.వి.ఆర్ నరసింహారావు గారు మాట్లాడుతూ తెలివికి సృజనాత్మకత తోడైతే



నూతన ఆవిష్కరణలు ఆవిర్భవించబడతాయని దానికి నిదర్శనమే ఛాంబర్స్ కళాశాల విద్యార్థులుకు జాతీయస్థాయి సింపోజి యంలో ప్రోత్సాహక బహుమతి లభించినదని విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారించి నూతన ఆవిష్కరణలు చేసి సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బహుమతి పొందిన విద్యార్థులు ch. బిందు భార్గవి, డి రేనా గోల్డ్, ఎన్. దేవి నవ్య శ్రీ, ఎం అంజలి, బి. లావణ్య, పి.బేబీ శ్రీ, పి.సాయి పూర్ణిక, ఏ శివమహాలక్ష్మి, కే.బిందు వీరినిపుష్పాకృత్యంతో అభినందించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఏబిఎస్ మూర్తి గారు, శ్రీ ఎన్ సీతారామ రావు గారు, డి.సిరిచందన, అంజలి మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగానికి ఊపిరి నీటి సంఘాలు - రాష్ట్ర విప్ నాయకర్

**ప్రభాతవార్త నరసాపురం :** నీటి సంఘాల అధ్యక్షులుగా ఎన్నికైన నూతన అధ్యక్షులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అభినందనలు తెలిపారు. గత పాలనలో కాలువలు మురుగు కాలువలు సులువుయస్సులు ఎంతో నిర్లక్ష్యానికి గురయ్యాయని వాటిని గాడిలో పెట్టేందుకు నీటి సంఘాలు గురుదర బాధ్యత వహించాలని సమస్యను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వ్యవసాయ రంగానికి వెన్నుదన్ను గా నిలవాలని కోరారు. నియోజకవర్గంలో పంట కాలువలు మురుగు కాలువలు లాకులు సూ యిస్లు మరమ్మతులు చేయడానికి ప్రణాళికలు సిద్ధపరిచామన్నారు. వచ్చే వేసవి సీజన్లో పెద్ద ఎత్తున వీటి మరమ్మతులు చేస్తారన్నారు .నరసాపురం నియోజకవర్గం లో జరిగిన నూతన నీటి సంఘం కొప్పర్రు అధ్యక్షుడిగా కత్తుల శ్రీనివాస్,నర్సాపురం అధ్యక్షులుగా పెదపాటి శాంతరాజు, రుస్తుంబాధ అధ్యక్షులుగా అందే రామకృష్ణ,రామన్నపాలెం అధ్యక్షులుగా గుబ్బల మార్రాజు, వేములదివి అధ్యక్షులుగా అడ్డాల శ్రీనివాసరావు,మొగల్తూరు అధ్యక్షుడిగా కడలి మోహనరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన నీటి సంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు ,డైరెక్టర్లు కార్యవర్గం సభ్యులు గా ఎన్నికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నర్సాపురం శాసనసభ్యులు నాయకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే నాయకర్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు



# మొబైల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ నాగరాణి



**భీమవరం డిసెంబర్ 14 ప్రభాతవార్త :** జిల్లాలో డిసెంబర్ 17 నుండి నిర్వహించనున్న ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.డిసెంబర్ 17 నుండి 20 వరకు మరల డిసెంబర్ 26 నుండి 28 వరకు వారం రోజులు పాటు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక క్యాంపుల్లో 0 - 6 సంవత్సరం పిల్లలందరికీ కొత్త ఆధార్ కార్డు నమోదు, బయోమిక్ అబ్రహం బయోమెట్రిక్ అప్డేట్, మెన్డేటరీ బయోమెట్రిక్ అప్డేట్లను చెప్పడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మొత్తం 90 ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీ కమిషనర్లు అంగన్వాడీ కేంద్రాలవారీగా షెడ్యూల్ తయారు చేసి ఆధార్ క్యాంప్ ల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రూరల్ మండలాలవారీగా ఆచంట -2, ఆకువీడు -2, అత్తిలి -3, భీమవరం -6, యలమంచిలి -4, గణపవరం - 5, ఇరగవరం -3, కాళ్ల -4, మొగల్తూరు -4, నరసాపురం -3, పాలకొల్లు -4, పాలకోడేరు -3, పెంటపాడు - 2, పెనుగొండ - 3, పెనుమంత్ర -3, పోడూరు - 4, తాడేపల్లిగూడెం -4, తణుకు -2, ఉండి -3, వీరవాసరం -4 గ్రామాలలో, పట్టణాల వారీగా భీమవరం -4, నరసాపురం -4, పాలకొల్లు -3, తాడేపల్లిగూడెం -3, తణుకు -6 వార్డులలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులను అంగన్వాడి కేంద్రములలో పిల్లలు అందరూ సద్వినియోగం చేసుకొని కొత్త ఆధార్ కార్డు నమోదులు మరియు డేటా అప్డేట్ చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

# నీటి సంఘం అధ్యక్షులకు అభినందన

**ప్రభాతవార్త నరసాపురం :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, లికొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులిని మర్యాదపూర్వకంగా కలిసిన మొగల్తూరు మండలం నీటిపారుదల సంఘం అధ్యక్షులు కడలి మోహన్ , మొగల్తూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుబ్బల నాగరాజు మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నరసాపురం నియోజకవర్గం రుస్తుంబాధ నూతన నీటి సంఘం అధ్యక్షుడిగా అందే రామకృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన నీటి సంఘం అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులను కొవ్వలి నాయుడు అభినందించారు.





# గుంటూరు ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల క్రీడా దినోత్సవం వేడుకలు

**ఏలూరు టౌన్, డిసెంబర్ 14,ప్రభాత వార్త :** ఏలూరు నగరంలో స్థానిక ఇండోర్ స్టేడియంలో శాంతినగర్ ఆక్సఫర్డ్ మరియు ఆక్స్ఫర్డ్ ఒలింపియాడ్ పాఠశాలలు సంయుక్తం గ ఇండోర్ స్టేడియంలో క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏలూరు జిల్లా ఎస్ పి.ప్రతాప్ శివ కిషోర్, డి ఎస్ పి డి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఆక్స్ఫర్డ్ స్కూల్స్ క్రీడాదినోత్సవం పోలీస్ శాఖ ని మురిపించే విధంగా కను విందుగా ఉందని అభినందించారు . ఆక్స్ఫర్డ్ అంటే క్రమశిక్షణ - క్రీడాస్ఫూర్తి ఆత్మవిశ్వాసం అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఆక్స్ఫర్డ్ పాఠశాల ఆర్ ఐ ఎమ్ ఎమ్. ఉమారాణి స్పోర్ట్స్ డే ఉద్దేశించి మాట్లాడుతూ కరాటే, కుంగ్ ఫూ వంటి క్రీడలు విద్యార్థులలో భవిష్యత్ కాలంలో ఆత్మరక్షణ విద్యగా ఉంటుంది అన్నారు . అదే విధంగా ఆక్స్ఫర్డ్ స్కూల్స్ చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి కార్యక్రమాలు నిర్వహించడంలో మాకు ఆదర్శనీయం అన్నారు ఈ కార్యక్రమంలో భాగం గా ఆక్స్ఫర్డ్ స్కూల్స్ ప్రిన్సిపాల్ ఐ వి సుధాకర్ యం. శారద,ఆక్స్ఫర్డ్ ఒలింపియుడ్ ప్రిన్సిపల్ లత ఈ కార్యక్రమం లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిని అందించారు. వివిధ క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రేరణ కలిగించిన ఆక్స్ఫర్డ్ స్కూల్స్ డైరెక్టర్స్ విజయ్ భాస్కర్రెడ్డి, జోసఫ్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో తల్లితండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పి ఈ టీ ల నడుమ ఆనందంగా క్రీడా ఉత్సవం గా నిర్వహించారు.



# కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా బాబ్జి

**ప్రభాతవార్త నరసాపురం :** నర్సాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా నియమితులైన పోలిశెట్టి బాబ్జి ని అభినందించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కానూరి బుజ్జి సాధనాల చిన్ని వనమయ్య జి కృష్ణారావు ధనుంజయ్ నాగేశ్వరరావు మల్లీపూడి శ్రీనివాస్ తదితరులు.



# జాతీయ లోక్ అదాలత్ లో 437 కేసులు పరిష్కారం

## నరసాపురం కోర్టులో ఫలించిన కృషి

**నర్సాపురం: ప్రభాతవార్త :** స్థానిక కోర్ట్ ప్రాంగణంలో నిర్వహించిన. జాతీయ లోక్ అదాలత్ లో 437 కేసులు పరిష్కరించినట్లు నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు 10వ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి పి. విజయ దుర్గ తెలిపారు. ప్రింటింగ్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రభావం వల్లనే అయా కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ చేయడం జరిగిందన్నారు. మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు ఇంతకుముందులా ఏలూరు జిల్లా కోర్ట్ కి వెళ్లకుండా ఇక్కడ నుండే మైక్రోసాఫ్ట్ టీమ్ యాప్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో మాట్లాడి రాజీ చేసుకోవడం విశేషం. ప్యానల్ లాయర్స్ పారా లీగల్ వాలంటీర్లు, మీడియా సహకరించడం వల్లనే ఈ సారి ఎక్కువ కేసులు రాజీ చేసినట్లు తెలిపారు. ఈ అదాలత్ లో సివిల్ కేసులు...23, ఎం. వి. ఒ.పి కేసులు. 1, కుటుంబ తగాదాలు. 5 నర్సాపురం టౌన్, రూరల్, మొగల్తూరు, యలమంచిలి పోలీస్ స్టేషన్ లకు సంభందించిన క్రిమినల్ కేసులు -65, ఎక్సైజ్ కేసులు..35 ,చెక్ బౌన్స్ కేసులు -12 బీసనల్ -2 కేసులు , బరోడా బ్యాంక్ కేసులు..1 , బెంచ్ కోర్ట్ కేసులు 293 మొత్తం.. 437 కేసులను ఉభయ పార్టీల కోరిక మేరకు రాజి చేసినట్లు 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ పత్రికలకు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను 3 బెంచ్ లుగా ఏర్పాటుచేశారు. బెంచ్ అధికారులుగా న్యాయమూర్తులు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి. గంగ రాజు, అదనపు.సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె. శ్రీనివాస్ , మరియు సభ్యులుగా బి ప్రగతి, కె. స్వర్ణ, జి. సత్యనారాయణ,బెంచ్ సభ్యులుగా వ్యవహరించారు. డి.ఎస్.పి. శ్రీ వేద , పోలీస్ అధికారులు మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. మొత్తం కోటి ముప్పై లక్షల ఎనభై వేల రూపాయలకు అవార్డులను జారీ చేసినట్లు 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ పత్రికలకు తెలిపారు.









# 5000 కేసులు పరిష్కారం

**ఏలూరు ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జాతీయ లోక్ అదాలత్ లో 5000 పై కేసులు పరిష్కరించినట్లు సమాచారం. ఇందులో 323 సివిల్ కేసులు 4462 క్రిమినల్ కేసులు పరిష్కరించారు.**



# సి కె పాడు ఛానల్ చైర్మన్ గా పూర్ణ

చాట్రాయి, డిసెంబర్ 14, ప్రభాతవార్త : చిన్నంపేట కోటపాడు ఛానల్ నీటి సంఘం చైర్మన్ గా మంచెన పూర్ణచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం ఉపాధ్యక్షులుగా వేముల రమాదేవి ఎన్నికయ్యారు. టి.సీ మెంబర్లుగా చెలికాని మురళి, చీకటి మోహన్ రావు, యలమంచిలి నన్నాజీ, మందలపు జగదీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్గా ఎన్నికైన పూర్ణచంద్రరావు మాట్లాడుతూ టిసి సభ్యుల సహకారంతో సికెపాడు ఛానల్ కింద ఉన్న చెరువులన్నిటిని అభివృద్ధి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. సికెపాడు ఛానల్ కు ఇటీవల కాలంలో మరమతులు కు నోచుకోకపోవడంతో కాలవలో పూడికతో పేరుకుపోయాయని వీటన్నిటిని మెరుగుపరిచి వ్యవసాయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అని చెప్పారు. సికెపాడు ఛానల్ చైర్మన్ మరియు టి.సి మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వారందరికీ కోటపాడు గ్రామ రైతులు మోరంపూడి



జయరాం, మోదుగుమూడి రమేష్ , మోట పోతుల పుల్లయ్య, బాల శ్రీరామ్మూర్తి పలువురు రైతులు అభినందనలు తెలియజేశారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై వర్క్ షాప్



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం మండలం సీతారాంపురంలోని స్థానిక స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల లోని ఏఐ అండ్ ఎంఎల్ విభాగం మరియు ఐ ఈ టి ఆధ్వర్యంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ మీద ముంబయి చెందిన డేటా ఇంజనీర్ టాటా క్రోమ కంపెనీ రీ సోర్స్ పర్సన్ విమల్ చాబే రెండు రోజులు వర్కుషాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి.సత్యనారాయణ, ట్రెజరర్ కే.వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, పి. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎస్.సురేష్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఏ గోపీచంద్ మరియు ఏఐ%ఐ%ఎంఎల్ విభాగాధిపతి బొమ్మ రామకృష్ణ, జి. బి. క్రిస్టిన, ఐ ఈ టి ఫ్యాకల్టీ అడ్వైసర్ మరియు విభాగ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ హనుమాన్ ఇరుముళ్ళు కార్యక్రమం



జీలుగుమిల్లి, డిసెంబర్-14, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కొలువై ఉన్న శ్రీ సువర్చల సమేత శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం అర్చకులు కే చిరంజీవి శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ స్వాముల కపిబంధన (ఇరుముళ్లు కార్యక్రమం) శనివారం ఘనంగా జరిగింది. అనంతరం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. హనుమాన్ స్వాములు గ్రామంలోని వీధులలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జంగారెడ్డిగూడెంలోని శ్రీ మద్ది ఆంజనేయ స్వామి దేవాలయానికి తరలి వెళ్లారు. ఈ భారీ అన్న సమారాధన కార్యక్రమానికి తపన చౌదరి (గారపాటి సీతారామాంజనేయ చౌదరి) రూ. 20.00 వేలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కోలాధర్మరాజు, సుంకవల్లి సాయికృష్ణ కొప్పుల అన్నవరం, కక్కిరాల చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ యూనిట్ కు దాతలు 5 లక్షల విరాళం

అత్తిలి - డిసెంబర్ 14 ( ప్రభాత వార్త ): అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే డయాలసిస్ యూనిట్ కు పలువురు దాతలు 5 లక్షలు విరాళంగా అందచేసినట్లు క్లబ్ జిల్లా క్యాలండర్ ఆఫ్ ఈవెంట్స్ ఛైర్పర్సన్ యాతం రాంబాబు తెలిపారు. పిఎంపి అసోసియేషన్ వారు లక్ష , మండల పాస్టర్స్ అసోసియేషన్ వారు లక్ష, బండి పాండురంగారావు 50 వేలు , పైబోయిన సత్యనారాయణ ,శ్రీనివాస్ 50 వేలు , యాతం వెంకట్రావు కుమారులు 2 లక్షలు విరాళంగా ఇచ్చారని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి యూనిట్ కు దాతలు సహకరించాలని బుద్దరాతి భరణి ప్రసాద్ , దాసం బాబ్జి కోరారు . ఈ కార్యక్రమం లో దొండమూరి వెంకటేశ్వరరావు , సన్నిధి సూర్యనారాయణ గుప్తా పట్నాల బాబు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరాల వెంకన్న ను దర్శించుకున్న భక్తులు

అత్తిలి - డిసెంబర్14:( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామం లోగల వరాల వేంకటేశ్వరస్వామిని శనివారం సందర్భంగా అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ , తోమాల సేవ , విశేష అర్చనలు జరిపారు. భక్తులకు దేవాలయ కమిటీ సహకారం తో అన్నదానం జరిపారు. అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య తేజ ఆధ్వర్యంలో అర్చనలు జరిపారు. స్వామి వారిని విశేషంగా అలంకరించారు.



# భాష్యం విద్యార్థికి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం

పెనుమంట్ర, డిసెంబర్-14, ప్రభాతవార్త: పెనుగొండ భాష్యం పాఠశాల విద్యార్థి పర్వతం మనోజ్ (పదవ తరగతి మన సంస్కృతి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన రాష్ట్రీయ తెలుగు ప్రతిభా పరీక్ష లో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందినట్లు ప్రిన్సిపాల్ ఎన్ వెంకట అప్పారావు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ భవనంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ వేడుకలలో ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా ప్రశంసా పత్రం జ్ఞాపిక నగదు బహుమతిని అందుకున్నాడని తెలిపారు. మాకెంతో ఆనందదాయకమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ పిల్లలు ఒక స్పాంజ్ లాంటివారని వారికి అబ్సార్బ్ చేసుకునే శక్తి అమితమని మనం నీరు ఇస్తే నీరు, పాలిస్తే పాలు, చివరికి డ్రైనేజీ వాటర్ ఇస్తే డ్రైనేజీ వాటర్ అతివేగంగా స్పాంజిలా స్వీకరిస్తారు కాబట్టి పిల్లలకి ఏది ఇవ్వాలనేది తల్లిదండ్రులుగా గురువుగా సమాజంలోని పౌరులుగా మనమీద



ఆధారపడి ఉంది పిల్లల్ని తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులది గురువులది సమాజంది అని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని వెలికి తీసి వారిని ఒక అద్భుత ఖండాలుగా మారుస్తున్నటువంటి పోటీ పరీక్షలు గాని అందుకు సహకరిస్తున్నటువంటి విద్యా సంస్థలు గాని ఎంతో గొప్పవి అని కొనియాడారు.

# రాజీమార్గమే రాజమార్గం

## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఒకేరోజు 620 కేసుల పరిష్కారం




తణుకు (ప్రభాతవార్త) : రాజపడటం అంటే పలాయనం కాదని రాజీమార్గం రాజమార్గమని చైర్మన్ మరియు నాలుగవ అదనపు జిల్లా జడ్జి డి సత్యవతి అన్నారు. శనివారం తణుకులో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకుని మొత్తం 620 కేసులు రాజీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసుల రాజీ వల్ల విలువైన సమయము డబ్బు ఆదా అవుతుందన్నారు. శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు 73, సివిల్ కేసులు 19, బెంచ్ కోర్టు కేసులు 598, ప్రిలిటిగేషన్ కేసులు బ్యాంక్ 06, టెలిఫోన్ బకాయి కేసులు 09 రాజీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు పొతర్లంక సాయి రామ్, ఏవీ నాగ రాజు, బెంచ్ కోర్టు మెజిస్ట్రేట్ తాడి ఆంజనేయులు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూరంపూడి కామేష్, న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తణుకు సాగు నీటి సంఘం ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం

తణుకు డిసెంబర్ 14, (ప్రభాతవార్త) : తణుకు నియోజకవర్గం సాగు నీటి సంఘం ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ బలపరిచిన ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన సాగు నీటి సంఘం ఎన్నికల్లో ఆరిమిల్లి రాధాకృష్ణ బలపరిచిన కూటమి తరపున పోటీలో నిలబడిన 148 మంది (టీడీపీ-107, జనసేన-33, బిజెపి 8) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో 12 ప్రెసిడెంటు అభ్యర్థులు, 14 వైస్ ప్రెసిడెంటు అభ్యర్థులు, 122 మంది సభ్యులుగా ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ విజేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ, విజయం సాధించిన వారు తమ తమ పరిధిలోని సాగునీటి సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. వీరికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని మాటిచ్చారు.

## పాలకొల్లులో నేడు టు కె రన్ - హెూం మంత్రి సహా ఆమ్రపాలి తదితర ప్రముఖులు రాక

### ఆడపిల్ల దేశానికి భాగ్యలక్ష్మి, నడుంబించిన మంత్రి నిమ్మల



**ప్రభాతవార్త పాలకొల్లు :** పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఆదివారం ఉదయం 6 గంటలకు ఆడపిల్ల సంరక్షణ విద్య బంగారు భవిత పరిపూర్ణ రక్షణ తదితర అంశాలే నినాదంగా అందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా ముందడుగు వేయాలని కోరుతూ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి భారీ స్థాయిలో ప్రణాళిక రచించారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కలెక్టర్ నాగరాణి ఆమ్రపాలి సినీ చిత్ర ప్రముఖులు గాయనీలు పలువురు మహిళా కళాకారులు ఈ కార్యక్రమానికి ముందుంటారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రతిష్టకరంగా తీసుకుని నడిపిస్తున్నారు.

## మావుళ్ళమ్మ అన్నదానానికి విరాళం




భీమవరం డిసెంబర్ 14 ప్రభాతవార్త : శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి నిత్యాన్నదాననికి బెంగుళూరు కి చెందిన బి వెంకట నరసింహ మూర్తి 50000 యాభై వేలు రూపాయలు,ఎన్. కామేశ్వర సుహాస్ 50000 యాభై వేలు రూపాయలు విరాళం గా అందచేసారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదాలు ఫోటో అందచేసారు.

## జర్నలిస్టులపై దాడులకు నిరసనగా భీమవరంలో ఏపీయూడబ్ల్యూజే ఆందోళన

భీమవరం, డిసెంబరు14 ప్రభాతవార్త : ఇటీవల తెలుగు రాష్ట్రాల్లోజర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్( ఏపీయూడబ్ల్యుసి) ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మీడియాపై దాడులను నిరసిస్తూ భీమవరంలో జిల్లా పోలీసు సూపర్డెంట్ కార్యాలయంవద్ద నిరసన తెలిపారు.

## ఈ నెల 16 నుంచి పారిజాతగిరిలో ధనుర్మాస ఉత్సవాలు



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఈనెల 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతీ రోజూ ఉదయం 5.30 గంటల నుంచి ఏడు గంటల వరకు తిరుప్పావై సేవా కాలం, తీర్థప్రసాద గోష్టి, తిరుమల తిరుపతి దేవస్థానం ఆల్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు సౌజన్యంతో ఆలయ ప్రధానార్చకులు నల్లూరు రవికుమారాచార్యులుచే తిరుప్పావై ప్రవచనం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. జనవరి 8న దీపోత్సవం, 10న ముక్కోటి ఏకాదశి, 12న కూడారై ఉత్సవం, 13న భోగి పండుగ సందర్భంగా గోదా కళ్యాణం కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. నెల రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రాజ్యసభ సభ్యులను కలిసిన టీడీపీ నాయకులు




**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** రాజ్య సభ సభ్యులుగా ఎన్నికైన ఆర్.కృష్ణయ్య, బీదా మస్తాన్‌రావు, సానా సతీష్‌లను జంగారెడ్డిగూడెంకు చెందిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దానరి శ్యామ్ చంద్రశేషు, ఆచార్య వివేకనాందమూర్తి, పితాని ప్రసాద్, గుత్తుల మధులు కలిసి అభినందనలు తెలిపారు.

## అక్కంపేట పానకాల చెరువు నీటి సంఘం ఏకగ్రీవం



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** మండలంలోని అక్కంపేట పానకాల చెరువు నీటి సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఆకుల సుబ్రహ్మణ్యం, పోల్నాటి హరిబాబు, సభ్యులుగా మల్లాబత్తుల నరసింహస్వామి, పసుపులేటి రామకృష్ణ, పోల్నాటి శంకరం, సొంగా సూర్యారావులు ఎన్నికయ్యారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఆదేశాల మేరకు ఈ నీటి సంఘం ఏకగ్రీవమైంది. ఎన్నికల అధికారిగా ఐసీడీఎస్ సీడీపీవో బ్యూలా వ్యవహరించారు. నూతన నీటి సంఘం కార్యవర్గాన్ని టీడీపీ, జనసేన పార్టీల నాయకులు ఎలికే వరప్రసాద్, గంధం గోపాలకృష్ణ, తాడిపిరెడ్డి రాధాకృష్ణ, గొల్లమందల శ్రీనివాస్, పోల్నాటి సత్యనారాయణ, టి.నాగప్రసాద్, నులకాని జయబాబు తదితరులు అభినందించారు.

## ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు



పోడూరు, డిసెంబర్-14, ప్రభాతవార్త:మండలంలో పెనుమదం, మట్టపర్రు, వేడంగి కవిటం సాగునీటి సంఘాలకు టి సి మెంబర్లను ప్రెసిడెంట్ /వైస్ ప్రెసిడెంట్ లను శనివారం ఏకగ్రీవంగా ఎన్నోకోవడం జరిగిందని పోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ తెలిపారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు.

# పశుమాంస ఎగుమతి ఫ్యాక్టరీపై చర్యలేవీ

## - తణుకు గో సేవాసమితి ఆగ్రహం

తణుకు (ప్రభాత వార్త) : ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ ప్రజల ఆరోగ్యాలపై ప్రభావాన్ని చూపిస్తున్న పసుమాంస ఉత్పత్తి మరియు ఎగుమతి ఫ్యాక్టరీ పై ఇంతవరకు చర్యలు ఎందుకు తీసుకోలేదో సమాధానం చెప్పాలని ఆంధ్రప్రదేశ్ గో ఆధారిత, ప్రకృతి వ్యవసాయదారుల సంఘానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రామకృష్ణంరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తణుకు పట్టణంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణంలో తణుకు గోసేవా సమితి వారి ఆధ్వర్యంలో చర్చావేదిక ఏర్పాటు చేశారు. తేతలి గ్రామ పరిధిలో చట్టవ్యతిరేకంగా నిర్మాణాలు చేసుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్న లేహమ్ ఫుడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థపై చర్యలు తీసుకోవాల్సిన అధికారుల నిర్లక్ష్యంపై సమావేశంలో చర్చించారు. పశువధశాలపై గత 10 సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు వారిచ్చిన చట్టవ్యతిరేకమైన అనుమతులను ప్రశ్నించి ఇచ్చిన అనుమతులను ఉపసంహరించుకునేటట్లు చేసామని ఈ సందర్భంగా గుర్తు చేసారు. అదే అధికారులు పూర్వం చేసిన తప్పులే మరలా చేసి సదరు కబేళాకు కొమ్ము కాస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ



కార్యక్రమంలో పాల్గొన్న గో సేవాసమితి సభ్యుడు కొండ్రెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ ఈ సంస్థ సంస్థవారు తప్పుడు పత్రాలతో అధికారులను తప్పు దారి పట్టించిన విషయాలను గుర్తించి ఇప్పటికే రెండుసార్లు హైకోర్టు ద్వారా ఫ్యాక్టరీ మూతపడేలా కృషి చేశామని అయితే మూడోసారి అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తూ మరల అనుమతులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు. ఎన్ని ఉద్యమాలు జరిగిన ఆందోళనలు నిర్వహించినా అధికారులు తమ తప్పును సరిచేసుకునే ఆలోచనలో లేనట్లుగా కనిపిస్తోందన్నారు.

## హలో మాల - చలో గుంటూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఏలూరు టౌన్, డిసెంబర్ 14,ప్రభాత వార్త :** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు సూచనను వ్యతిరేకిస్తూ మాల సంఘాల ఫెడరేషన్ ఎం ఎస్ ఎఫ్ ఏలూరు జిల్లా నాయకులు తెలియజేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 గురించి భారత పార్లమెంటులో చర్చ జరగకుండా రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా సుప్రీంకోర్టు సూచన విచారకరం. దీనిని ఖండిస్తూ 15.2.2024వ తేదీన గుంటూరు జిల్లా నల్లపాడు లో జరిగే హలో మాల - చలో గుంటూరు భారీ సభకు లక్షలాదిగా తరలిరావాలని పత్రికా ముఖంగా తెలియజేశారు. మాలలు సింగిల్ లార్జెస్ట్ కులంగా ఉన్నారని తెలియజేశారు. మాలలను అణిచివేయాలని చూస్తే తిప్పి కొట్టడానికి మాలలు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. మాలలంటే మేధావులు,యోధులు, సంఘసంస్కర్తలు అని వ్యక్తులు అని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొండెం సంతోష్ కుమార్, డాక్టర్ ఎన్ఏడి పాల్, సిహెచ్ సంజీవ్ పళ్లెం ప్రసాద్, దాసరి రమేష్ దాసరి ఆంజనేయులు, అలగ రవికుమార్, మొండెం ఆనంద్, పాము శామ్యూల్, ఎరికపాటి విజయ్, కాపుదాసి రవి పాల్గొన్నారు.

# పారిజాతగిరికి భక్తుల తాకిడి

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి శనివారం భక్తుల తాకిడి కనిపించింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు విశేషంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి నిత్య పూజలతో పాటు అభిషేకాలు, అష్టోత్తర పూజలను నిర్వహించారు. కాగా, స్వామివారిని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీకాళహస్తి రాజరాజేశ్వరి తేజస్వి దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. తొలుత ఆమెకు ఆలయ అర్చకులు నల్లూరి రిషికేష్, కుమారాచార్యులు, రాఘవాచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.



అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు.

## నీటి సాగు నీటి వినియోగదారుల సంఘాలకు ఏకగ్రీవ ఎన్నిక

అత్తిలి - డిసెంబర్ 14 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం లోని అత్తిలి , మంచిలి , పాలూరు , ఉరదా ళ్ల పాలెం , ఆరవల్లి లోని సాగు నీటివినియోగదారుల సంఘాలకు ఏకగ్రీవ ఎన్నికలు జరిగినట్లు అత్తిలి తహసీల్దార్ దశిక వంశీ తెలిపారు. ఒక్కో సంఘం నుండి 12 మంది సభ్యులు ఏకగ్రీవ ఎన్నిక జరగ్గా , అధ్యక్ష , ఉపాధ్యక్షులు కూడా ఏకగ్రీవంగా ఎన్నకయినట్లు తహసీల్దార్ తెలిపారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన రెవెన్యూ సిబ్బందికి , నీటిపారుదల శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరవల్లి నీటిసంఘం అధ్యక్షునిగా గాదిరాజు వెంకట



కృష్ణ సత్యనారాయణ రాజు ఉపాధ్యక్షునిగా వెలగల శివరామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు.

## రైతులకు- ప్రభుత్వానికి మధ్య సాగునీటి సంఘ ప్రతినిధులు వారధిగా నిలవాలి


పెనుమంట్ర, డిసెంబర్-14, ప్రభాతవార్త : ఆయకట్టులోని రైతాంగ సమస్యలను పరిష్కారానికి సాగునీటి సంఘ ప్రతినిధులు కృషి చేయాలని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ కోరారు. శనివారం సాగునీటి సంఘాల ఎన్నికల ఏకగ్రీవంగా ఎంపిక కావడంతో మల్లిపూడి సాగునీటి సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి కాలువలలో నీటి సరఫరా, మురుగు కాలువల సమస్యలు, రైతులకు ప్రభుత్వానికి ఈ మధ్య సాగునీటి సంఘ ప్రతినిధులు వారిదిగా నిలవాలని ఆయన కోరారు. గత ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ వ్యవస్థను గత పాలకులు అస్తవ్యస్తం చేశారని ఇరిగేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సాగునీటి సంఘాల్లో పునర్జీవం పోసి వ్యవస్థను గాడిలో పెట్టాలన్నది ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయని ఐదేళ్లలో పూడిక తీసిన పాపాన్ని పోలేదని లాకులకు షట్టర్ లో లేని దుస్థితి



నెలకొందని గుర్తు చేశారు. రైతాంగ సమస్యలు పట్టని ప్రభుత్వం ఇంటికి పంపేందుకు రైతులంతా కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి చంద్రబాబుకు అధికారాన్ని అప్పగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, గుడిమెట్ల సుందర్ రామిరెడ్డి, గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, గంటా వీర వెంకట శ్రీనివాస్(వాసు), దండు నాగరాజు యార్ర రాద్దైయ గోపాల్, గూడూరు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా బాగా చదవాలి, వసతిగృహాల తనిఖీలో ఎం ఎల్ ఏ చిర్రి


జీలుగుమిల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త : విద్యార్థులంతా బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రం జీలుగుమిల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని, గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటిక సాంఘిక సంక్షేమ వసతిగృహం తనిఖీ చేసిన ఎమ్మెల్యే బాలరాజు రాజు స్టోర్ రూమును పరిశీలించారు. స్టోర్ రూం లో కాయ గూరలు తాజాగా లేకపోవడం పట్ల అసంతృప్తి రత్నం చేశారు. విద్యార్థులకు తాజా కూరలతో మెనూ అమలు చేయాలని సూచించారు. హాస్టల్ పని తీరు బాగుందని కితాబు ఇచ్చారు. హాస్టల్ అభివృద్ధికి రూ. 5.00 లక్షలు ప్రభుత్వం



కేటాయించిందన్నారు. అదేవిధంగా గిరిజం ఆశ్రమ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసి వార్డెన్ హాస్టల్లో అందుబాటులో లేకపోవడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలు పై (లెక్కలు) ప్రశ్నలు వేసిన సమాధానాలు సమాధానాలు చెప్పలేక పోవడం గమనార్హం.,

## చెరుకువాడ నీటి సంఘం అధ్యక్షుడిగా జవ్వాది పెద్రాజు ఎన్నిక

పోడూరు(పెనుగొండ ),డిసెంబర్-14, ప్రభాతవార్త: పెనుగొండ గ్రామపంచాయతీ చెరుకువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నికలలో అధ్యక్ష్యులుగా జవ్వాది పెద్రాజు, ఉపాధ్యక్ష్యులుగా గిరి నాగ రాజు ఎన్నుకొనబడ్డారు. టి సిలుగా సోడిపిండి సత్యనారాయణ, కునుకు శ్రీనివాస్, కొత్తాడ నరసింహారావు, తోట గోవిందరాజు, నల్లమిల్లి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి, కోసూరి వెంకట రామారావు, వెలగల నాగిరెడ్డి, పిల్లి శ్రీనివాసరావు, కడలి సూర్యనారాయణ, పూతినీడి సత్యనారాయణ ఎన్నుకొనబడ్డారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ శాస్త్రి, పెనుగొండ మండల రెవెన్యూ అధికారి జి. అనిత కుమారి, పెనుగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.సూర్యనారాయణ మూర్తి, ఇరిగేషన్ ఏ ఈ



గుబ్బల జయశంకర్, పట్టణ తెలుగుదేశం అధ్యక్ష్యులు కటికరెడ్డి నానాజీ, జనసేన పట్టణ అధ్యక్ష్యులు గుర్రాల సూరిబాబు, చిన్నం చిన్ని మరియు కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చాట్రాయి మండలంలో 15 నీటి సంఘాలు ఏకగ్రీవం

చాట్రాయి, డిసెంబర్ 14, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలోని 18 నీటి సంఘాలకు గాను 15 నీటి సంఘాలు ఏకగ్రీవమైనట్లు మండల తహసిల్దార్ డి ప్రశాంతి చెప్పారు. బూరుగుగూడెం లోని మూడు సాగునీటి సంఘాలు ఎన్నికలు వాయిదా పడ్డాయి. తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు సంబంధించి పోలవరం యర్రా రమేష్ , మంకొల్లు జగ్గవరపు భక్తవత్సల రెడ్డి, చాట్రాయి వెల్ది అప్పారావు చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చనుబండ పెద్ద చెరువు బొట్టు రమేష్, సూరంపాలెం సూరన్న చెరువు కందుల రమేష్, తుమ్మ గూడెం పెద్ద చెరువు బాల రఘుబాబు, చిన్నంపేట ముత్యాలమ్మ చెరువు చింత గీతాకృష్ణ, మొగళ్ళ చెరువు చెన్నం కృష్ణ,, చిత్తపూరు రామయ్య చెరువు బేతిన వీర రాఘవయ్య, ఊర చెరువు దామెర సింధూర్, అనకంవారి చెరువు సాదం వెంకటేశ్వరరావు లు చైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నరసింహారావుపాలెం పెన్నా చెరువు నాగ సత్యనారాయణ, జనార్ధరవరం బట్టల చెరువుకోకిలంపాటి రామారావు, ఉప్పు వాగు ఛానల్ వంగల సుబ్బారావు, సోమవారం పెద్ద చెరువు వెలువల ఏడుకొండలు , చాట్రాయి పెద్ద చెరువు తుమ్మల సాంబశివరావు, దీప చెరువు ఓరుగంటి రామారావు లు



ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' సెకండ్ సింగిల్ మీను ప్రోమో

విక్టరీ వెంకటేష్ చాలా సినిమాల్లో పోలీసు పాత్రలు పోషించినప్పటికీ ఆయన హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంలో క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. సినిమాలోని మేజర్ పార్ట్ ఎక్స్ పోలీసుగా,ఫ్యామిలీ మ్యాన్‌గా కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ రోజు, వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా, మేకర్స్ సెకండ్ సింగిల్ మీను ప్రోమో రిలీజ్ చేశారు. ప్రోమోలో వెంకటేష్ తన ఎక్స్ లవర్ మీను (మీనాక్షిచౌదరి)ని సరదాగా ఆటపట్టిస్తూ, అతని భార్య (ఐశ్వర్య రాజేష్) కూడా ఉల్లాసంగా ఉండే ఇంటి వేడుకను ప్రజెంట్ చేసింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ ఇద్దరూ సాంప్రదాయ దుస్తులలో కనిపిస్తుండగా, మీనాక్షిట్రెండీ ఎటైర్ కనిపిస్తుంది. స్టైలిష్ కాప్‌గా వెంకటేష్ అద్భుతమైన ట్రాన్స్ ఫర్మేషన్ ప్రోమోలో వండర్ ఫుల్ మూమెంట్. ఖాకీ యూనిఫామ్‌లో సన్ గ్లాసెస్‌తో ధరించి, వెంకటేష్ క్లాసిక్ కాప్ లుక్‌లో కనిపించారు. సీక్వెన్స్‌లోని గ్లింప్స్ కథాంశంలోని బ్రెత్ టేకింగ్ పార్ట్‌ని సూచిస్తుంది, అతని డైనమిక్ ప్రజెన్స్ అభిమానులని కట్టిపడేసింది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ పాట ఫస్ట్ సింగిల్ లాగానే క్యాచీగా ఉంటుందని హామీ ఇచ్చింది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని సమీర్ రెడ్డి నిర్వహిస్తుండగా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్‌కబ్రా, చిట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు.



# 'మెంటల్ మనదిల్' ఫస్ట్ లుక్ రిలీజ్

సెన్సేషనల్ కంపోజర్ ట్యాలెంటెడ్ యాక్టర్ జివి ప్రకాష్ కుమార్, క్రియేటివ్ ఫిల్మ్ మేకర్స్ సెల్వరాఘవన్ దర్శకత్వంలో కంటెంట్ బేస్డ్ మూవీ మెంటల్ మనదిల్‌లో హీరోగా నటిస్తున్నారు. సూపర్ స్టార్ ధనుష్ సోషల్ మీడియా ద్వారా ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేసి సినిమా గొప్ప విజయం సాధించాలని టీంని విష్ చేశారు. ఈ చిత్రంలో మాధురి జైన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రతిభావంతులైన నటీనటులు కీలక పాత్ర పోషిస్తున్నారు. అరుణ్ రామకృష్ణన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. బాలాజీ ఎడిటర్, ఆర్.కె. విజయ్ మురుగన్ ఆర్ట్ డైరెక్టర్. దినేష్ గుణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ప్యారలల్ యూనివర్స్ ప్రొడక్షన్ హౌస్ కోసం జివి ప్రకాష్ కుమార్ దీనిని నిర్మిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ కంటెంట్ డ్రివెన్ హీరోగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. 7జి రెయిన్‌బో కాలనీ, ఆడవారి మాటలకు అర్థాలే వేరు లాంటి క్లాసిక్స్ అందించిన సెల్వరాఘవన్ నుంచి వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు వున్నాయి. సెల్వరాఘవన్, ఇసై అరసన్ జివి ప్రకాష్ కుమార్ లది క్రేజీ కొలబారేషన్. మెంటల్ మనదిల్ ఫస్ట్ లుక్ అభిమానులు, సినీ వర్గాల్లో అంచనాలను పెంచింది.



# 'గేమ్ ఛేంజర్'లో రామ్ చరణ్ పాత్ర భేష్

సంచనాలకు కేరాఫ్‌గా మారిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో ముఖ్య పాత్రను పోషించిన శ్రీకాంత్ మీడియాతో చిత్ర విశేషాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే..

**గేమ్ చేంజర్‌లో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

శంకర్‌తో పని చేయాలని ప్రతీ ఒక్క ఆర్టిస్ట్‌కు ఉంటుంది. గేమ్ చేంజర్ కథ ఆయన ఫస్ట్ హాఫ్ చెప్పినప్పుడు ఈ పాత్రను నాకు ఎందుకు చెబుతున్నారా? అని అనుకున్నాను. సెకండాఫ్ చెప్పిన తరువాత ఈ పాత్రను కచ్చితంగా నేనే చేయాలని అనుకున్నాను. నా కారెక్టర్ అంత బాగా ఉంటుంది. గెటప్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఈ ప్రోస్థటిక్ మేకప్‌కే నాలుగు గంటలు పట్టేది.




**ప్రోస్థటిక్ మేకప్‌లో నటించడం ఎలా అనిపించింది?**

నేను ఇంత వరకు ప్రోస్థటిక్ మేకప్ వేసుకుని నటించలేదు. కానీ అలాంటి మేకప్ ధరించి నటించడం చాలా కష్టం. చెమటలు పట్టినా మేకప్ మారిపోతుంది.

**శంకర్ గారి వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంది?**

శంకర్ పనితనం గురించి నేను కొత్తగా చెప్పాల్సిన పని లేదు. ఆయన చాలా సహనంతో ఉంటారు. అనుకున్నది అనుకున్నట్టు వచ్చే వరకు టేక్స్ తీసుకుంటూనే ఉంటారు. ప్రతీ కారెక్టర్‌ను ఆయన నటించి చూపిస్తారు.

**గేమ్ చేంజర్‌లో మీ పాత్ర నెగెటివ్ షేడ్స్‌లో ఉంటుందా? పాజిటివ్‌గా ఉంటుందా?**

నా పాత్రలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. చాలా సస్పెన్స్‌లు ఉంటాయి. అవన్నీ చెప్పొద్దని అన్నారు. గెటప్ వేసిన వెంటనే ఆ క్యారెక్టర్ తాలుకా షేడ్స్ అన్నీ వచ్చేస్తాయి. నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. సినిమాకు చాలా ముఖ్యమైన క్యారెక్టర్. ఇంత మంచి అవకాశం రావడం అదృష్టం.

**ఎవరితో ఎక్కువ కాంబినేషన్ సీన్స్ ఉంటాయి?**

ఎస్ జే సూర్య, జయరాం, సముద్రఖని, రామ్ చరణ్ ఇలా అందరితోనూ సీన్లు ఉంటాయి. ఎస్ జే సూర్య పాత్రచాలా డిఫరెంట్‌గా ఉంటుంది. సరిపోదా శనివారం పాత్రను మించేలా ఉంటుంది.

**గెటప్ చాలా కొత్తగా ఉంది కదా.. ఈ లుక్‌ను ఎలా ఫైనల్ చేశారు?**

మా తండ్రి గెటప్‌ను చూసే నాకు ఈ క్యారెక్టర్ లుక్‌ను ఫిక్స్ చేశారు. గెటప్ వేసుకుని నేరుగా ఇంటికి వెళ్లాను. మా అమ్మ నన్ను చూసి షాక్ అయ్యారు. అప్పుడు నా గెటప్ సరిగ్గా సెట్ అయిందని అనుకున్నాను.

**రామ్ చరణ్ మళ్లీ వర్క్ చేశారు? అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమైనా గమనించారా?**

గోవిందుడు అంద రివాడేలే చిత్రం టైంలో రామ్ చరణ్ చాలా యంగ్. ఇప్పుడు చాలా ఎదిగాడు. గ్లోబల్ స్థాయికి ఎదిగాడు.

# మీడియా ఫండ్ కోసం విల్ స్మిత్‌తో చర్చలు

నటుడు, నిర్మాత విష్ణు మంచు నేతృత్వం లోని మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ టెక్ ఫండ్ అయిన తరంగ వెంచర్స్‌లోకి హాలీవుడ్ స్టార్ విల్ స్మిత్‌ను దించాలని ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు విల్ స్మిత్‌ని కీలక భాగస్వామిగా చేరడానికి చివరి దశ చర్చలు జరుగుతున్నాయి. 50 మిలియన్ల ఫండ్, మరో 50 మిలియన్ల పొటెన్షియల్ ఎక్స్ టెన్షన్ కోసం పెట్టుబడిగా పెట్టనున్నారు. మీడియా, వినోద రంగంలో ఆవిష్కరణలను పెంచడం లక్ష్యంగా ఈసంస్థ పని చేస్తుంది. మారుతున్న సాంకేతికతలు, వీగిగి ప్లాట్‌ఫారమ్‌లు, యానిమేషన్, గేమింగ్, బ్లాక్‌చెయిన్, ఎఆర్, విఆర్, ఎఐ వంటి అధునాతన సాంకేతి కత వంటి పరిశ్రమలలో పెట్టుబడి పెట్టాలని యోచిస్తున్నారు. ఇది ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో మద్దతు ఇవ్వడానికి కూడా ప్రయత్ని స్తుంది. ఈ తరంగ వెంచర్స్‌లో భారతీయ నటుడు, నిర్మాత, వ్యవస్థాపకుడు మంచు విష్ణు, దశాబ్దాల అనుభవం ఉన్న ఆర్థిక నిపుణురాలు అద్రిశ్రీ, రియల్ ఎస్టేట్ అండ్ పెన్షన్ ఫండ్స్‌లో కెనడియన్ పెట్టుబడిదారు ప్రద్యుమన్ ఝులా, భారతీయ మీడియాలో అనుభవజ్ఞుడైన వినయ్ మహేశ్వరి, హాలీవుడ్ స్టార్ విల్ స్మిత్, పెట్టుబడిదారుల సంబంధాలు మరియు ఫండ్ కార్యకలాపాలలో నిపుణులైన దేవేష్ చావ్లా, సతీష్ కటారియా భాగస్వాములుగా ఉండనున్నారు. భారతదేశం, డెలావేర్‌లో రిజిస్టర్ చేయబడిన ఈ ఫండ్ వినోద పరిశ్రమలో స్టార్టప్‌లకు ఆర్థిక మద్దతును మాత్రమే కాకుండా వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుంది. ఈ ఫండ్ మీడియా, వినోదం భవిష్యత్తును పునర్నిర్మించడానికి ఒక ముఖ్యమైన అడుగ్గు అని విష్ణు మంచు చెప్పారు. సృజనాత్మకతను సాంకేతికతతో కలపడమే దీని ప్రాముఖ్యత అని చెప్పారు. వచ్చే వారం ప్రత్యేకమైన ఇన్వెస్టర్ బ్రీఫింగ్ ఫండ్ ప్రారంభానికి వేదికను ఏర్పాటు చేస్తున్నారు.



సంజీదా షేక్ నయా లుక్



# 'ప్రొడక్షన్ నం3' కి చియాన్63 వర్కింగ్ టైటిల్

వెర్సటైల్ హీరో చియాన్ విక్రమ్, మండేలా, మావీరన్ (తెలుగులో మహావీరుడు)చిత్రాలతో ప్రశంసలు అందుకునన్న క్రియేటివ్ డైరెక్టర్ మడోన్ అశ్విన్‌తో కొలాబరేట్ అవుతున్నారు. ఈ చిత్రానికి చియాన్63 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు, శాంతి టాకీస్ ప్రొడక్షన్ నంబర్ 3గా నిర్మాత అరుణ్ విశ్వ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు, ఈ కొలాబరేషన్ అశ్విన్ క్రియేటివిటీ, విక్రమ్ పవర్‌హౌస్ పెర్ఫా ర్మెన్స్ బ్లెండ్ చేసి మరపురాని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనుంది. మడోన్ అశ్విన్ విక్రమ్‌కు సరిపోయే సబ్జెక్ట్‌తో సరికొత్త అవతార్‌లో చూపించ బోతున్నారు. ఈ చిత్రం త్వరలో ప్రారంభమవు తుంది. నిర్మాత అరుణ్ విశ్వ మాట్లాడుతూ, దేశంలోని అత్యుత్తమ నటులలో ఒకరైన చియాన్ విక్రమ్ సర్‌తో కలిసి మా ప్రొడక్షన్ నంబర్ 3ని ప్రకటించడం మాకు చాలా సంతోషంగా వుంది. అతని ప్రయాణం ఎందరికో స్ఫూర్తినిస్తుంది. మనకు ఎన్నో చిరస్మరణీయమైన పాత్రలు, సంచలనాత్మక చిత్రాలను అందించిన నటుడితో చేతులు కలపడం మాకు గౌరవం. ఈ చిత్రానికి మండేలా, మావీరన్‌లను అందించిన అత్యుత్తమ డైరెక్టర్ మడోన్ అశ్విన్ దర్శకత్వం వహించనున్నారు. ప్రొడక్షన్ హౌస్‌గా, మేము రెండవసారి మడోన్‌తో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. మేమంతా కలిసి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే చిత్రాన్ని అందించబోతున్నాం అన్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలను మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. తారాగణం: చియాన్ విక్రమ్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: మడోన్ అశ్విన్ నిర్మాత: అరుణ్ విశ్వ, బ్యానర్: శాంతి టాకీస్ పీఆర్వో: వంశీ శేఖర్.



# సెన్సేషనల్ కంటెంట్‌తో 'యుఐ మూవీ'

సూపర్ స్టార్ ఉపేంద్ర మచ్ ఎవైటెడ్ ఫ్యూచరిస్టిక్ ఎక్స్‌ట్రావగంజా యుఐ ది మూవీతో అలరించడానికి సిద్ధంగా వున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులోగ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం డిసెంబర్ 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా సూపర్ స్టార్ ఉపేంద్ర విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**యుఐ కాన్సెప్ట్, ఐడియా ఎలా మొదలైంది?**

మన ఎడ్యుకేషన్ సిస్టంలో ఏ ఫర్ ఆపిల్.. బి ఫర్ బ్యాట్.. ఇలా నేర్పించారు. వాళ్లు ఏం చెప్తే అది బైహార్ట్ చేసుకుని దాన్నే నేర్చుకున్నాం. అదొక సిస్టంలాగా మారిపోయింది. దీనివలన మన థింకింగ్ కెపాసిటీ తగ్గిపోయింది. అప్పుడే ఏ ఫర్ ఆపిల్ తో ఇంకొన్ని వర్డ్స్ చెప్పుంటే మన ఆలోచన మరోలా ఉండేది. నా కథల్లో కూడా అలాంటి ఏదైనా ఒక కొత్త ఆలోచననే చెప్పాలనే ప్రయత్నం చేస్తుంటాను.

**అమీర్ ఖాన్‌ని కూడా మీ సినిమా కదిలించింది కదా?**

అమీర్ ఖాన్ చాలా బిగ్ స్టార్. ఆయనకి మా సినిమా నచ్చడం చాలా ఆనందంగా ఉంది. అదంతా ఆయన గొప్పతనం. ఆయన సినిమా గురించి మాట్లాడారు. అది మాకు చాలా హెల్ప్ అయింది.

**మీ సినిమాల్లో ఒక ఆవేశం ఉంటుంది. అలాంటి కథలు చెప్పాలనే ధైర్యం మీకు ఎలా వచ్చింది?**

ఏమో నాకే తెలియదండి. నాకు చెప్పాలనిపించింది సినిమా ద్వారా చెప్పేస్తాను. ఏంజెల్స్ వెళ్లడానికి భయపడే దారిలో.. ఒక ఫూల్ వెళ్తాడని సామెత ఉంది. బహుశా ఆ గట్ ఫీలింగ్‌తో వెళ్తున్నానేమో (నవ్వుతూ).

**ఈ సినిమా వార్నర్ వీడియోలో కల్కి లాంటి కాంప్లెక్స్ కనిపించింది.. దాని గురించి చెప్పండి?**

అందులో మైథిలాజికల్ కల్కి చూశారు. ఇందులో సైకలాజికల్ కల్కి చూస్తారు (నవ్వుతూ)

**మీ క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంది. లుక్ పరంగా ఎలాంటి కేర్ తీసుకున్నారు?**

నిజానికి లుక్ విషయంలో ఇందులో చాలా పెద్ద ప్రాసెస్ ఉంటుంది. ఏడాది స్క్రిప్ట్‌కి పడితే మరో ఏడాది లుక్, క్యారెక్టర్ డిజైన్‌కే పడుతుంది.

**యూ ఐ టెక్నికల్ వాల్యూస్ గురించి?**

ఆర్ట్ డైరెక్టర్ శివకుమార్ ఒక సర్రియల్ వరల్డ్ క్రియేట్ చేశారు. చాలా డిఫరెంట్ సెట్స్ డిజైన్ చేశాం. ఇందులో ఉండే సెట్స్ మొదట్లో చూసినప్పుడు చాలా విచిత్రంగా ఉంటాయి. తర్వాత డీకోడ్ చేసినప్పుడు దాని వెనుక ఉన్న మీనింగ్ అర్థం అవుతుంది. అజ్నీస్ లోక్ నాథ్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్ ప్లస్ పాయింట్. తను పాన్ ఇండియా మోస్ట్ సక్సెస్ఫుల్ మ్యూజిక్ డైరెక్టర్. నాకు చాలా టైం ఇచ్చి చాలా వండర్ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు.



# తెరపైకి 'తెలియదు.. గుర్తులేదు..మర్చిపోయా'

చెన్న క్రియేషన్స్ బ్యానర్‌పై "తెలియదు.. గుర్తులేదు.. మర్చిపోయా" అనే సినిమా నిర్మించడం అయినది.. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉండగా డైరెక్టర్ వెంకటేష్ వీరవరపు మీడియాతో మాట్లాడుతూ, ఎజె కథలు సంస్థ ద్వారా నాకు ఈ సినిమా అవకాశం వచ్చింది. జంధ్యాల స్లాప్‌స్టిక్ కామెడీకి పునాది వేశారు ఆ రోజుల్లో.. అలాంటి స్లాప్‌స్టిక్ కామెడీని మళ్ళీ మీ ముందుకు తీసుకువస్తున్నాను అని ధైర్యంగా చెప్పున్నాను.. ఈ చిత్రంలో మెయిన్ లీడ్‌గా చేస్తున్న నివాస్ కూడా పక్కనే ఉండి తన ఈ సినిమా ప్రస్థానం కూడా తెలియచేసారు. ఎఐ కథలు సంస్థ ద్వారా తనకి మెయిన్ లీడ్‌గా అవకాశం వచ్చిందని చెప్పారు. వైజాగ్‌లో స్టడీస్ కంప్లీట్ అవ్వగానే.. ఈసినిమాలో సీనియర్ ఆర్టిస్టులుతో పని చెయ్యడం చాలా ఆనందంగా ఉందని.. చెప్పారు.. చిత్రం: తెలియదు.. గుర్తులేదు.. మర్చిపోయా.. డైరెక్టర్: వెంకటేష్ వీరవరపు కథ: ఎ.జె.కథలు, సంగీతం: అజయ్ పట్నాయక్.



# 'సూర్య 45' హీరోయిన్‌గా సౌత్ క్వీన్ త్రిష

హీరో సూర్య మెగాఎంటర్‌టైనర్ సూర్య 45 ఇటివలే గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. మల్టీ ట్యాలెంటెడ్ ఆర్జే బాలాజీ ఈ మాగ్నమ్ ఓపస్‌కి దర్శకత్వం వహిస్తున్నారు. జోకర్, అరువి, ధీరన్ అధిగారం ఒంద్రు, ఖైదీ, సుల్తాన్, ఒకే ఒక జీవితం, ఫర్హానా వంటి బ్లాక్‌బస్టర్‌లను రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్‌పై ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రొడక్షన్ హౌస్ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో సౌత్ క్వీన్ త్రిష హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ప్రాజెక్ట్‌లోకి వెల్ కం చెబుతూ రిలీజ్ చేసిన పోస్టర్‌లో త్రిష చరిస్మాటిక్ ప్రజెన్స్ కట్టిపడేసింది. ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు హై బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2025 సెకండ్ హాఫ్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలోని మిగతా నటీనటులు, టెక్నిషియన్స్ వివరాలని త్వరలో మేకర్స్ తెలియజేస్తారు.



# ఆత్మవిశ్వాసం ఆమె అందం..

**మోడలింగ్ రంగంలో అడుగు పెట్టే ప్రతి ఒక్కరి కల వేదిక ఖిమిస్ యూనివర్స్ఖి పోటీల్లో భాగంగా అందరినీ పరిచయం చేస్తున్నారు. అలా ఆమె పేరు వినబడగానే ఒయ్యారంగా వేదికపైకి వచ్చింది. బొల్లివ్యాధితో ఉన్న తనను చూసి అవాక్కయ్యారంగా, అంతలోనే ఆమె కళ్లనిండా కనిపించిన ఆత్మవిశ్వాసాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ప్రపంచ అందాల పోటీలో బొల్లి వ్యాధితో తొలి పోటీదారురాలిగా చరిత్ర సృష్టించింది. 34 ఏళ్ల లొజీనా సలా.**



సంకల్పం, సానుకూల దృక్పథంతో ఏదైనా సాధ్యమే అనే లొజీనా ఈజిప్ట్ తరపున మిస్ యూనివర్స్ పోటీలో ఉంటుంది. ఖిఇది ప్రారంభం మాత్రమే... భవిష్యత్తులో మరిన్ని విజయాలు. సాధిస్తాఖినని గర్వంగా చెబుతున్న బొజీనాకు బాల్యం మాత్రం ఓ పీడకల. ఈజిప్టులోని అలెగ్జాండ్రియాలో పుట్టిన ఈమె తన ఎనిమిదేళ్ల వయసులో బొల్లి వ్యాధికి గురైంది. ఈమె ముఖం చేతులు, కాళ్లపై పెరిగిన తెల్లమచ్చలు చూసి అంటరాని వ్యాధి అంటూ భయంతో తోటిపిల్లలు స్నేహం చేసేవారు కాదు. మైదానంలోనూ అవే అవమానాలు, ఆత్మన్యూనతతో స్కూల్ నుంచి రాగానే తన గదికే పరిమితమయ్యేది.

**అంగీకరించా....** 15 ఏళ్ల వయసులో నన్ను నేను అంగీకరించడం మొదలు పెట్టా. ఇది శారీరకంగా వచ్చే వ్యాధి అని అర్థమైంది.



ఏ అందమైతే వాడు లేదని విమర్శిం చారో.. వారెదుటే ఏదైనా సాధించి చూపించాలనిపించేది. న్యూయార్క్ ఇంటర్నేషనల్ బ్యూటీ స్కూల్లో గ్రాడ్యుయేషన్ చేసి ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్‌‌ మోడలింగ్ రంగంలోనూ కెరియర్ ప్రారంభించడంతో పాటు మహిళలు, పిల్లల సంక్షేమం కోసం సేవలను అందించడానికి దుబాయిలో బియాండ్ ద సర్ఫేస్ మూవ్మెంట్ ప్రారంభించబడింది. మహిళాసాధికారత, సమగ్రతను ప్రోత్సహించడానికి దీన్ని వేదికగా చేశా. బెదిరింపులు, వేధింపుల నుంచి బయటపడొచ్చంటూ పిల్లలకు అవగాహన కలిగించడానికి దుబాయ్. విద్యాశాఖ సహకారంతో పాఠశాలలన్నీ సందర్శి స్తున్నా. యూనిసెఫ్, ఫోర్బ్స్ కలిసి పనిచేస్తున్నానని చెబుతున్న లొజీనా కృషికి ద మోస్ట్ ఇన్‌స్పైరేషనల్ ఉమన్ వంటి అవార్డులు వచ్చాయి.

**అందాల పోటీ..** మోడల్ కావాలనుకుంటున్నానని చెప్పినప్పుడు లొజీనాను అంతా హేళన చేశారు. అదే ఈమెకు భవిష్యత్తులో ప్రపంచవేదికపై అందాల పోటీల్లో పాల్గొనాలనే లక్ష్యాన్నిచ్చింది మనసు చెప్పింది. వినండి. ఆత్మవిశ్వాసంతో అడుగేస్తే విజయం దక్కుతుందంటుంది. మోడలింగ్‌లో తొలిసారి వేదికపైకెక్కినప్పుడు అంతా అవమానించినా వెనకడుగు వేయలేదు. తానేంటో నిరూపించి అందరిలో స్ఫూర్తినింపింది. ఖిఅందమంటే శరీరానికి సంబంధించినది మాత్రమే కాదు, సేవందించే మనసు కూడా అందమైనదే. టాప్10లో నిలవడం గర్వంగా ఉంది అంటోంది. □

# కూరగాయల పొడులతో భారీ వ్యాపారం..

**రెండెకరాల్లో వేసిన ఎండుమిర్చి పంటను చూసి ఆ రైతు సంబరపడిపోయాడు. తీరా పంట కోయించడానికి కూలీలకిచ్చే డబ్బు కూడా రాదని పొలంలోనే వదిలేశాడు. అప్పుడా తండ్రి పడిన ఆవేదనను దగ్గర నుంచి చూసి ఆలోచనల్లో పడింది ఒడపల్లి కీర్తిప్రియ. అప్పట్నుంచి సేద్యాన్ని బరువుగా కాకుండా ఆదాయ వనరుగా సాగు చేసే మార్గాలను అన్వేషించింది. చివరికి కూరగాయలు, ఆకుకూరల పొడులు, డ్రై వెజిటబుల్స్ తయారుచేసి దేశవిదేశాలకు విక్రయిస్తోంది. తన ప్రయాణాన్ని తెలుసుకుందాం..**



మాది సూర్యాపేటజిల్లా, తొండ తిరుమలగిరి. నాన్న ఒడపల్లి వెంకన్న, అమ్మ విజయలక్ష్మి. ముగ్గురం ఆడపిల్లలం. హెడ్కానిస్టేబుల్గా పనిచేస్తూనే నాన్న వ్యవసాయం కూడా చేసేవారు. నేను 8వ తరగతిలో ఉన్నప్పుడు రెండెకరాల్లో మిరప వేశారు. బాగా పండింది. రోజులు గడుస్తున్నా కోయించకపోవడం చూసి కారణం అడిగాను. మార్కెట్ ధర... కోయించడానికి ఇచ్చే కూలి డబ్బులకు కూడా సరిపోదని వృదాగా వదిలేశానని చెప్పారు. అప్పుడు నాన్న పడిన బాధ చూశా, అప్పుడే అనుకున్నా...



సాగుని లాభసాటిగా మార్చడానికి నేనేదైనా చేయాలని, అది మొదలు ఎక్కడైనా మిర్చి, కారం ప్యాకెట్లను చూస్తే చాలు నాన్న గుర్తొచ్చేవారు. వేసవిసెలవుల్లో పెద్దనాన్న వాళ్లూరు వెళ్లినప్పుడు రైతులను గమనించేదాన్ని, ఎప్పటికైనా ఆహారోత్పత్తులకు సంబంధించి వినూత్నంగా ఏదైనా వ్యాపారం చేయాలని భావించా,

**అమ్మ చేసేవి వచ్చి..** బిటి పిలానీలో బీఫార్మసీ చేశా. ఆపై హైదరాబాద్‌లోని ఓ ఇంక్యుబేటర్‌కెళ్లి ఆలోచన చెబితే ఎంఎ చదవమని సలహా ఇచ్చారు. ఐఐఎం కోల్కతాలో ఎంబీఏ చేశా. అక్కడే రకరకాల బిజినెస్ మోడ్ స్టార్టప్స్ పై అవగాహన పెరిగింది. ఆ తర్వాత ఓ ప్రముఖ బ్యాంకు సిఈఓ ఆఫీసులో ఉద్యోగం చేసినప్పుడు సంస్థనెలా నిర్వహించాలనేది నేర్చుకున్నా. ఆపై ఓ స్టార్టప్లో పనిచేశా. ఈ క్రమంలో కొన్నాళ్లు బెంగళూరు, ముంబైలో ఉండేదాన్ని. అప్పుడు వంట చేయడానికి సమయం దొరికేది కాదు. దీనితో అమ్మ నాకోసం టొమాటో, క్యారెట్, మామిడి వంటివన్నీ ఎండబెట్టి ఒరుగులు, పొడులుగా పంపించేది. వాటితో రుచిగా వంట క్షణాల్లో పూర్తయ్యేది. దాంతో అమ్మ చిన్నతో స్టా ప్రారంభించేలా చేశా. నాకు పంపించే ఒరుగులు, పొడుల్లాంటివే ఆన్‌లైన్‌లో విక్రయిం చడం ఎలానో నేర్పాను. ఆహారంలో అందరికీ పోషకాహారంపై అవగాహన పెరిగిన సమయంలో ఉద్యోగం మానేసి, వ్యాపారంలోకి అడుగుపెట్టా.

**15 రకాల్లో....**తొండ తిరుమలగిరిలో 6వేల చదరపుటడుగుల్లో ఫ్యాక్టరీ కట్టాం. మరో పరిశోధన కూడా చేశా. అక్కడ ఏయే పంటలు పండు తాయి, మట్టి సారం వంటివన్నీ పరీక్షి ంచాం. ఇక్రిశాట్ వంటి పరిశోధనాప్రాంతాలకెళ్లి సలహాలు, సూచనలు తీసుకున్నా. స్థానిక హార్టీకల్చర్ ప్రభుత్వ విభాగం అధికారులు, చుట్టుపక్కల రైతులను సంప్రదించారు. ప్రపంచవ్యాప్తంగా మునగాకు, బీట్రూట్ పొడులకు డిమాండ్ ఉందని గుర్తించింది. ఆ తర్వాతే 'కో ఫుడ్స్' ప్రారంభించా. ఆకుకూరలు సహా బీట్రూట్, మునగ, టొమాటో, క్యారెట్, పసుపు, గోంగూర 15 రకాల పొడులు, టొమాటో, పచ్చిమిర్చి, కరివేపాకు స్థానిక డీహైడ్రేట్ మొదలుపెట్టా. ఈ ఉత్పత్తుల న్నింటికీ ఎఫ్ఎస్ఎస్ఐ ముద్ర ఉంది. తక్కువ సమయంలో వంట పూర్తి చేయడంతో పాటు వంట కాల రుచినీ మా పొడులు పెంచుతాయి. ఇవి రెండేళ్ల పాటు నిల్వ ఉంటాయి. నెలకు 25 టన్నుల ఉత్పత్తులను వినియోగిస్తున్నాం. బీ2 సీ, బీ2బీలోనూ ఆర్డర్లు వస్తాయి. 20మందికిపైగా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నా. ఇలా రైతులకూ చేయూతనిస్తున్నా. బ్యూటీ, ఇతర ఫుడ్ బ్రాండ్స్ కలిసి పనిచేస్తున్నాం. త్వరలో పండ్ల పొడులు, ఇన్‌స్టెంట్ ఆహారోత్పత్తులు చేయనున్నాం. □

# పిల్లల్లో గురక పెట్టే అలవాటు..



మా బాబు చెప్పినట్లు వినడంలేదు... మా పాపకి కోపమెక్కువ... చాలామంది తల్లిదండ్రుల ఫిర్యాదులు ఇవే ఉంటాయి. మా పిల్లలు ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నారు? అని దిగులుపడేవారు ఎక్కువ అయితే, వారికి నిద్రలో గురక పెట్టే అలవాటు ఉందేమో ఒకసారి చెక్ చేయండి. ఎందుకంటే, గురక కూడా పిల్లల్లో ప్రవర్తనలోపాలు తలెత్తడానికి కారణమవుతోందని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్: సుదీర్ఘకాలం పరిశోధించింది. అందుకోసం 910 ఏళ్లున్న 12 వేలమంది పిల్లలను ఎంపిక చేస్తారు. వాళ్లు యవ్వనంలోకి వచ్చేదాకా ప్రతిఏడాది గురక, కాగ్నిటివ్ సామర్థం, ప్రవర్తన వంటి వాటిని అనేక కోణాల్లో పరీక్షి ంచారు. వారానికి మూడు కంటే ఎక్కువసార్లు గురకపెడుతోన్న వాళ్లలో... తరగతులు శ్రద్ధగా వినకపోవడం, ఇతరులతో కలవకపోవడం, భావోద్వేగాలనూ, పంచుకోలేకపోవడం... వంటి లక్షణాలను గుర్తించారట. అయితే జ్ఞాపకశక్తిలోనూ, కాగ్నిటివ్ సామర్థ్యాలలోనూ ఎలాంటి మార్పులూ లేవట. కాబట్టి, పిల్లల ప్రవర్తనలోపాలు ఉంటే వైద్యులను సంప్రదించి గురకకు కారణాలను తెలుసుకోవాలని సూచిస్తున్నారు శాస్త్రవేత్తలు. కొందరు తల్లిదండ్రులు ఈ లక్షణాలను ఏడీహెచ్ అనుకొని పొరబడుతున్నారట కూడా. అందుకే పిల్లల గురకను నిరక్ష్యం చేయకుండా నిద్రవేళలు సరిచేయాల్సిన అవసరం లేదని సూచిస్తున్న నిపుణులు. □

# నాన్‌వెజ్ బిర్యానీ రుచులు

వేడుక.. పార్టీ.. సంతోష సందర్భం ఏదైనా సందడంతా బిర్యానీదే..కొత్తిమీర, పుదీనా పరిమళాలు.. కమ్మని నెయ్యి సువాసనలు, ఘాటైన మసాలాలు.. ఘుమఘుమలాడే రుచులతో.. వావ్ అనిపించే మటన్, చికెన్, ఫిష్, ప్రాన్స్, బిర్యానీలు మీ కోసం సిద్ధంగా ఉన్నాయి. లాగించేయండి మరి.

## మటన్ బిర్యానీ

**కావాల్సినవి :** మారినేషన్ కోసం: మటన్-కేజీన్నర, అల్లంవెల్లులి ముద్ద-ఒకటిన్నర చెంచా, పసుపు-అర చెంచా, నిమ్మరసం, కారం, పెరుగు-రెండు చెంచాల చొప్పున, గరంమసాలా-చెంచా, ఉప్పు-తగినంత, తరగిన పచ్చిమిర్చి-రెండు, వేయించిన ఉల్లిపాయ ముక్కల కోసం... నూనె-నాలుగు పెద్ద చెంచాలు, ఉల్లిపాయలు-ఏడెనిమిది (సనననగా ముక్కలుగా)

**దమ్ బిర్యానీ కోసం :** బాస్మతి బియ్యం-కెజి, నూనె-చెంచా, నెయ్యి-మూడు పెద్ద చెంచాలు, మసాలాదినుసులు (దాల్చిన చెక్క, ఇలాచీ, బిర్యానీ ఆకులు), కుంకుమపువ్వు కలిపిన పాలు- కొన్ని .



**తయారీ :** వెడల్పాంటి గిన్నెలో మటన్, అల్లం వెల్లుల్లి ముద్ద, నిమ్మరసం, పసుపు, కారం, గరం మసాలా, ఉప్పు, పచ్చిమిరపకాయ ముక్కలు వేసి బాగా కలపాలి. దీనికి పెరుగు పచ్చిబొప్పాయి తురుము జత చేయాలి. ఇందులోనే కొత్తిమీర, పుదీనా ఆకులు, వేయించిన ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని దాదాపు ఏడెనిమిది గంటలు ఫ్రిజ్‌లో పెట్టాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి కాస్త నూనె వేసుకోవాలి. అది వేడయ్యాక ఉల్లిపాయ ముక్కలను వేసి కరకరలాడే వరకు వేయించాలి. మరోవైపు బియ్యానినన అరగంట నానబెట్టాలి. పొయ్యి వెలిగించి గిన్నె పెట్టి ఎక్కువ మొత్తంలో నీళ్లు పోయాలి. అవి మరిగేటప్పుడు బియ్యం వేసుకోవాలి. కొద్దిగా ఉప్పు జత చేయాలి. మరో పొయ్యి మీద మందమైన అడుగు ఉండే పెద్ద పాత్ర పెట్టి నూనె, నెయ్యి వేసికోవాలి. దీంట్లో గరంమసాలా దినుసులు, మారినేట్ చేసిన మటన్ వేసి అయిదు నిమిషాలు ఉడికించాలి. కొత్తిమీర, పుదీనా, మూడొంతులు ఉడికించిన బియ్యంతోపాటు, కుంకుమపువ్వుపాలు జత చేయాలి. దీనిపై మరోపొర బియ్యం, కుంకుమపువ్వు పాలు పోసి, కొత్తిమీర, పుదీనా, వేయించిన ఉల్లిపాయ ముక్కలు వేసి మూత పెట్టాలి. మూత అంచును గోదుమ పిండితో పూర్తిగా మూసేయాలి. మూతపై ఏదైనా బరువు పెట్టాలి. ఈ గిన్నెను చిన్నమంటపై 45 నిమిషాల నుంచి గంటపాటు ఉడికించాలి. ఆ తర్వాత సర్వింగ్ బౌల్‌లోకి తీసుకుని మరిన్ని వేయించిన ఉల్లిపాయ ముక్కలు ఉడికించిన గుడ్ల2తో గార్నిష్ చేసుకుంటే టేస్టీ టేస్టీ మటన్ బిర్యానీ రెడీ.

## చికెన్ బిర్యానీ

**కావాల్సినవి :** చికెన్ ముక్కలు-కిలో, బాస్మతి-కిలో, వేయించిన ఉల్లిపాయ ముక్కలు-కప్పు, పచ్చిమిరపకాయలు-ఏడెనిమిది, మసాలా దిను సులు-కొన్ని, నిమ్మరసం, అల్లంవెల్లుల్లి ముద్ద, జీలకర్ర ధనియాల పొడి, బిర్యానీ మసాలా, జీలకర్ర పొడి ధనియాల పొడి.

**తయారీ:** ఇప్పుడువేయించిన ఉల్లిపాయ ముక్కలు, కాస్తంత నూనె వేసి మరోసారి కలియబెట్టాలి. దీన్ని గిన్నెలో సమానంగా పరిచి పెరుగు పోయాలి. దీంట్లో మసాలా దినుసులు (బిర్యానీ ఆకు, మిరియాలు, దాల్చి చెక్క, ఇలాచీ, లవంగాలు, జాపత్రి) వేసి గంటపాటు నానబెట్టాలి. వేరొక గిన్నెలో బియ్యాన్ని ఇరవై నిమిషాలు నాన`బెట్టాలి. స్టవ్ వెలిగించి గిన్నె పెట్టి నీళ్లు పోసి (కప్పు బియ్యానికి నాలుగు కప్పుల చొప్పున) ఉప్పు వేసి మరిగించాలి. ఇందులో షాజీరా వేసి, కాస్తంత నూనె పోయాలి, నీళ్లు మరుగుతున్నప్పుడు బియ్యం వేసి ఓసారి కలపాలి. మూడొంతులు ఉడికిన తర్వాత మంటను చిన్నగా చేసి చిల్లుల గరిటెతో అన్నాన్ని తీస్తూ చికెన్ మిశ్రమంలో పొరలా వేసుకోవలి. దీనిపై వేయించిన ఉల్లిపాయ ముక్కలు కొత్తిమీర, పుదీనా తరుగు, నిమ్మరసం వేసుకోవాలి. దీంట్లో గులాబీ నీళ్లు పోసుకోవాలి. వీటిపై మరోసారి అన్నాన్ని పొరలా వేసుకోవాలి. చివరగా పుదీనా, ఉల్లిపాయ తరుగు, కుంకుమపువ్వు పాలు, నెయ్యి వేసుకోవాలి. మూత పెట్టి అంచులను గోధుమపిండితో పూర్తిగా మూసి, ఏదైనా బరువును పెట్టాలి. మొదట పద్దినిమిషాలు మంట పెద్దగా, ఆ తర్వాత మరో పదినిమిషాలు మధ్యస్థంగా, చివరికి చిన్నగా పెట్టుకోవాలి. అంతే ఘుమఘుమలాడే చికెన్ దమ్ బిర్యానీ రెడీ.



## ఫిష్ బిర్యానీ



**కావాల్సినవి :** చేప ముక్కలు-ఏడెనిమిది, బాస్మతి బియ్యం-అరకిలో, టొమాటో ప్యూరీ-చిన్న కప్పు, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచాన్నర, వేయించిన ఉల్లిపాయ ముక్కలు-కప్పు కరివేపాకు-రెండు రెమ్మలు, పెరుగు-రెండు చెంచాలు, కారం-పెద్ద చెంచా, పసుపు-పావు చెంచా, గరంమసాలా-చెంచా, సన్నగా తరిగిన పుదీనా, కొత్తిమీర కొద్దిగా, పచినచమర్చి అయిదారు, నూనె-నాలుగైదు చెంచాలు, మసాలా దినుసులు-కొన్ని, నిమ్మరసం-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత.

**తయారీ :** చేప ముక్కలను శుభ్రం చేసి నిమ్మరసం, పసుపు, ఉప్పు వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి నీళ్ళు పోసి మరిగించాలి. ఈ నీళ్లలో లవంగాలు, ఇలాచీలు, షాజీరా, దాల్చిన చెక్క, ఉప్పు వేయాలి. ఇందులోనే కడిగిపెట్టుకున్న బియ్యాన్నీ వేసి ముప్పావు వంతు వరకు ఉడికించాలి. మరో పాన్ టొమాటో పేస్ట్, అల్లంవెల్లుల్లి ముద్ద, వేయించిన ఉల్లిపాయ ముక్కలు, కరివేపాకు, పెరుగు, ఉప్పు, కారం, పసుపు, గరంమసాలా, సన్నగా తరిగిన పుదీనా, కొత్తిమీర, పచ్చిమిర్చి ముక్కలు, నూనె, నిమ్మరసం వేసి కలపాలి. ఈ గిన్నెను పొయ్యి మీద పెట్టి చిన్నమంటపై పది నిమిషాలు ఉడికించాలి. కూర నుంచి నూనె బయటకు వచ్చే వరకు ఉడికించాలి. ఆ తర్వాత చేప ముక్కలను వేసి కొన్ని నీళు పోసి అయిదు నిమిషాలు ఉడికించాలి. దీనిపై ముప్పావు వంతు ఉడికించిన అన్నం నెయ్యి వేసుకోవాలి. మూత పెట్టి పావుగంటపాటు చిన్న మంటపై ఉడికించుకోవాలి. అంతే బిర్యానీ రెడీ.

## ప్రాన్స్ బిర్యానీ



**కావాల్సి నవి :** బాస్మతి బియ్య-కప్పున్నర, రొయ్యలు-రెండు కప్పులు, నక్షత్ర పువ్వు- ఒకటి, లవంగాలు-మూడు, మిరాయాలు- నాలుగైదు చెంచాలు, పచ్చిమిర్చి-మూడు, పుదీనా తురుము-రెండు పెద్ద చెంచాలు, అల్లంముక్కలు, వెల్లుల్లి రెబ్బలు-నాలుగైదు చొప్పున, కొత్తిమీర-కొద్దిగా, నెయ్యి-అరకప్పు, ఉల్లిపాయలు-మూడు (సన్నగా), కుంకుమపువ్వు పాలు-రెండు చెంచాలు, అల్లం ముక్కలు-కొన్ని.

**తయారీ :** పొయ్యి మీద గిన్నె పెట్టి, నీళ్లు పోసి అవి వేడయ్యాక అందులో బాస్మతి బియ్యం, నక్షత్రపువ్వు, లవంగాలు, మిరియాలు, బిర్యానీ ఆకులు, ఉప్పు వేసి ఉడికించాలి. మరొక గిన్నెలో రొయ్యలు, నిమ్మరసం, ఉప్పువేసి కలిపి పెట్టుకోవాలి. బ్లెండర్‌లో పచ్చి కొబ్బరి తురుము, పచ్చిమిరపకాయలు, పుదీనా, కొత్తిమీర, అల్లం, వెల్లుల్లి ముక్కలు వేసి కాసిన్ని నీళ్లు పోసి మెత్తగా బ్లెండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఓ పెద్ద గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో రొయ్యలు వేయించిన ఉల్లిపాయ ముక్కలను వేసి కలపాలి. ముప్పావవు వంతు ఉడికిన అన్యాన్ని నీళ్లు పారబోసి చిల్లుల గిన్నెలో వేసి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్‌లో నెయ్యి వేసి వేడయ్యాక ఉల్లిపాయ ముక్కలను వేసి వేయించాలి. వీటిపై మళ్లీ అననంం, వేయించిన ఉల్లిపాయలు, సన్నగా చీల్చిన అల్లం ముక్కలు, గరంమసాలా వేసుకోవాలి.దీనిపై రొయ్యల మిశ్రమాన్ని వేయాలి. చివరగా మిగిలిన అన్నాన్ని వేసి..దీనిపై వేయించిన ఉల్లపాయ ముక్కలు,గరంమసాలా , అల్లం ముక్కలు కాస్తంత నెయ్యి, కుంకుమపువ్వు పాలు, పుదీనా వేసి మూత పెట్టేయలి. దీన్ని ఇరవై నిమిషాలు మగ్గించాలి. ఆ తర్వాత పొయ్యి కట్టేసి మరో ఇరవై నిమిషాలు గిన్నెను అలాగే ఉంచాలి. అందులోని ఆవిరికి రొయ్యలు పూర్తిగా ఉడికిపోతాయి. □

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

### సూచనలు :

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.

★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.

★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి

★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.

★ ముగ్గులు క్లీయర్‌గా, రంగులతో కనిపించాలి.

★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

### మా చిరునామా

ఎడిటర్, 'చెలి' వార్త,
నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన,
హైదరాబాద్- 80.

**Gmail:**
cheli@vaartha.com

# దేవుడి ప్రేమ గొప్పది..

అంతర్వాణి



'యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు..ఆయన యందు భయభక్తులు ఉంచువానికి ఏమియు కొదువలేదు, సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయై యుండదు' (కీర్తన 36: 8,9,10). సువార్త పేరుతో క్రైస్తవులు ఇతర మతస్తులను మతమార్పిడులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తుంటారు. ఆరోపణలే కాదు, దౌర్జన్యాలు, దాడులు, హింసలకు పాల్పడుతున్నారు. చర్చిలపై దాడులు చేస్తూ, వాటిని తగులబెట్టి, ధ్వంసం చేస్తున్నారు. అయినా క్రైస్తవులు దాడులకు ప్రతిదాడులు పూనుకోవడం లేదు. తమపై జరుగుతున్న దాడులను శాంతియుతంగా ఖండిస్తూ, నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. సరే, దేవుడి గురించి బోధిస్తూ, ఎవరూ ఎవరినీ బలవంతంగా మతమార్పిడులకు పాల్పడలేరు. తాము నమ్మిన దేవుడిని, మతాన్ని మార్చడం ఎవరితరం కాదు. అయితే యెహోవా దేవుడు, యేసుక్రీస్తు నిజమైన దేవుడని, ఆయన సర్వమానవాళి కోసం మరణించాడని, దృఢంగా విశ్వసించేవారు తప్పనిసరిగా ప్రభువును వెంబడిస్తారు. యేసుక్రీస్తును వెంబడించడం అంటే మతాన్ని స్వీకరించడం కాదు, ఆయనను వెంబడించడం. ఎందుకంటే యేసుప్రభువే మార్గం, సత్యం, జీవమని స్వయంగా ప్రభువే చెప్పారు. యెహోవా ఉత్తముడని రుచి చూడమని దావీదు తన అనుభవాన్ని చెబుతున్నాడు. దేవుడంటే గుడ్డిగా నమ్మడం కాదు. ఆయన ప్రేమను, రక్షణను రుచిచూడమని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. ఆయనను ఆశ్రయిస్తే ఏ కొరత ఉండదు, సమస్యలు ఏవైనా వాటన్నింటిలో నుండి దేవుడే పరిష్కారం చూపుతాడు. ఆయన పరిష్కరించలేని సమస్య అంటూ ఏవీ లేవు. అన్నింటికంటే ఆయన తన ప్రాణాల్ని మనకోసం ఇచ్చాడు. ఈ త్యాగం ఎంతో గొప్పది. మనం సదా తనతో కూడా రాజ్యం ఏలాలని, తనతో ఉండేందుకు మనల్ని తీసుకునేపోయేందుకు మళ్లీ రానై ఉన్నాడు. కాబట్టి దేవుడు ప్రేమ, త్యాగాన్ని రుచి చూడాలి. దేవుడి రాకడ చాలా సమీపంగా ఉంది. ఆయన రాకడకు అన్ని సూచనలు కనిపిస్తున్నాయి. కాబట్టి వ్యర్థమైనవాటిపై మనస్సు ఉంచుకోకుండా, దేవుడిపై మనసు, దృష్టిని పెట్టి, ఆయనను సేవిద్దాం.

-పి.వాణిపుష్ప

# ఇవి దాచుకోవలసినవి..

◆ పలు రకాల గృహోపకరణ వస్తువులను కొంటుంటాం. వీటిలో ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ వస్తువులు వుంటాయి. ఇటు వంటి వస్తువులకు గ్యారంటీ కార్డులు తప్పనిసరిగా ఉంటాయి.

◆ కొన్ని వస్తువులకు గ్యారంటీకాదు. లేకపోయినా తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి. తర్వాత ఆ వస్తువు సరిగా పనిచేయకపోయినా మరమ్మత్తు వచ్చినా గ్యారంటీకార్డు లేదా రశీదు చూపాల్సి వస్తుంది.

◆ ముఖ్యమైన వస్తువులకు వాటిడిజైన్, పనితీరును వివరించే మాన్యువల్స్ కూడా ఇస్తారు. వీటిని వేరేదాచి వుంచాలి. మరమ్మత్తులకు అవసరమైనప్పుడు ఇవి పనికివస్తాయి. □

# ఛాంపియన్స్ ట్రోఫీ సస్పెన్స్‌కు తెర



## హైబ్రిడ్ మోడల్‌లోనే మ్యాచ్‌లు

### ఐసిసి, పిసిబి మధ్య కుదిరిన ఒప్పందం

### ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకూ టోర్నీ

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025 నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకూ తలెత్తిన గందరగోళానికి ఎట్టకేలకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) తెరదించింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) షరతులకు ఐసిసి అంగీకరించింది. ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహించాలని అధికారికంగా నిర్ణయించింది. ఈ మెగా క్రికెట్ టోర్నీ నిర్వహణకు సంబంధించి ఐసిసి, పిసిబి మధ్య ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం 2026లో భారత్‌లో జరిగే టి20 ప్రపంచ కప్ ఆడేందుకు పాక్ జట్టు భారత్‌కు రావడం లేదు. అంటే టీమ్ ఇండియా మ్యాచ్‌లు వేరే చోట నిర్వహించడం వల్ల పాకిస్థాన్ మ్యాచ్‌లు కూడా వేరే చోట నిర్వహించాల్సి వస్తుంది. ఐసిసితో జరిగిన సమావేశంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించింది. దీనిప్రకారం టీమిండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఒకవేళ టీమ్ ఇండియా ఫైనల్ చేరితే ఆ మ్యాచ్ కూడా దుబాయ్‌లోనే జరగనుంది. అంటే భారత్ పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్ జరిగితే ఆతిథ్య దేశం దుబాయ్ వెళ్లాల్సి ఉంటుంది. హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించాలని ఐసిసి పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు షరతు విధించింది. ఆ క్లాజుకు ఐసిసి కూడా ముందుకొచ్చింది. ఆ నిబంధన ప్రకారం 2026లో భారత్, శ్రీలంక వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగనున్న టి20 ప్రపంచకప్‌ను శ్రీలంకలోని కొలంబో వేదికగా నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే, పాకిస్థాన్‌లో భారత జట్టు మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాన్ని కోల్పోయినందుకు పిసిబికి ఎలాంటి పరిహారం ఇవ్వడానికి ఐసిసి నిరాకరించింది. అయితే, 2027 తర్వాత ఐసిసి మహిళల ట్రోఫీని నిర్వహించేందుకు ఐసిసి సుముఖత వ్యక్తం చేసింది. నిజానికి ఇప్పటి వరకు ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ప్రకటించక పోవడానికి ప్రధాన కారణం భారత్‌పాక్ మధ్య జరిగిన టగ్ ఆఫ్ వార్. ఒకవైపు టీమ్ ఇండియాను పాక్ పంపేందుకు భారత ప్రభుత్వం అంగీకరించక పోగా, మరోవైపు పిసిబి కూడా హైబ్రిడ్ మోడల్‌కు మేం సిద్ధంగా లేమని పట్టుదలగా ఉంది. అయితే ఇప్పుడు టోర్నీని హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహించేందుకు పిసిబి అంగీకరించినందున ఈ టోర్నీ షెడ్యూల్ కూడా త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఫిబ్రవరి నెలాఖరులో టోర్నీ ప్రారంభమయ్యే అవకాశముంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుండి మార్చి9వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు పాల్గొంటాయి మరియు ఆ 8 జట్లను 4 జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూపు నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీస్‌లో గెలిచిన జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది.



## వర్షంతో భారత్, ఆసిస్ మూడో టెస్టు బ్రేక్

### 13.2 ఓవర్ల వద్ద అర్ధంతరంగా ముగిసిన తొలి రోజు మ్యాచ్

**న్యూఢిల్లీ:** టీమిండియా-ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టుకు వర్షం ఆటంకం కలిగించింది. వరణుడి కారణంగా బ్రిస్బేన్‌లో తొలి రోజుఆట అర్ధం తరంగాముగిసిపోయింది. ఇరు జట్లమధ్య గబ్బా మైదానంలో శనివారం మూడో టెస్టు ప్రారంభమైంది. వర్షం కారణంగా టాస్ అలస్యమైంది. తర్వాత కాస్త తెరిపినివ్వడంతో అట మొదలైంది. టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ నేపథ్యంలో ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కొత్త బంతితో బరిలోకి దిగాడు. మరో ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు మహ్మద్ సిరాజ్, అకాశ్ దీప్ కూడా వరుస ఓవర్లలో బౌలింగ్ చేశారు. అయితే అస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో 13.2 ఓవర్ల అట ముగిసిన తర్వాత మరోసారి వర్షం అంతరాయం కలిగించింది. దీంతో భోజన విరామం వరకూ అటను వాయిదా వేశారు. కానీ వర్షం మాత్రం తగ్గకపోవడంతో రెండో సెషన్ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే అ తర్వాత కూడా ఎడతెరిపి లేకుండా వాన కురవడంతో మైదానాన్ని కవర్లతో కప్పేశారు. వర్షం వల్ల మ్యాచ్ కొనసాగే పరిస్థితి లేనందువల్ల అంతటితో తొలి రోజు అటను ముగిస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో శనివారం నాటి అట పూర్తయ్యే సరికి అస్ట్రేలియా 13.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా 19 పరుగులు, నాథన్ మెక్‌స్వీనీ 4పరుగులతో క్రీజులోఉన్నారు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారు జామున రెండో రోజు ఆట మొదలు కానుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 5.20 నిమిషాలకు మొదలై కనీసం 98 ఓవర్ల పాటు, మ్యాచ్ సాగనుంది. ఇక బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా అస్ట్రే లియాతో 5 టెస్టులు అడేందుకు టీమిండియా అక్కడకు వెళ్లింది. ఇందులో కనీసం 4 మ్యాచ్‌లు గెలిస్తేనే రోహిత్ సేన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2023-25 ఫైనల్‌కు నేరుగా అర్హత సాధిస్తుంది. ఈ క్రమంలో పెర్త్ టెస్టులో విజయంతో సిరీస్ మొదలు పెట్టిన భారత్, అడిలైడ్లో మాత్రం ఆసీస్ ముందు తలవంచింది. పింక్ బాల్ టెస్టులో మరోసారి కంగారూ జట్టు చేతిలో ఓడిపోయింది. ఫలితంగా ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉంది.

## వరల్డ్ టూర్ నుండి భారత్ ఔట్

### లీగ్‌తోనే ముగిసిన గాయత్రి-ట్రెసా పోరు

**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ టూర్-2024 ఫైనల్స్ నుంచి భారత జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ లీగ్ దశలోనే ఇంటి దారిపట్టింది. మొదటిసారి ఈటోర్నీకి అర్హత సాధించిన గాయత్రి-ట్రెసా జంట సెమీ ఫైనల్స్ చేరాలంటే కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిపోయింది. గ్రూప్ ఎలో భాగంగా చైనాలోని హాంగ్జౌలో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో గాయత్రి-ట్రెసా ద్వయం 17-21, 13-21తో ప్రపంచ నాలుగో ర్యాంక్ జంట, జపాన్‌కు చెందిన నామి మసుయామా-చిహారు షిడా చేతిలో ఓడిపోయింది. గ్రూప్ ఎలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన చైనాకు చెందిన లియు షెంగ్ షు-టాన్ నింగ్, నామి మసుయామా-చిహారు షిడా జోడీలు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మూడో స్థానంలో నిలిచిన గాయత్రి-ట్రెసా జాలీ జోడీకి 32,500 డాలర్లు (భారత్ కరెన్సీలో 27 లక్షల 56 వేల రూపాయల ప్రైజ్ మనీ లభించింది.

## టి20 సిరీస్ ప్రోటీన్ జట్టు కైవసం




### దక్షిణాఫ్రికా చేతిలో 7వికెట్ల తేడాతో పాకిస్థాన్ చిత్తు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో రెండో టి20లో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. పర్యాటక జట్టును 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఈ క్రమంలో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే పాక్‌తో టి20సిరీస్‌ను 2-0తో ప్రొటీస్ జట్టు కైవసం చేసుకుంది. కాగా మూడు టీ20, మూడు వన్డే, రెండు టెస్టులు ఆడేందుకు పాకిస్థాన్ క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా డర్బన్ వేదికగా జరిగిన తొలి టి20లో దక్షిణాఫ్రికా 11 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై గెలిచింది. ఈ క్రమంలో సెంచూరియన్ వేదికగా రెండో టి20లో ఇరుజట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లలో కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ 11 పరుగులు చేసి విఫలం కాగా, సయీమ్ ఆయుబ్ అద్భుత ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. మొత్తంగా 57 బంతులు ఎదుర్కొన్న ఆయుబ్ 11 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 98 పరుగులు సాధించి ఆఖరి వరకూ అజేయంగా నిలిచాడు. మిగతా వాళ్లలో వన్‌డౌన్ బ్యాటర్ బాబర్ ఆజం 20 బంతుల్లో 31 పరుగులు, ఆరోస్థానంలో వచ్చిన ఇర్ఫాన్‌ఖాన్ 16 బంతుల్లో 30 చేసి రాణించారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో పాకిస్థాన్ 5 వికెట్లు నష్టపోయి 206 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మన్ 2 వికెట్లు, డయాన్ గాలియెమ్ 2 వికెట్లు తీయగా, జార్జ్ లిండే ఒక వికెట్ దక్కించుకున్నాడు. ఇక పాక్ విధించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. పాక్ యువపేసర్ జహన్‌బాద్ ఖాన్ ఓపెనర్ రియాన్ రికెల్టన్‌ను రెండు పరుగుల వద్ద పెవిలియన్‌కు పంపాడు. వన్‌డౌన్ బ్యాటర్ మాథ్యూ బ్రీట్జ్ 12 పరుగులను కూడా తక్కువ స్కోరుకే పరిమితం చేశాడు. అయితే, మరో ఓపెనర్ రీజా హెండ్రిక్స్ విధ్వంసం ముందు పాక్ బౌలర్లు తలవంచకతప్పలేదు. రీజా 63 బంతుల్లోనే 7 ఫోర్లు, 10 సిక్స్‌ల సాయంతో ఏకంగా 117 పరుగులు సాధించాడు. ఇక రీజాకు తోడుగా రాసీ వన్ డెర్ డసెన్ మెరుపు ఇన్నింగ్స్ 38 బంతుల్లో 66 పరుగులతో అజేయంగా నిలిచాడు. ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్ రీజా విధ్వంసకర సెంచరీ, డసెన్ ధనాధన్ బ్యాటింగ్ కారణంగా దక్షిణాఫ్రికా 19.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

## హైదరాబాదీ స్టార్ పేసర్‌పై వేటు


### భారత టి20, వన్డేలో చోటు దక్కని అరుంధతీ రెడ్డి



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ నేపథ్యంలో భారత మహిళల జట్టు ఎంపికలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నిలకడగా ఆడుతున్న హైదరాబాద్ పేసర్ అరుంధతీరెడ్డిపై సెలక్షన్ కమిటీ వేటు వేయడం చర్చనీయాంశంగా మారింది. కాగా సొంతగడ్డపై భారత్-వెస్టిండీస్ మహిళల జట్టుతో టి20, వన్డే సిరీస్ ఆడనున్న తరుణంలో అనుభవజ్ఞురాలైన అరుంధతీరెడ్డిని తప్పించారు. రెండు ఫార్మాట్లలోనూ ఆమెకు ఉద్వాసన పలకడం గమనార్హం. నిజానికి జట్టులో చోటు కోల్పోయేంత పేలవంగా ఆమె ప్రదర్శన అయితేలేదు. కుదురుగా బౌలింగ్ చేస్తున్న ఆమె వికెట్లు లేదంటే పరుగుల కట్టడితో ఆకట్టుకుంటోంది. అయినప్పటికీ వేటు వేయడం గమనార్హం. ఇక విండీస్ సిరీస్ నేపథ్యంలో భారత జట్టులో ముగ్గురు కొత్త ముఖాలకు చోటిచ్చారు. ప్రతిక రావల్, తనూజ కన్వర్‌లను తొలిసారి వన్డే జట్టులోకి తీసుకోగా, నందిని కశ్యప్, రాఘవి బిస్త్‌లను తొలిసారి టి20 జట్టులోకి ఎంపిక చేశారు. ఈ రెండు జట్లకు రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. ముందుగా భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ జరుగుతుంది. నవీ ముంబైలోని డీవైపాటిల్ స్టేడియంలో ఈ నెల 15, 17, 19 తేదీల్లో టి20 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం వడోదరలో ఈ నెల 22, 24, 27 తేదీల్లో మూడే వన్డేల సిరీస్ జరుగుతుంది. ఇక ఈ రెండు సిరీస్‌లకు షఫాలీ వర్మను కూడా ఎంపిక చేయలేదు.

## గ్లోబల్ రిచ్ ఫ్యామిలీస్ వీళ్లే !

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రపంచంలోని 25 సంపన్న కుటుంబాల లిస్టును బ్లూమ్‌బెర్గ్ విడుదల చేసింది. ఈ యేడాది వీరి సంపద రూ.34.5 లక్షల కోట్లు పెరిగింది. కన్స్యూమర్ రిటైల్ కంపెనీ వాల్‌మార్ట్ నడుపుతున్న వాల్టన్ కుటుంబం ఈ లిస్టులో టాప్లో ఉంది. అయితే గతేడాది రెండో స్థానంలో ఉండగా ఈ కుటుంబం మొత్తం సంపద విలువ రూ.36.7 లక్షల కోట్లు. గతేడాది కంటే రూ.14.6 లక్షలకోట్లు ఎక్కువ. యుఎఇ, ఖతార్ రాజ కుటుంబాలు ఈ లిస్టులో రెండు ఇంకా మూడోస్థానాల్లో ఉన్నాయి. ఈ లిస్టులో 8.45 లక్షల కోట్ల మొత్తం సంపద విలువతో భారతీయ వ్యాపార వేత్త, బిలియనీర్, అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ కుటుంబం 8వస్థానంలో ఉంది. ఇండియాకి చెందిన మిస్త్రీ కుటుంబం రూ.3.5లక్షల కోట్లతో 23వ స్థానంలో నిలిచింది. షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఈ కుటుంబానికి చెందిందే. ప్రపంచంలోని టాప్ 25 సంపన్న కుటుంబాల మొత్తం సంపద రూ.211 లక్షల కోట్లు. గత కొన్ని సంవత్సరాలుగా 70 కంటే ఎక్కువ కుటుంబాలు ఈ లిస్టులో టాప్ 25 కుటుంబాలలో చేరాయి. వాల్టన్ కుటుంబం: 1950లో సామ్ వాల్టన్ అమెరికాలో ఫైవ్ అండ్ డైమ్ స్టోర్‌లను ప్రారంభించాడు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 10,600స్టోర్స్ ఉన్నాయి. వాల్‌మార్ట్‌లో46వాటా ఉంది. ఫ్రాన్స్‌కు చెందినహెర్మేస్ కుటుంబం: ప్రపంచంలో నాల్గవ అత్యంత సంపన్న కుటుంబం.



వీరికి ఒక ఫ్రెంచ్ లగ్జరీఫ్యాషన్ కంపెనీఉంది. 1837లో థియరీ హెర్మేస్ గుర్రపు బ్రీడ్లస్ తయారు చేసే వ్యాపారాన్ని ప్రారంభించారు. మార్స్ కుటుంబం: పోలియోతో బాధపడుతున్న ఫ్రాంక్ మార్స్ 1902లో క్యాండీ వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఈ బిజినెస్ మిల్కీ వె, స్నికర్స్ బార్‌కు ప్రసిద్ధిచెందింది. ఇప్పుడు ప్రపంచంలోని ఈ 7వ అత్యంత సంపన్న కుటుంబం దృష్టి పెంపుడుజంతువుల ఉత్పత్తులపై ఉంది. అంబానీ కుటుంబం: ధీరూభాయ్‌అంబానీ 1955లో రిలయన్స్ కమర్షియల్‌కార్పొరేషన్ కంపెనీని స్థాపించారు. వెస్టర్న్ దేశాలకు సుగంధ మసాలాలు ఎగుమతి చేసే వ్యాపారాన్ని ప్రారంభించారు. నేడు రిలయన్స్‌కి టెలికాం, పెట్రోలియం, రిటైల్ సహా ఇతర వ్యాపారాలు ఉన్నాయి. అంబానీ కుటుంబం సంపద భారతదేశ జీడిపి 10%, కుటుంబ వ్యాపారాలు 2024 సెప్టెంబర్‌లో విడుదల చేసారు. దీని ప్రకారం అంబానీ కుటుంబం మొత్తం విలువ రూ.25.75 ట్రిలియన్లు, అంటే భారతదేశ జీడిపిలో 10%. బార్క్లేస్‌హురున్ ఇండియా నివేదిక ప్రకారం, రిలయన్స్ఇండస్ట్రీస్ కుటుంబ వ్యాపార సామ్రాజ్యం ఇంధనం, రిటైల్ అండ్ టెలికాం రంగాలలో విస్తరించి ఉంది.

## ఆధార్ గడువు మరోసారి పొడిగింపు

**ముంబై, డిసెంబరు 14:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ముగియనున్న వేళ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరో మారు పెంచుతున్నట్లు ఉదయ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. 2025 జూన్ 14 వరకు అంటే ఏకంగా ఆరు నెలలు గడువు పెంచింది. దీనితో ఆధార్ కార్డులో చిరునామాను వెంటనే మార్చుకునే వారు ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకోండి. యూఐడీఏఐ నిబంధనల ప్రకారం ప్రతి పదేళ్లకో సారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. దీని కోసం ఆయా రుజువు పత్రాలు సమర్పించాలి. ఉచిత సేవలు మై ఆధార్ పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచిత గడువు ముగిశాక ముందులాగే ఆధార్ కేంద్రాల్లో రూ.50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీతో లాగిన్ అయిన వెంటనే మీ వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. అందులోని వివరాలన్నీ సరైనవో, కాదో చెక్ చేసుకోండి. ఒకవేళ వీటిలో సవరణ ఉంటే చేయాలి. లేదా ఉన్న వివరాలను వెరిపై చేసుకొని నెక్స్‌పై క్లిక్ చేయాలి. తర్వాత కనిపించే డ్రాప్ డౌన్ జాబితా సాయంతో డాక్యుమెంట్లను ఎంచుకోవాలి. ఆయా డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీలను అప్‌లోడ్ చేసి సబ్‌మిట్‌పై క్లిక్ చేయాలి. 14 అంకెల అప్డేట్ రిక్వెస్ట్ నంబర్ వస్తుంది. దీని ద్వారా అప్డేట్ స్టేటస్ ఎక్కడివరకు వచ్చిందో దానికి చెక్ చేసుకోవచ్చు.




## వాణిజ్యం

## జెఎస్‌డబ్ల్యూ నుంచి భూషణ్ స్టీల్‌కు వాటాల బదలీ

**ముంబై, డిసెంబరు 14:** సుప్రీం కోర్టు ఆమోదం మేరకు భూషణ్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్‌కు చెందిన రూ.4,025 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్ మెంట్రేట్(ఈడీ) జేఎస్‌ఐబ్ల్యూ స్టీల్‌కు అందజేసింది. దీనికి సంబంధించి ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ తాజా వివరాలు. ఎన్‌సీఎల్ ఆమోదం మేరకే జేఎస్‌క్యూబ్ల్యూ స్టీల్ కంపెనీలో మేజర్ వాటాలు కొనుగోలు చేసినట్లు గుర్తించడంతో ఆస్తులు అందజేస్తున్నట్లు గుర్తించారు. ఏ బ్యాంకు రుణ చెల్లింపుల్లో మోసం ఉన్నట్లు వచ్చిన ఆరోపణలపై 2019లో భూషణ్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్‌పై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఈ) కింద ఆస్తులను జప్తు చేసింది. అంతకుముందు నెలలో ఆ రుణాలు చెల్లించలేక కంపెనీ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఆ సమయంలో భూషణ్ పవర్ అండ్ స్టీల్ సమస్యకు సంబంధించి జీఎస్ ఐబ్ల్యూ స్టీల్ పరిష్కార ప్రణాళికను ఎస్సీఎల్ ఆమోదించింది. తర్వాత ఈడీ ఆస్తులను జప్తు చేసింది. ఎస్సీఎల్ ఆమోదంతోనే కంపెనీలో వాటాను చేజిక్కించుకునేందుకు బిడ్ వేసినట్లు సుప్రీం కోర్టులో జేసీడబ్ల్యూ స్టీల్ స్పష్టం చేసింది. విచారణ జరిపిన కోర్టు ఇటీవల ఆమోదం తెలిపింది. జీఎస్‌డబ్ల్యూ స్టీల్‌ను 1982లో సజ్జన్ జిందాల్ స్థాపించాడు. జిందాల్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ (జిస్కో), జిందాల్ విజయనగర్ స్టీల్ లిమిటెడ్ (జేవీఎస్ఈఎల్) కలిసి జిందాల్ స్టీల్‌గా ఏర్పడ్డాయి. ఈ కంపెనీ యూఎస్‌లో ఏటా 35.7 మిలియన్ టన్నుల (ఎంటీపీఏ) ఉత్పత్తి కలిగి ఉంది. దీని అతిపెద్ద తయారీ యూనిట్ కర్ణాటకలోని విజయనగరంలో ఉంది. ఇది దేశంలోనే అతిపెద్ద సింగిల్ లొకేషన్ ఉక్కు ఉద్పోత్తి కేంద్రం.




## ఎస్‌బిఐ వడ్డీరేట్ల సవరణ

**ముంబై, డిసెంబరు 14:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. వివిధ రుణాలకు ప్రామాణికంగా తీసుకునే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెంటింగ్ (ఎంసిఎల్ఆర్) రేట్లను సవరించినట్లు తెలిపింది. సవరించిన కొత్త రేట్లను డిసెంబర్ 15, 2024 నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు తెలిపింది. ఈ కొత్త రేట్లు జనవరి 15, 2025 వరకు అమలులో ఉంటాయని తెలిపింది. వడ్డీరేట్లలో కీలక మార్పులు వివిధ రుణాలపై వడ్డీ రేట్లలో మార్పులకు కారణం కావచ్చు. అందులో హోమ్ లోన్స్, పర్సనల్ లోన్స్ వంటివి సైతం ఉంటాయి. ఆ వివరాలు తెలుసుకుందాం. ఎస్‌బీఐ లెండింగ్ రేట్లను అన్ని టెన్యూర్లపై ఎలాంటి మార్పు చేయకుండా యథాతథంగా కొనసాగిస్తోంది. ఎస్‌బిఐ ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్, నెలరోజుల ఎంసీఎల్ఆర్ రేటు ప్రస్తుతం 8.20 శాతంగా ఉంది. ఇక మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.55 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.90 శాతంగా ఉన్నాయి. ఆటో రుణాలకు లింక్ అయి ఉండే యేడాది టెన్యూర్ ఎంసీఎల్ఆర్ రేటు 9 శాతంగా ఉంది. రెండేళ్లు, మూడేళ్ల ఎంసీఎల్ఆర్ రేట్లు వరుసగా 9.05 శాతం, 9.10 శాతంగా ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే పర్సనల్ లోన్లు రెండేళ్ల ఎంసీఎల్ఆర్ రేటుతో లింక్ అయి ఉంటాయి. ఈ ఎంసీఎల్ఆర్ రేటు ఆధారంగానే ఎస్‌బీఐ లోన్ వడ్డీరేట్లను లెక్కిస్తారు. ప్రస్తుతం రెండేళ్ల ఎంసీఎల్ఆర్ రేటు 9.05 శాతంగా ఉంది. ఈ రేటు కన్నా తక్కువకు పర్సనల్ లోన్స్ ఇచ్చేందుకు అవకాశం లేదు. ఆపైన క్రెడిట్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ, రుణమొత్తం, టెన్యూర్ వంటి కీలక అంశా లను పరిగణనలోకి తీసుకుని ఎంత వడ్డీ రేటుకు లోన్ ఇవ్వాలని బ్యాంక్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం ఎంసీఎల్ఆర్ రేటులో మార్పు చేయలేదు కాబట్టి రుణాల వడ్డీ రేట్లలోనూ ఏ మార్పులు ఉండవు. ఇఎంఐలు సైతం పెరగడవు. ప్రస్తుతం చెల్లిస్తున్న ఇఎంఐలనే చెల్లించాల్సి ఉంటుంది.

## ఐపిఓకు ఎన్ఎసిడిఎసి ఇన్‌ఫ్రా

**ముంబై, డిసెంబరు 14:** ఎన్ఏసీడీఏసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఐపీవోకు రానుంది. కొత్తగా ఐపీవోపై బెట్టింగ్ వేయాలనుకుంటున్న వారికి ఇది ఒక శుభ సమయంగా చెప్పుకోవచ్చు. ఎస్ఎమ్ఈ కేటగిరీలో వస్తున్న ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.10.01 కోట్లను కమీకరించాలని చూస్తోంది. ఇందుకోసం కంపెనీ 28.6 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయిస్తోంది. ఈ క్రమంలో కంపెనీ ఐపీవో డిసెంబర్ 17 నుంచి డిసెంబర్ 19 వరకు బెట్టింగ్ వేసేందుకు దరఖాస్తుదారులకు అందుబాటులో ఉండనుంది. అలాగే షేర్ల అలాట్మెంట్ డిసెంబర్ 20న, కంపెనీ షేర్ల లిస్టింగ్ డిసెంబర్ 24న ఉండనుందని తెలుస్తోంది. కంపెనీ షేర్లు బీఎస్ఈ ఎస్ఎమ్ఈ కేటగిరీలో లిస్టింగ్ కోసం వస్తోంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.3335గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 4000 షేర్లుగా ఉంచింది. దీంతో సాధారణ ఇన్వెస్టర్లు కనీసం ఒకలాట్ కొనుగోలు చేయటానికి రూ.1.40 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం గ్రేమార్కెట్లో ఐపీవో ఓపెన్ కావటానికి ముందుగానే షేర్ రికార్డు ర్యాలీని చూస్తోంది. ఒక్కో షేరుపై దాదాపు 60శాతం ప్రీమియం ధర పలుకుతోంది. అంటే కంపెనీ షేర్లు ఒక్కోటి లిస్టింగ్ రోజున రూ.56 వద్ద జాబితా అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఇష్యూ గరిష్ఠ ప్రైస్ బ్యాండ్ ధరపై ఒక్కో షేరుకు రూ.21 ప్రీమియం పలుకుతోంది. కంపెనీ ప్రమోటర్లుగా ఉన్న హేమంత్ శర్మ, ఉమా శర్మ, ఆశిష్ సక్సేనాకు 95.9 శాతం వాటాను హోల్డ్ చేస్తుండగా.. ఐపీవో లిస్టింగ్ తర్వాత ఇది 67.13 శాతానికి తగ్గనుంది. ఈ క్రమంలో కంపెనీ రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం, క్యూఐబీలకు 50 శాతం, నాన్ ఇన్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం షేర్లను రిజర్వు చేసింది.




## 3 బైక్‌లకు హీరో మోటోకార్ప్ గుడ్‌బై

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రముఖ ఆటోమొబైల్ తయారీ కంపెనీ హీరో మోటోకార్ప్ మూడు మోటార్ సైకిళ్లకు గుడ్‌బై చెప్పింది. 200 సిసి కేటగిరీలో రెండు, కమ్యూటర్ సెగ్మెంట్‌లో ఒక బైక్ ఉత్పత్తిని నిలిపివేసింది. 200సిసి సెగ్మెంట్‌లో ఎక్స్‌ట్రీమ్ 200ఎస్ 4వితో పాటు, హీరో ఎక్స్ పల్స్ 200టి హీరోగుడ్‌బై చెప్పింది. ఒకప్పుడు స్ప్లెండర్‌తో సమానంగా ఆదరణకు నోచుకున్న పాపులర్ బైక్ అయిన ప్యాషన్ ఎక్స్‌టెక్‌ను కూడా ఆపేసింది. మెరుగైన విక్రయాలు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు వెబ్‌సైట్‌లోనూ ఆయా మోడళ్లను తొలగించింది. హీరో మోటోకార్ప్ 200సిసి సెగ్మెంలో ఎక్స్‌పల్స్ 200 4వి, ఎక్స్‌పల్స్ 200టి, ఎక్స్‌ట్రీమ్ 200ఎస్ 4విని విక్రయిస్తోంది. ఇందులో ఎక్స్‌పల్స్ 200 4వి మినహా మిగిలిన రెండు బైక్స్‌ను హీరో నిలిపివేసింది. దీంతో ఈ సెగ్మెంట్‌లో ఎక్స్‌పల్స్ 200 4వి మాత్రమే అందుబాటులో ఉంది. దాన్ని కూడా త్వరలోనే ఆపేసే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దాని స్థానంలో 210 సిసిలో కొత్త ఎక్స్‌పల్స్‌తో రీప్లేస్ చేస్తారని తెలుస్తోంది. ఇక కమ్యూటర్ సెగ్మెంట్‌లో ప్యాషన్ ఎక్స్‌టెక్‌ను హీరో నిలిపివేసింది. ఈమోడల్ డ్రమ్, డిస్క్ వేరియంట్లో లభిస్తోంది. 113సిసి ఇంజిన్ కలిగిన ఈ బైక్, 4 స్పీడ్ గేర్‌బాక్స్ లతో బడ్జెట్ ఫ్రెండ్లీ మోటార్ సైకిల్‌గా గుర్తింపు పొందింది. అయితే ప్యాషన్ పేరుతో భవిష్యత్‌లో కొత్తగా ఏవైనా బైక్‌లు తీసుకొస్తారో, లేదో వేచిచూడాలి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.